ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



విజయనగరం

16

గురువారం 4 జనవరి 2018

సంక్రాంతి పండుగ


పల్లెలకు సిరిసంపదలు తెస్తుంది!

బహిరంగ మలవిసర్జన మాని,

మరుగుదొడ్డి నిర్మాణంతో

పల్లె ప్రజలకు ఆరోగ్యం సిద్ధిస్తుంది!!





గౌ॥ శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి

స్వచ్ఛాంధ్ర దిశగా వడివడిగా అడుగులు వేస్తున్న మన విజయనగరం జిల్లాని బహిరంగ మలవిసర్జన రహిత జిల్లాగా రూపుదిద్దడంలో సహకరిస్తున్న ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, జిల్లా యంత్రాంగానికి

కృతజ్ఞతలు మరియు సంక్రాంతి శుభాకాంక్షలు

జిల్లా కలెక్టర్, విజయనగరం

జన్మభూమి - మా ఊరు

స్వచ్ఛాంధ్ర దిశగా
వడివడిగా
విజయనగరం
అడుగులు

విజయనగరాన్ని
బహిరంగ మలవిసర్జన రహిత జిల్లాగా
తీర్చిదిద్దడానికి నిర్దేశిత గడువు
జనవరి 14

ఇప్పటికీ మీ ఇంట్లో మరుగుదొడ్డి లేదా?

జనవరి 14వ తేదీలోపు ప్రభుత్వం వారి ప్రోత్సాహకాన్ని పొంది మరుగుదొడ్డిని నిర్మించుకోండి.

సంక్షిప్తం..



పాఠశాలల మరుగుదొడ్ల పరిశీలన

మెరకముడిదాం: మండల గ్రామాల్లోని పాఠశాలల మరుగుదొడ్లను కేంద్ర కమిటీ సభ్యులు బుధవారం పరిశీలించారు. రెండు బృందాలుగా విచ్చేసిన వారు మండలంలోని 17 పాఠశాలలను పరిశీలించారు. గతంలో మండలంలోని 57 పాఠశాలల్లో పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా మరుగుదొడ్లు నిర్మించారు. ప్రస్తుతం అవి వినియోగంలో ఉన్నాయా? విద్యార్థులకు సరిపడుతున్నాయా అనే అంశాలపై వారు పరిశీలించారు. చినబంటుపల్లి, లెంకపేట, మెరకముడిదాం, పులిగుమ్మి పాఠశాలలను సందర్శించి హెచ్‌ఎంలతో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్‌ఏ ఏఈలు, సిబ్బంది పాల్గొన్నారు.



బడికి సాయం

- తండ్రి జ్ఞాపకార్థం పాఠశాలకు లక్ష రూపాయల విరాళం

మెరకముడిదాం: స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలకు విశ్రాంతి ప్రధానోపాధ్యాయుడు స్వర్గీయ బలివాడ రామారావు జ్ఞాపకార్థం వారి కుటుంబీకుల లక్ష రూపాయులు విరాళం అందజేసి బడి రుణం తీర్చుకున్నారు. రామారావు కుమారులు రమేష్, సరేష్ ఎస్ఎంసీ చైర్మన్ చంద్రరాజు చేతుల మీదుగా హెచ్ఎం శివున్నాయుడుకు బుధవారం రూ.లక్ష బాండ్‌ను అందజేశారు. ఈసందర్భంగా దాతలు మాట్లాడుతూ పాఠశాల పేరిట రూ.లక్ష డిపాజిట్ చేశామని, దీనిపై వచ్చిన వడ్డీతో పాఠశాల అభివృద్ధికి వినియోగించాలని కోరారు.



ఉమా జూట్ లాకౌట్ ఎత్తివేతకు సన్నాహాలు!

కొత్తవలస, జనవరి 3: స్థానిక పంచాయతీ పరిధి అర్దానపాలెంలో ఉన్న ఉమా జూట్ ప్రొడక్ట్స్ కర్మాగార లాకౌట్ ఎత్తివేతకు యాజమాన్యం సన్నాహాలు చేస్తున్నట్టు తెలిసింది. సుమారు రెండేళ్లుగా కర్మాగారం మూసివేసి ఉంది. ఇందులో ఎక్కువగా ఇఫ్టూ ట్రేడ్ యూనియన్‌కు అనుబంధంగా కార్మికులు పని చేస్తున్నారు. యాజమాన్యం ఈ ట్రేడ్ యూనియన్ కాకుండా తాము సూచించిన కార్మిక సంఘాన్ని ఏర్పాటు చేసుకుంటేనే లాకౌట్‌ను ఎత్తివేస్తామని స్పష్టం చేసింది. కార్మికులు అంగీకరించకపోవడంతో యాజమాన్యం లాకౌట్ ప్రకటించింది. తమకు రావలసిన జీతాలు విషయమై కార్మికులు వేసిన కేసులు ప్రస్తుతం కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్నాయి. యాజమాన్యం లాకౌట్ ఎత్తివేతకు తమతో చర్చలకు కేవలం కర్మాగారంలోని స్థానిక కార్మిక సంఘం నేతలే రావాలని కోరింది.

కుంచెం ఇష్టం..

- చిత్ర లేఖనంలో రాణిస్తున్న రామచంద్రరావు మాస్టారు
- ప్రపంచ తెలుగు మహాసభలకు ఎంపికైన కార్టూన్లు
- రవీంద్ర భారతి ఆర్ట్ గ్యాలరీలో ప్రదర్శన, ప్రముఖుల ప్రశంసలు



మాస్టారును అమలాపురంలో సన్మానిస్తున్న దృశ్యం



ఏ పాఠశాలలో పనిచేసినా క్రమశిక్షణతో మెలగడం ఆతని ఉత్తమ లక్షణం. విధి నిర్వహణలో అంకితభావంతో మెలగి అక్కడ విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించడం ఆయనకు ఆయనే సాటి. ఉపాధ్యాయుడిగా వృత్తి ధర్మాన్ని పాటిస్తూ.. ప్రవృత్తిగా చిత్ర లేఖనంలో తనదైన రీతిలో రాణిస్తూ అందరి మన్ననలు పొందుతున్న ఆ మాస్టారే మండలంలోని బొద్దాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ టీచర్‌గా పనిచేస్తున్న ప్రేమ రామచంద్రరావు గురించి తెలుసుకుందాం..

(వేపాడ)

గతంలో మండలంలోని జాకేరు ప్రాథమిక పాఠశాలలో సైన్స్ ఉపాధ్యాయుడిగా పనిచేసిన ఆయన విద్యార్థులకు తన విద్యాబోధనతో ఎంతో విజ్ఞానాన్ని అందించారు. అలాగే చిత్ర లేఖనంలో కూడా తనదైన రీతిలో తర్ఫీదునిచ్చి పలు బహుమతులు అందుకునేలా తీర్చిదిద్దారు. విజయవాడలోని చిల్డ్రన్ ఆర్ట్ ఆకాడమి వారు 2015 డిసెంబరులో నిర్వహించిన చిత్రలేఖనం పోటీల్లో ఈ పాఠశాల విద్యార్థులు ఎంతో ప్రతిభ కనబర్చి బహుమతులు అందుకున్నారు. మార్చి 2016లో జరిగిన పోటీల్లో పాల్గొని రెండు వెండి, ఎనిమిది స్వర్ణ పతకాలు సాధించారు. అలాగే ప్రతాప్ పెయిం టింగ్ సంస్థవారు 2016 మార్చిలో నిర్వహించిన చిత్ర లేఖనం పోటీల్లో పాల్గొన్న ఒకటో తరగతి విద్యార్థిని ఎస్.హేమకుమారి పలు బహు మతులు అందుకుంది. 2016 డిసెంబరులో గుజరాత్‌లో జరిగిన రెయిన్‌బో ఆర్ట్ కాంపిటేషన్స్‌లో ఈ పాఠశాల విద్యార్థులు పాల్గొని నాలుగు వెండి పతకాలు సాధించారు. భూగర్భ జలవనరులశాఖ సేవ్ వాటర్, సేవ్ లైఫ్ అనే అంశంపై నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వం నుంచి ప్రశంసాపత్రాలు అందుకున్నారు. కోనసీమ చిత్రకళా పరిషత్ అమలాపురం వారు నిర్వహించిన చిత్రకళా ప్రదర్శన పోటీల్లో కూడా వీరు గీసిన చిత్రానికి ప్రత్యేక ప్రతిభా పురస్కారం, కార్టూన్‌కు జ్యూరీ అవార్డును ప్రేమ రామచం ద్రరావు మాస్టారు అందుకున్నారు. వీటితో పాటు ఆయన స్వచ్ఛ భారత్, రిపబ్లిక్ దినోత్సవం, ఎయిడ్స్ నివారణ దినోత్సవం సం దర్భంగా చిత్రించిన కార్టూన్లు ఎంతగానో కట్టుకున్నాయి. అలాగే ప్రపంచ తెలుగు మహా సభలను పురస్కరించుకుని తెలం గాణ ప్రభుత్వం తెలంగాణ సాహి త్య అకాడమీ వారు ప్రకటించిన తెలుగుభాష, తెలంగాణ భౌగోళిక, సాంస్కృతిక పండగ సామెతల ఆధారంగా అనుకూలంగా ఉండే కార్టూన్లను ఆహ్వానించిన నేపథ్యం లో ప్రేమ రామచంద్ర రావు మాస్టారు తెలుగు భాష, సామెతలపై గీసిన కార్టూన్లకు అరుదైన గౌరవం లభించింది. ఈ నెల 16న హైదరాబాద్ రవీంద్ర భారతి ప్రాంగణంలో కళాభవన్ ఆర్ట్ గేలరీలో ఆయన గీసిన కార్టూన్లు ప్రదర్శించడంతో ప్రశంసా పత్రాలతో పాటు నగదు పారి తోషికం ప్రకటించారు. అలాగే కార్టూన్లను పుస్తకంలో కూడా పొందుపర్చనున్నట్టు తెలంగాణ సాహిత్య ఆకాడమీ చైర్మెన్ నుంచి రామచంద్రరావుకు రాతపూర్వక సమాచారం అందింది. మాస్టారి కార్టూన్లు తెలుగు ప్రపంచ మహాసభలకు ఎంపిక కావడంతో పాటు రాష్ట్ర స్థాయిలో పాఠశాలకు, మండలానికి పేరు ప్రతిష్టలు తెచ్చిపెట్టడంపై ప్రేమ రామచంద్రరావు మాస్టారుకు సాటిఉపాధ్యాయులే కాకుండా, మండలంలోని ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు ప్రశంసల జల్లు కురుపిస్తున్నారు.



రామచంద్రరావు మాస్టారు గీసిన కార్టున్లు

చిత్ర లేఖనంపై ఆసక్తి ఎక్కువ

చిత్రలేఖనంపై చిన్నతనం నుంచి నాకు ఆసక్తి ఎక్కువ. పాఠశాల విద్య నుంచే బొమ్మలు వేసేవాడిని. విద్యతో పాటు బొమ్మలు గీయడంలో ప్రతిభ కనబర్చడం తో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రోత్సాహించారు. దీంతో నిత్యం ఏదో బొమ్మను గీస్తుండే వాడిని. అలాగే కార్టున్లు వేసేవాడిని. అది అభిరుచిగా మారింది. అదే నేడు విద్యార్థులకు నేర్పేందుకు ఉపకరిస్తోంది. ఇది రాష్ట్ర, జాతీయ స్థాయిలో గుర్తింపు తేవడం ఆనందంగా ఉంది. మంచి కార్టూనిస్టుగా పేరు తెచ్చుకోవడమే లక్ష్యంగా భావిస్తున్నాను.

ప్రేమ రామచంద్రరావు, బయోలజీ ఉపాధ్యాయుడు కార్టునిస్టు, చిత్రకారుడు



మొక్కవోని దీక్ష

- పచ్చదనం పెంచేందుకు గ్రీన్‌బెల్ట్ సొసైటీ ఏర్పాటు
- పర్యావరణంపై ర్యాలీలు, అవగాహన కార్యక్రమాలు

ఆయన వృత్తి రీత్యా ఉపాధ్యాయుడు.. ప్రవృత్తి పర్యావరణ పరిరక్షకుడు. ఉత్తమ జిల్లా ఉపాధ్యాయుడుగా అవార్డు అందుకుని ఆయన గ్రీన్‌బెల్ట్ సొసైటీ ఏర్పాటు చేసి పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్నారు. వాడవాడలా మొక్కలు నాటుతూ పర్యావరణంపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఆయనే బొబ్బిలికి చెందిన ఎస్‌వీ రమణమూర్తి మాస్టారు. సీతానగరం మండలం గాదెలవలస జిల్లా పరిషత్ స్కూల్‌లో బయాలజీ ఉపాధ్యాయుడుగా పని చేస్తున్న ఆయన చేసిన ప్రజాహిత కార్యాక్రమాల గురించి తెలుసుకుందాం..

(బొబ్బిలి)



పచ్చదనంపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న రమణ మాస్టారు

గత కొన్నేళ్ల కిందట గ్రీన్‌బెల్ట్ సొసైటీ ఏర్పాటు చేసి న మాస్టారు వ్యవస్థాపక అధ్యక్షుడుగా కొనసాగుతు న్నారు. పర్యావరణ పరిరక్షణకు వాటిల్లుతున్న ముప్పును గ్రహించిన ఆయన దాని పరిరక్షణకు ప్రజల్లో అవగాహన కల్పించేందుకు తనవంతు కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా పట్టణంలోని అనేక కాలనీలోను, డివిజన్ పరిధిలోని అనేక గ్రామాల్లో ప్రజలను చైతన్య పరుస్తూ మొక్కలను నాటిస్తూ వాటిని సంరక్షించే బాధ్యత స్థానిక ప్రజలకు అప్పగిస్తున్నారు. ప్రతి మొక్కకు తన సొంత నిధులతో ట్రీగార్డులను ఏర్పాటు చేస్తున్నారు. ప్రభుత్వం ప్రతి చోట మొక్కలను నాటుతున్నా.. వాటి రక్షణ బాధ్యతలు చేపట్టక పోవడంతో మాస్టారు అందుకు పూనుకున్నారు. అలాగే తాను నాటిన ప్రతి మొక్కకు నీరందించేలా చర్యలు తీసుకోవడం విశేషం. గ్రామీణ ప్రాంతాల్లో కాకుండా బొబ్బిలి పురపాలక సంఘ పరిధిలో పాఠశాలల్లో, ఇతర ఖాళీ ప్రదేశాల్లో ఏడాదికి వెయ్యి మొక్కలు నాటుతూ పచ్చదనాన్ని పెంచేందుకు ప్రయత్నిస్తున్నారు. అలాగే మొక్కలు పెంచడం వల్ల కలిగే లాభనష్టాలను ప్రజలకు వివరిస్తూ చైతన్యపరుస్తు న్నారు. పర్యావరణానికి పెను ముప్పును తీసుకువస్తున్న ప్లాస్టిక్ వాడకంపై కూడా సదస్సులు నిర్వహించి అవగాహన కల్పిస్తున్నారు. తాను పనిచేస్తున్న పాఠశాల విద్యార్థులకు ప్రతిరోజు పర్యావరణాన్ని ఏ విధంగా పరిరక్షించుకోవాలి అన్న అంశంపై క్లాస్‌లు తీసుకుంటూ వారికి కూడా చైతన్య పరుస్తున్నారు. వినాయక చవితి, ఇతర పండుగలు వచ్చేటప్పుడు ప్రజలు వినియోగించే విగ్రహాలను మట్టితోనే తయారు చేసి పూజించాలని ప్రచారం చేస్తూ ప్రతి ఏడాది మట్టి వినాయక ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేస్తూ పర్యావరణ ప్రముఖుడుగా పేరు తెచ్చుకున్నారు. పర్యావరణ పరిరక్షణకు ఆయన చేస్తున్న సేవలను గుర్తించిన అనేక సంస్థలు ఆయనను సత్కరించాయి. ఆయన చేసే సేవా కార్యక్రమాలకు ప్రభుత్వం ఆయన్ను ఉత్తమ ఉపాధ్యాయుడుగా గుర్తించ డంతో కేంద్ర మంత్రి అశోక గజపతిరాజు నుంచి సత్కారం పొందారు. బొబ్బిలి మండలం సీతయ్యపేట, బాడంగి మండలం భీమవరం, తెర్లాం మండలం చిన్నయ్యపేట, రామభద్రపురం మండలం చింతలవలస గ్రామాలను దత్తత తీసుకుని మొక్కలు నాటారు. జలసంరక్షణపైన ఇంకుడుగుంతల ప్రయోజనాలపై ప్రచా రం చేసి భూగర్భ జలాల పరిరక్షణకూ ఆయన చేసిన కృషి ప్రశంసనీయం. ఇప్పటి వరకు పలు గ్రామాల్లో, పాఠశాలలో మొత్తంగా ఐదు వేల మొక్కలు నాటించి పర్యావరణ ప్రేమికుడుగా రమణ మాస్టారు గుర్తింపు పొందారు.



నాటిన మొక్కకు ట్రీగార్డు ఏర్పాటు చేస్తూ..

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



విజయనగరం

గురువారం 4 జనవరి 2018

బుధవారం గరిష్ఠ ఉష్ణోగ్రత 28.0 । కనిష్ఠం 16.0



ఆంధ్రా యూనివర్సిటీ ప్రాంగణం

పీజీ..ఈజీ!

- పీజీ సెంటర్‌లో పెరగనున్న కోర్సులు
- విద్యార్థులకు వసతి గృహాల ఏర్పాటుకు చర్యలు
- 29 ఎకరాలు తాజాగా కేటాయించిన ప్రభుత్వం

(విజయనగరం రూరల్)

విద్యలనగరంగా వెలుగొందుతున్న విజయనగరంలో ఉన్నత విద్యా సంస్థగా ఉన్న ఏయూ పీజీ సెంటర్ సర్వతోముఖాభివృద్ధి దిశగా అడుగులు పడుతున్నాయి. దీనిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించింది. మరిన్ని కోర్సులు ప్రవేశపెట్టేందుకు నిర్ణయించింది. విద్యార్థులకు హాస్టల్ వసతి కల్పించడంతో పాటు అధ్యాపక సిబ్బందిని కూడా అవసరమైన మేర నియమించనుంది. ఈ విద్యా సంస్థ కోసం 29 ఎకరాలను తాజాగా కేటాయించింది.

జిల్లా కేంద్రానికి ఆనుకుని ఉన్న కొండకరకాం గ్రామ పంచాయతీ పరిధిలో 2007లో ఏర్పాటు చేసిన ఆంధ్రా యూనివర్సిటీ పీజీ సెంటర్‌కు ప్రభుత్వం ఇటీవల 29 ఎకరాలను కేటాయించడంతో అధికారులు విద్యాభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నారు. భవనాల నిర్మాణం.. కొత్తగా ఏఏ కోర్సులను ప్రవేశపెట్టాలనేదానిపై సమాలోచనలు చేస్తున్నారు. ఇప్పటికే కేంద్రమంత్రి అశోక్‌గజపతిరాజు, ఎమ్మెల్యే మీసాల గీతను కలసి విన్నవించారు. కొద్దిరోజుల్లో వీటిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. వాస్తవానికి జిల్లాలో 2005 నుంచి ఆంధ్రా యూనివర్సిటీ అనుబంధంగా పీజీ సెంటర్ నడుస్తోంది. తొలుత సింహాచలం మేడ, అపైన ఆరేకే కళాశాల, ఎస్ఎస్ఆర్ కళాశాలలో నిర్వహించారు. 2007లో ప్రభుత్వం - మిగతా 15లో

ప్రభుత్వం కేటాయించిన స్థలం



ఇంజినీర్లు X నేతలు


మాట్లాడుతున్న సివిల్ కాంట్రాక్టర్లు

- ముదురుతున్న వివాదం
- అధికారులపై ఆగ్రహిస్తున్న కాంట్రాక్టర్లు
- సీఎంకు ఫిర్యాదు చేసేందుకు అధికారుల సన్నద్ధం
- ప్రజాప్రతినిధులంతా ఒకే తాటిపై ఉండేలా ప్రయత్నం

15లో


పీడీఎస్ బియ్యం తనిఖీ సమయంలో బయటపడిన యంత్రం(ఫైల్)


పట్టుబడిన పీడీఎస్ బియ్యం బస్తాలు(ఫైల్)

సన్నబియ్యం సంగతేంటో!

- ఎస్.కోటలో పీడీఎస్ బియ్యం మార్పు
- తనిఖీలో బయట పడిన యంత్రాలు
- స్పష్టత ఇవ్వని రెవెన్యూ శాఖ

(శృంగవరపుకోట)

పౌరసరఫరాల శాఖకు చెందిన (పీడీఎస్) బియ్యంను సన్నబియ్యంగా తయారు చేసేందుకు శృంగవరపుకోట పట్టణంలో యంత్రాలు వాడుతున్నట్లు తెలుస్తోంది. పక్షం రోజుల కిందట ఓ వ్యాపారి గోదాంలో పీడీఎస్ బియ్యం ఉన్నాయని రెవెన్యూ అధికారులకు సమాచారం అందింది. తనిఖీలకు వెళ్లిన అధికారులకు గుట్టలు, గుట్టలుగా పీడీఎస్ బియ్యం, ఆ బస్తాలకు ఆనుకుని రెండు యంత్రాలు కంటపడ్డాయి. అక్రమంగా కొనుగోలు చేసిన బియ్యంను ఈ యంత్రాల ద్వారా సన్నబియ్యంగా మారుస్తున్నట్లు అనుమానాలు వ్యక్తమయ్యాయి. సన్నబియ్యంగా కొనుగోలు చేస్తున్న బ్యాండెండ్ సంచుల్లో ఉన్న బియ్యంలోనూ స్థానికంగా పాలిష్ చేసిన పీడీఎస్ బియ్యం వస్తున్నట్లు ఇప్పటికే జనం గోగ్గోలు పెడుతున్నారు. ఎస్.కోట దారగంగమ్మ ఆలయ ఆవరణలో అయ్యప్ప స్వాముల అన్నదాన సమయంలో కొందరు దానంగా ఇచ్చిన సన్నబియ్యం ఈ తరహావిగా గుర్తించారు. ఈ నేపథ్యంలో పీడీఎస్ బియ్యంతో పాటు ఈ యంత్రాలు కనిపించడం స్థానికులకు ఆశ్చర్యం - మిగతా 15లో

జన్మభూమిలో అపశ్రుతి

- సభ వద్ద జనాన్ని చూసి బెదిరిన ఆవు
- కిందపడి మృతిచెందిన యజమాని


మృతుడు సూర్యనారాయణ (ఫైల్)

(బొబ్బిలి)

జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో బుధవారం అపశ్రుతి చోటుచేసుకుంది. బొబ్బిలి మండలం కొత్తపెంట గ్రామంలో జనాన్ని చూసి బెదిరిన ఆవు పరుగులు తీసింది. మెడ తాడు పట్టుకుని ఉన్న యజమానిని ఈడ్చుకుపోవడంతో ఆయన కిందపడి ప్రాణాలు కోల్పోయాడు. ఈ సంఘటనకు సంబంధించి వివరాలివీ... కొత్తపెంట గ్రామంలో బుధవారం అధికారులు జన్మభూమి సభకు ఏర్పాట్లు చేశారు. ఇందులో భాగంగా పశువైద్యశిబిరం కూడా ఏర్పాటు చేశారు. కొత్తపెంట గ్రామానికి చెందిన పాడిరైతు బేతనపల్లి సూర్యనారాయణ(67) తన ఆవును చూడి వ్యాక్సిన్ వేయించడానికి శిబిరానికి తీసుకు వస్తున్నాడు. అదే సమయంలో - మిగతా 15లో

ముఖ్యమంత్రి వస్తారని..

- బొబ్బిల్లో చురుగ్గా ఏర్పాట్లు
- సభా స్థలాన్ని పరిశీలించిన మంత్రి రంగారావు
- అధికారులతో సమీక్షించిన కలెక్టర్


కలెక్టర్, ఎస్పీ, ఇతర అధికారులతో చర్చిస్తున్న మంత్రి రంగారావు

(బొబ్బిలి/బొబ్బిలి రూరల్)

ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లా పర్యటనకు ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. ఈ నెల 5న జన్మభూమి- మా ఊరు కార్యక్రమానికి వస్తున్న నేపథ్యంలో బొబ్బిలి రాజా కళాశాల మైదానాన్ని సభ కోసం ఎంపిక చేశారు. ఏర్పాట్లను రాష్ట్ర గనులశాఖ మంత్రి సుజయ్‌కృష్ణరంగారావు, కలెక్టర్ వివేక్‌యాదవ్, ఎస్పీ పాలరాజు బుధవారం పరిశీలించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి అయ్యాక మొదటిసారిగా చంద్రబాబు బొబ్బిలి వస్తున్నారని, ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సూచించారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఇతర ఉన్నతాధికారులు, పార్టీ నాయకులతోనూ చర్చించారు. 5న మధ్యాహ్నం 3 గంటలకు ముఖ్యమంత్రి సమావేశంలో పాల్గొంటారని తెలిపారు. ముఖ్యమంత్రి - మిగతా 15లో

పార్వతీపురం



భూమి పూజ చేస్తున్న చైర్‌పర్సన్

పనులు త్వరితగతిన పూర్తి చేయండి

పార్వతీపురం టౌన్, జనవరి 3: రహదారులు, కాలువల పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు చైర్‌పర్సన్ శ్రీదేవి ఆదేశించారు. బుధవారం 16, 17 వార్డుల్లో సీసీ రహదారి, కాలువ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణంలో రూ. 22 కోట్లుతో రహదారులు, కాలువలు, శ్మశాన వాటికలకు రక్షణ గోడలు, కల్వర్టులు నిర్మించినట్టు చెప్పారు.

సమస్యల పరిష్కారానికి జన్మభూమి వేదిక

పార్వతీపురం టౌన్, జనవరి 3 : జన్మభూమి సమస్యల పరిష్కారానికి చక్కని వేదికని ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్ అన్నారు. బుధవారం 19వ వార్డులో వైకేఎం కాలనీలో జన్మభూమిలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యంతో జిల్లా అభివృద్ధికి నోచుకోదని ఆరోపించారు. అభివృద్ధి నిరోధకులైన వైసీపీ నాయకులకు ప్రజలే బుద్ధి చెప్పాలన్నారు. జన్మభూమి సభలను అడ్డుకోవడానికి వైసీపీ కార్యకర్తలు వస్తే అడ్డుకోవాలని కోరారు. ఆరోగ్యమిత్ర, సాధికార మిత్రలు జన్మభూమి సభకు హాజరు కావాలని కోరారు. జన్మభూమి వేదికల వద్దకు వైసీపీ నాయకులు వచ్చి రచ్చ చేస్తే ఊరుకోనేది లేదని చైర్‌పర్సన్ ద్వారపురెడ్డి శ్రీదేవి హెచ్చరించారు. వైకేఎం కాలనీలో జన్మభూమి సభ ప్రారంభమైన వెంటనే వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఒక్కసారిగా సమస్యలు పరిష్కరించాలని నినాదాలు చేస్తూ వేదిక వద్దకు చేరుకున్నారు. దీంతో చైర్‌పర్సన్ శ్రీదేవి, వైసీపీ నాయకులు మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. అభివృద్ధి చేయలేదని వైసీపీ నాయకులు రాద్ధాంతం చేయడం సరికాదని, రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. సభలను అడ్డుకోవడం వల్ల సమస్యలు పరిష్కారం కావని హితవు పలికారు. దీంతో వైసీపీ నాయకులు, కార్యకర్తలు అక్కడ నుంచి వెళ్లిపోయారు. అనంతరం కొంతమందికి కొత్త రేషన్ కార్డులు, సంక్రాంతి సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జన్మభూమి పరిశీలకులు సాంబశివరావు, మున్సిపల్ కమిషనర్ ఎన్.శ్రీనివాసరావు, పట్టణ టీడీపీ అధ్యక్షుడు కోల వెంకటరావు, కౌన్సిలర్లు బార్నాల సీతారాం, ఎం.సత్యనారాయణ, సీహెచ్ వెంకటరమణ, కందుకూరి వాసుదేవరావు పాల్గొన్నారు.



సరుకులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ జగదీష్

అభివృద్ధి పథంలో రాష్ట్రం

డీకే పట్నం (పార్వతీపురం), జనవరి 3 : రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్న మనత తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కుతుందని ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్, ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు అన్నారు. డీకే పట్నంలో బుధవారం జన్మభూమిలో పాల్గొన్నారు. జిల్లాలో గిరిజన విశ్వవిద్యాలయం, హార్టికల్చర్ కళాశాల, విమానాశ్రయం ఏర్పాటు చేయనున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో సంక్రాంతి సరుకులు, జాబ్ కార్డులు పంపిణీ చేశారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణిలకు సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ హరిప్రియ ధాట్రాజ్, జడ్పీటీసీ గొట్టాపు గౌరీశ్వరి, సర్పంచ్ గొరజాన కల్యాన, ప్రత్యేకాధికారి గాయత్రీదేవి పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమమే ధ్యేయం

తాళ్లబురిడి (పార్వతీపురం), జనవరి 3 : ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని



సమస్యలపై నిలదీస్తున్న వైసీపీ నాయకులు

ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్ అన్నారు. బుధవారం తాళ్లబురిడిలో జన్మభూమిలో ఆయన పాల్గొన్నారు. పింఛన్లు పెంచినట్టు చెప్పారు. అర్హులందరికీ రేషన్‌కార్డులు, పింఛన్లు మంజూరు చేస్తున్నట్టు చెప్పారు. అడారుగెడ్డ రిజర్వాయర్ పూర్తిచేయిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ హరిప్రియ ధాట్రాజ్, సర్పంచ్ బేత జయలక్ష్మి, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. జన్మభూమిలో అనేకమంది రేషన్ కార్డులు, పింఛన్లు మంజూరు చేయాలని వినతిపత్రాలను అందించారు. అర్హులందరికీ మంజూరు చేస్తామని ప్రజాప్రతినిధులు భరోసా ఇచ్చారు.



సీమంతాలలో ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే

ఆశాలతో చాకిరీ

పార్వతీపురం టౌన్, జనవరి 3 : చాలీ చాలని జీతాలతో ఇప్పటికే అనేక పనులు చేస్తున్న ఆశావర్కర్లను వైద్యశాఖాధికారులు మరిన్ని సేవలు చేయించుకుంటూ ఇబ్బందులు పాలుచేస్తున్నారు. ఆశాలను అన్ని పనులకు ఉపయోగించుకుంటూ అరవ చాకిరీ చేయించుకుంటున్నారని వాపోతున్నారు. బుధవారం పట్టణం లోని 16, 17, 19 వార్డుల్లో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమాల్లో వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి మందుల మోత కార్యక్రమానికి వీరిని ఉపయోగించారు. ప్రభుత్వం నుంచి ఎటువంటి సాయం లేకపోగా ఇటువంటి చాకిరీ చేయించుకోవడంలో మాత్రం వెను కాడ్డంలేదని వారు వాపోతున్నారు. వైద్యుల మాటలకు ఎదురు చెప్పలేక ఊసూరు మంటూ మహిళా ఆశాలు మందులు తీసుకువెళ్లారు.



మండుటెండలో జన్మభూమి సభలకు మందులు తీసుకువెళ్తున్న ఆశావర్కర్లు

సంక్షిప్తం



దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

దుప్పట్ల పంపిణీ

పార్వతీపురం, జనవరి 3: కృష్ణపల్లిలో ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అవకాశాన్ని బట్టి పేదలకు సహాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కూనపురెడ్డి ప్రసాదరావు, బలరాం పాల్గొన్నారు.

నేడు మంత్రి రంగారావు పర్యటన

కురుపాం రూరల్, జనవరి 3: రాష్ట్ర గనులశాఖ మంత్రి సుజయ్‌కృష్ణ రంగారావు గురువారం రస్తాకుంటుబాయిలో గ్రామసభలో పాల్గొంటారని ఎంపీడీవో జి.సైదితల్లి తెలిపారు. ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు.



నేత్ర పరీక్షలు చేస్తున్న ఆప్తాలమిక్ ఆఫీసర్ నగేష్‌రెడ్డి

విద్యార్థులకు నేత్ర పరీక్షలు

ఆర్ఆర్‌బీ పురం (జియ్యమ్మవలస), జనవరి 3 : ఆర్ఆర్‌బీ పురం గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో 176 మందికి నేత్ర పరీక్షలు నిర్వహించినట్టు కురుపాం నియోజకవర్గ విజన్ సెంటర్ ఆప్తాలమిక్ ఆఫీసర్ జె.నగేష్‌రెడ్డి తెలిపారు. వీరిలో ఒకరికి కంటి శస్త్ర చికిత్సకు సూచించినట్టు చెప్పారు. ముగ్గురు విద్యార్థులకు జిల్లా అంధత్వ నివారణ సంస్థ ద్వారా కళ్లద్దాలు పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం ఆదినారాయణ, ఏఎన్ఎం రజని పాల్గొన్నారు.

ఐటీడీఏలో నిఘా నేత్రాల ఏర్పాటుకు చర్యలు

పార్వతీపురం, జనవరి 3 : సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటీడీఏ)లో నిఘా నేత్రాల ఏర్పాటుకు చర్యలు ప్రారంభమయ్యాయి. ఐటీడీఏలో వివిధ శాఖల్లో సీసీ కెమేరాల ఏర్పాటుకు పీవో డాక్టర్ లక్ష్మీశ చర్యలు తీసుకుంటున్నారు. ప్రతీ విభాగంలో సీసీ కెమేరాలు ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం. గతంలో సీసీ కెమేరాలు ఏర్పాటు చేయాలని భావించినప్పటికీ అమలు కాలేదు. సుమారు 35 సీసీ కెమేరాలను కొనుగోలు చేసి ప్రతీ విభాగంలో ఏర్పాటు చేసేందుకు సన్నద్ధమవుతున్నారు.

జన్మభూమి సభలకు ఉపాధ్యాయులా?

» ఇలా అయితే పాఠశాలలు మూతే!

పార్వతీపురం టౌన్, జనవరి 3: జన్మభూమిలో మున్సిపల్ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొనాలని విద్యా శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. పట్టణంలోని 18 మున్సిపల్ ప్రాథమిక పాఠశాలల్లో 53 మంది ఉపాధ్యాయులకు గాను 30 మంది ఉపాధ్యాయులను జన్మభూమిలో పాల్గొనాలని ఎంఈవో రెండు రోజుల క్రితం ఆదేశాలు జారీ చేశారు. అయితే జన్మభూమికి మున్సిపాల్టీలో పాఠశాల హెచ్ఎంలు పాల్గొనాలని ఆదేశించడం సరికాదని ఉపాధ్యాయులు అంటున్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయం వద్ద జన్మ భూమి కార్యక్రమాల్లో పాల్గొనాల్సిన ఉపాధ్యాయులు చర్చకు తెరతీశారు. ఉపాధ్యాయులు జన్మభూమిలో పాల్గొనడంతో విద్యాబోధన ఉండదని, విద్యార్థులు చాలా నష్టపోతారని విలేఖరుల వద్ద వాపోయారు. ఇటువంటి ఆదే శాలతో కొన్ని చోట్ల పాఠశాలలు మూత పడ వలసి వస్తాదని ఉపాధ్యాయులు అంటున్నారు.



మున్సిపల్ కార్యాలయం వద్ద చర్చించుకుంటున్న ఉపాధ్యాయులు

సమస్యలు పరిష్కరించకపోతే ఊరుకొనేది లేదు

ఎన్ఎంయూ కార్యదర్శి శ్రీనివాసరాజు

పార్వతీపురం టౌన్, జనవరి 3: కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే ఊరుకోనేది లేదని ఎన్ఎంయూ జోనల్ కార్యదర్శి శ్రీనివాసరాజు అన్నారు. బుధవారం స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ కూడలి వద్ద కార్మికులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల 21, 23 తేదీలలో యాజమాన్యంతో నిర్వహించిన చర్చల్లో కార్మికులకు అనుగుణంగా ఏ సమస్య పరిష్కారం కాలేదన్నారు. మహిళా కండక్టర్లకు వేస్తున్న చార్జులు వారికి ఇబ్బందికరంగా మారాయన్నారు. ప్రతి కార్మికుడికి ప్రతినెలా మూడు లీవులు ఇవ్వాలన్నారు. కార్మికులకు పనిగంటలు పెంచడంతో అనారోగ్యాల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు గంటలు ఓటీ దాటిన షెడ్యూల్‌లను రద్దు చేయకపోవడంతో కార్మికులకు కష్టతరమవుతుందన్నారు. సమస్యల పరిష్కారానికి ఈ నెల 9న ఆర్ఎం కార్యాలయాన్ని ముట్టడిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిపో కార్యదర్శి తాతాబాబు, అధ్యక్షుడు ఎస్‌వి రావు, జోనల్ సహాయ కార్యదర్శి పురుషోత్తం పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న ఎన్ఎంయూ కార్మికులు

శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలి

పార్వతీపురం, జనవరి 3 : ఏపీ ట్రాన్స్‌కోలో పనిచేస్తున్న విద్యుత్ ఒప్పంద ఉద్యోగులను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని ఐక్య కార్యాచరణ కమిటీ డిమాండ్ చేసింది. సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏపీ ట్రాన్స్‌కో డీఈ మసిలామణికి వినతిపత్రం అందించారు. దీనిపై ఆయన స్పందిస్తూ ఉద్యోగులు అందించిన వినతిపత్రాన్ని అధికారులకు పంపిస్తానని చెప్పారు.



డీఈ మసిలామణికి వినతిపత్రం అందిస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు

సావిత్రీబాయికి ఘన నివాళి

కొత్తవలస, జనవరి 3: బలహీన వర్గాలకు విద్యను దగ్గర చేసిన ప్రథమ మహిళా ఉపాధ్యాయిని సావిత్రీబాయి పూలే అని బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి బోను కృష్ణ అన్నారు. బుధవారం సావిత్రీబాయి జయంతి సందర్భంగా కొత్తవలస జంక్షన్‌లో ఆమె చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సావిత్రినన బాయి ఆదర్శనీయురాలని కొనియాడారు. ఆమె సేవలు మరువలేనివని అన్నారు. కార్యక్రమంలో నాయకులు బోను అచ్చుతరమణ, దాసు, పవన్‌కుమార్, రాయుడు గణేష్, సీహెచ్ శ్రీను, కడగల చినబాబు పాల్గొన్నారు.

గ్యాస్ సమాచారం

పార్వతీపురం పెంటపాటి కామరాజు గ్యాస్ ఏజెన్సీ పరిధిలో బుధవారం వరకు బుక్ చేసుకున్న కొమరాడ మండలం, గుమ్మలక్ష్మీపురం మండలం, పార్వతీపురం మండలం బాలగొడబ, పట్టణ వినియోగదారులకు గురువారం గ్యాస్ సరఫరా అవుతుంది. ఆన్ లైన్ ద్వారా బుకింగ్ చేయదలచినవారు 9666023456 నెంబర్‌కు ఫోన్ చేయాలి. ఫిర్యాదులు, సల హాలకు గ్యాస్ ల్యాండ్‌లైన్ 08963-221425, 221345 నెంబర్లను సంప్రదించాలి.

సినిమా గైడ్

వెంకటేశ్వర కళామందిర్	ఎంసీఏ
పద్మశ్రీ	2 కంట్రీస్
సౌందర్య	హలో

సమాజంలో స్త్రీని గౌరవించాలి

చెల్లంనాయుడువలస (సీతానగరం): సమాజంలో స్త్రీని ప్రతీ ఒక్కరూ గౌరవించాలని ఎస్‌ఐ సాయికృష్ణ తెలిపారు. బుధవారం చెల్లంనాయుడువలస శ్రీనివాస పాలిటెక్నికల్ కాలేజీలో మహిళా రక్షక్ కమిటీ ఆధ్వర్యంలో అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ మహిళా రక్షణ కోసం గృహ హింస చట్టం అందుబాటులో ఉందన్నారు. సెల్ ఫోన్ల వినియోగం పెరగంతో మహిళలు మరింత కఠినంగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ కరస్పాండెంట్ ఎస్ కృష్ణకిశోర్, ఏఎస్‌ఐ శారద పాల్గొన్నారు.



సమాజంలో రోజూ ఎన్నో సమస్యలు కనిపిస్తున్నా వాటిని ఎలా పరిష్కరించాలో తెలియడం లేదా? మీ ప్రాంత సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని అను కుంటున్నారా? అయితే ఆ సమస్యను ఫొటో తీసి, అది ఏ ప్రాంతానిదో వివరిస్తూ ఈ నెంబర్ 9492022469 కు వాట్సాప్ ద్వారా పంపించండి. సమస్య తీవ్రతను బట్టి మీ పేరు, ఊరు వివ రాలతో 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురిస్తాం.

ఘనంగా దీపపాశురం పూజ

బలిజిపేట, జనవరి 3: స్థానిక వేంకటేశ్వర ఆలయంలో బుధవారం గోదాదేవి అమ్మవారికి దీపపాశురం పూజను ఘనంగా నిర్వహించారు. ధనుర్మాసం 19వ రోజులో భాగంగా దీపాలతో అలంకరణ చేసి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ధర్మశాఖ బరిగిడి వెంకటరమణ దంపతుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు రామానుజ చార్యులు, శ్రీనివాసాచార్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బలిజిపేట, వెంగాపురం, తుమరాడ, పలగరతో పాటు వివిధ గ్రామాల భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమంలో శ్రీవారి సేవకులు సుబ్రమణ్యం బృందం, భక్తులకు సేవలందించారు.


వేంకటేశ్వర ఆలయంలో దీపపాశురం పూజల్లో పాల్గొన్న భక్తులు

పలగరలో జన్మభూమి బహిష్కరణ

నిరసనలు, బహిష్కరణలు, ఆగ్రహావేశాల మధ్య గ్రామ సభలు


నారాయణపురంలో ప్రజా ప్రతినిధులను నిలదీస్తున్న గ్రామస్తులు

పలగర (బలిజిపేట) జనవరి 3 : పలగర పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన జన్మభూమి గ్రామసభను ప్రజలు వ్యతిరేకించడంతో అర్థాంతరంగా నిలిపివేశారు. తహసీల్దార్ బీవీ లక్ష్మి నేతృత్వంలో చేరుకున్న అధికార బృందం ప్రార్థన కార్యక్రమం పూర్తి చేసుకుని ప్రతిజ్ఞ తరువాత సమస్యలు ప్రస్తావిస్తున్న తరుణంలో సీపీఎం నాయకులు వంజరాపు సత్యం నాయుడు అధికారులను నిలదీశారు. గత నాలుగు విడతల్లో ప్రజా సమస్యలు పరిష్కారం కాలేదని, ఈ సదస్సులో పరిష్కారమయ్యే పరిస్థితి లేనందున సభ నిర్వహించడం ఎందుకని ప్రశ్నించారు. రేషన్‌కార్డులు, పింఛన్‌లు, ప్రభుత్వ రుణాలు కొంత మంది తెలుగుదేశం దళారులు అమ్ముకుని అర్హులకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. అనంతరం సభను ప్రజలు భహిష్కరించడంతో అధికారులు వెనుతిరిగారు.

● **నారాయణపురంలో:** నారాయణపురంలో నిర్వహించిన జన్మభూమిలో గ్రామస్థులు


బలిజిపేటలో అధికారులను ప్రశ్నిస్తున్న అలజంగి జోగారావు

ప్రజా ప్రతినిదులు, అధికారులను నిలదీశారు. ఎంపీపీ పాఠశాలలో ప్రహరీ కూల్చివేశారని తిరిగి నిర్మించకపోవడంతో పాఠశాల పరిసరాలు పాడైపోతున్నాయని విద్యా కమిటీ చైర్మన్ కోట్ల మాధవనాయుడు అధికారుల దృష్టికి తెచ్చారు. జడ్పీటీసీ సభ్యురాలు మండల రాధ దృష్ఠికి తీసుకువెళ్లిన పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వంతెన కోసం ఎన్ని విన్నపాలు చేసిన పనులు మాత్రం లేవని ఆరోపించారు. రుణమాఫీ పేరుతో రైతులను మోసం చేస్తున్నారని గేదెల జగ్గారావు అధికారుల దృష్టికి తెచ్చారు. పింఛన్లు, గృహాలు స్థానిక టీడీపీ నేతలు అమ్ముకుని పేదల కడుపుకొడుతున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో ఎంపీపీ పెంకి పార్వతి, జడ్పీటీసీ మండల రాధ, తహసీల్దార్ బీవీ లక్ష్మి, అధికారులు పాల్గొన్నారు.

ప్రత్యేకాధికారి లేకుండా జన్మభూమా?

ప్రత్యేకాధికారి లేకుండా జన్మభూమి నిర్వహించడం విడ్డూరంగా ఉందని వైసీపీ నాయకుడు అలజంగి జోగారావు ప్రశ్నించారు. బలిజిపేటలో బుధవారం నిర్వహించిన జన్మభూమి గ్రామసభలో ఆయన ధ్వజమెత్తారు. ప్రతి మండలానికి 100 రేషన్ కార్డులు, 100 పింఛన్లు మాత్రమే మంజూరు చేసే విధంగా నోడల్ అధికారులకు అప్పగించారని నోడల్ అధికారి లేని కారణంగా పనులు కావడంలేదని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీతో పాటు ఎంపీడీవో ఎస్తేర్‌రాణి, సర్పంచ్ వెలిది తాయారమ్మ, టీడీపీ అధ్యక్షుడు సత్యనారాయణరాజు, అధికారులు పాల్గొన్నారు.

సదస్సుల్లో ప్రజల ఆగ్రహం

చిలకపల్లిలో: ఏడాదిగా ప్రజా సమస్యలు పరిష్కారం కాకపోతే జన్మభూమి గ్రామసదస్సులు ఎందుకని ప్రజలు అధికా రులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం చిలకలపల్లిలో సర్పంచ్ విశాలాక్షి అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. గత సంవత్సర కాలంగా రేషన్ సరుకులు రావడం లేదని రెవెన్యూ కార్యాలయంలో ఫిర్యాదు చేశామని, గత ఏడాది జన్మభూమిలో చెప్పామని పరిష్కారం కాలేదని గ్రామస్థులు విరుచుకు పడ్డారు. రేషన్ అందడం లేదని ప్రజా ప్రతినిధులకు చెప్పినా ప్రయోజనం లేదని ధ్వజమెత్తారు. ఏ సమస్యలూ పరిష్కారం కానప్పుడు గ్రామసభలకు హాజరు కావడం ఎందుకని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ప్రచారానికే తప్ప ఈ జన్మభూములతో ప్రయోజనం ఏమాత్రం లేదని ఆరోపించారు. గ్రామంలో ఉపాధిహామీ పనులు చేసి నెలలు గడుస్తున్నా నేటికి డబ్బులు అందడం లేదని అధికారుల దృష్టికి తెచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీవో కె.ఎస్తేర్‌రాణి, ఎంపీటీసీ తిరుపతి లక్ష్మి, అధికారులు పాల్గొన్నారు.


కృష్ణరాయపురంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

కొత్త రేషన్ కార్డులు మంజూరు

కృష్ణరాయపురం(సీతానగరం): జిల్లాకు 2016 కొత్త రేషన్ కార్డులు మంజూరయ్యాయని ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు తెలిపారు. బుధవారం కృష్ణరాయపురం జన్నభూమి సభలో ఆయన మాట్లాడుతూ మండలానికి కొత్తగా కేవలం 86 రేషన్ కార్డులు మాత్రమే మంజూరు అయాయి. అలాగే పార్వతీపురం నియోజక వర్గానికి రెండు వేలు పింఛన్లు మంజూరయాయన్నారు. కృష్ణరాయపురంలో పంచాయతీ భవన నిర్మాణం, అంగన్‌వాడీ భవనం మంజూరుకు కృషిచేయనున్నట్టు చెప్పారు.

తాగునీటిపై రసాభస

బూర్జలో జన్నభూమి సభలో తాగునీటి సమస్యపై ప్రజలు అధికారులను నిలదీశారు. గ్రామంలో ఏర్పాటు చేసిన రక్షిత ఒవర్ హెడ్ ట్యాంకు శిథిలావస్థకు చేరుకొని ఏళ్లు గడుస్తున్నా పట్టించుకోవడంలేదని అధికారులపై విరుచుకుపడ్డారు. మురుగు కాలువలో ఏర్పాటు చేసిన పైపులైను ద్వారా వస్తున్న నీటిని వినియోగించడంతో రోగాల భారీన పడుతున్నామని ఆరోపించారు. అలాగే సూరంపేటలో పాఠశాల భవనం ఏర్పాటుచేయాలని, కొత్తగా పింఛన్లు మంజూరుచేయాలని దరఖాస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అప్పలరాజు. ఎంపీడీవో పార్వతీశం, వ్యవసాయాధికారి ఎం. ఉమామహేశ్వర నాయుడు, పెదంకలాం వైద్యాధికారి ఏబీ మల్లికార్జునరావు, ఏపీఎం, ఏపీవో, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.


బూర్జలో తాగునీరు, పింఛన్లపై అధికారులను నిలదీస్తున్న ప్రజలు

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

కొమరాడ, జనవరి 3 : గ్రామాల్లో అర్హత ఉన్న వారికి పథకాలు అమలు చేస్తున్నట్టు తహసీల్దార్ రాజకుమారి అన్నారు. బుధవారం దుగ్గి, కళ్లికోట గ్రామాల్లో జన్మభూమి నిర్వహించారు. ఈ సందర్భంగా కొంత మదికి రేషన్ కార్డులను ఆమె అందించారు. వివిధ శాఖల పనితీరుపై నివేదిక చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో మండలస్థాయి అధికారులు విజయభారతి, ఇ.వెంకటకిశోర్, జె.నారాయణస్వామి, చంద్రమౌళి పాల్గొన్నారు. ఇదిలాఉండగా కుమ్మరిగుంట, రాజ్యలక్ష్మీపపురం గ్రామాల్లో గ్రామసభలకు ఎంపీడీవో రామారావు, హెచ్‌డీటీ ఆవాల సూర్యనారాయణ, ఏపీవో బాలకృష్ణ, టీడీపీ నాయకులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.


రుణమాఫీ పత్రాలు అందిస్తున్న దృశ్యం

వంగరలో వినతుల వెల్లువ

వంగర (గుమ్మలక్ష్మీపురం), జనవరి 3 : జన్మభూమి రెండవ రోజు కార్యక్రమం వంగర, రెల్ల, డుమ్మంగి పంచాయతీల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున వినతులు వచ్చాయి. ఎంపీడీవో ఉమామహేశ్వరి ఆధ్వర్యంలో వంగరలో గ్రామసభ నిర్వహించారు. పెన్షన్లు, రేషన్‌కార్డులు, ఇళ్ల కోసం వినతులు వెల్లువెత్తాయి. బోయ, వాల్మీకి జాతులను గిరిజన తెగల జాబితాలో చేర్చవద్దని డుమ్మంగి గ్రామసభలో గిరిజన యువత విజ్ఞప్తి చేశారు.

సంక్షిప్తం


పూర్తయిన రహదారి

పూర్తికావచ్చిన రహదారి నిర్మాణం

గుమ్మలక్ష్మీపురం, జనవరి 3 : భద్రగిరి నుంచి గుమ్మలక్ష్మీపురం రహదారి పూర్తి కానుంది. ఈ రహదారికి కలెక్టర్ వివేక్‌యాదవ్ రూ. 20 లక్షలు, ఐటీడీఏ పీవో డాక్టర్ లక్ష్మీశ రూ. 10 లక్షలు మంజూరు చేశారు. ఈ పనులు గుమ్మలక్ష్మీపురం, ఎల్విన్‌పేట సర్పంచ్‌లు బొత్తాడ శంకరరావు, మండంగి రమణ, వీటీడీఏల ఆధ్వర్యంలో చేస్తున్నారు. మరో రెండు రోజుల్లో రహదారి నిర్మాణం పూర్తవుతుందని గిరిజన సంక్షేమశాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ టి.మోహనరావు తెలిపారు.


ధర్మవరం పాఠశాలలో చెస్ ఆడుతున్న విద్యార్థులు

ఉత్సాహంగా గ్రామీణ ఆటల పోటీలు

శృంగవరపుకోట రూరల్, జనవరి 3 : ధర్మవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఐదో విడత జన్మ భూమి కార్యక్రమంలో భాగంగా వివిధ క్రీడా పోటీలను బుధవారం నిర్వహిం చారు. పాఠశాల పీఈటీ పొట్నూరు శ్రీ రాములు ఆధ్వర్యంలో చెస్, తొక్కుడు బిళ్ల వంటి గ్రామీణ ఆటలను విద్యార్థు తో ఆడించారు. గెలుపొందిన విద్యార్థు లను సర్పంచ్ గొర్లె దేముడు, మండల విద్యాశాఖాధికారి అప్పారావు, హెచ్‌ఎం లక్ష్మి అభినందించారు. ఈ పోటీలు సందర్భంగా పాఠశాలలో క్రీడాసందడి నెలకొనడంతో పాటు తొక్కుడుబిళ్ల ఆటను గ్రామీణులు ఆసక్తిగా తిలకించారు.

7న 5కే రన్

లక్కవరపుకోట, జనవరి 3: జన్మభూమి మా ఊరులో భాగంగా 7న 5కే రన్ నిర్వహిస్తామని ఎంఈవో సీహెచ్ కూర్మారావు తెలిపారు. ఆసక్తి గల యువతీ, యువకులు ఈ 8498864605, 8297102640 నెంబర్లకు సం ప్రదించాలని సూచించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ఉంటాయన్నారు. అభ్యర్థులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు.

చందా కొరకు సంప్రదించవలిసిన ఫోన్ నెంబర్లు
9490949067(పార్వతీపురం)
ఆంధ్రజ్యోతి
ప్రకటనలు కొరకు సంప్రదించవలిసిన ఫోన్ నెంబర్లు
పార్వతీపురం : 8332979077

సంక్షిప్తం


వివిధ వేషధారణల్లో చిన్నారులు

ఆకట్టుకున్న వేషధారణలు

సాలూరు, జనవరి 3: సాలూరులోని 4, 5 వార్డుల పరిధిలోని అంగన్‌వాడీ ప్రీ స్కూల్ చిన్నారులు బుధవారం జన్మభూమి కార్యక్రమంలో పలు వేషధారణలు వేసి నేతలు, అధికారులను ఎంతగానో ఆకట్టుకున్నారు. ఆంగ్ల మాధ్యమంతో పాటు పిల్లలకు పౌష్టికాహారం అందిస్తున్నామని, పిల్లలను ప్రీస్కూల్‌కు పంపించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ గొర్లె విజయకుమారి కోరారు. అనంతరం గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ అధికారులు,అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.


గోడపత్రిక ఆవిష్కరిస్తున్న సీపీఎం నేతలు

9న సీపీఎం జిల్లా మహాసభలు

కొత్తవలస, జనవరి3: సీపీఎం జిల్లా మహాసభలను పార్వతీపురంలో ఈనెల 9న నిర్వహిస్తామని జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు గాడి అప్పారావు, సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు డేగల అప్పలరాజు తెలిపారు. ఇందుకు సంబంధించి గోడపత్రికను బుధవారం వారు కొత్తవలసలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశాఖ రైల్వేజోన్‌తో పాటు ఎన్నో ప్రజా సమస్యలపై పోరాటం సాగిస్తున్నామన్నారు. ఈ మహాసభలకు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సీహెచ్ నర్సింగరావు, ఎం.కృష్ణమూర్తి, ఎంవీఎస్ శర్మ హాజరవుతారని తెలిపారు. జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్య నారాయణ అధ్యక్షత వహిస్తారని తెలిపారు.


బహుమతి అందుకుంటున్న విద్యార్థిని

ఏయూ స్థాయి పోటీల్లో వివేకానంద విద్యార్థుల ప్రతిభ

శృంగవరపుకోట, జనవరి 3: యువ జనోత్సవాల సందర్భంగా ఈనెల 2న విశాఖలో నిర్వహించిన ఏయూ స్థాయి ముగ్గుల పోటీల్లో ఎస్.కోట వివేకానంద విద్యార్థులు పి.సత్య (ద్వితీయ), పాటల పోటీలో ఎ.శ్రావణి (ద్వితీయ) స్థానంలో నిలిచారు. ప్రతిభ కనబరిన విద్యార్థులను కరస్పాండెంట్ సీహెచ్ఆర్‌కే ప్రసాద్, ప్రిన్సిపాల్ ఎం.భాస్కరరావు, ఎన్.ఎస్.ఎస్ పీవో గేదెల సత్తిబాబు అభినందించారు.


సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సుజయ్‌కృష్ణరంగారావు, హాజరైన ప్రజలు

గ్రామాల అభివృద్ధే ధ్యేయం

▸▸ మంత్రి సుజయ్‌కృష్ణ రంగారావు

గరివిడి, జనవరి 3: గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి సుజయ్‌కృష్ణ రంగారావు అన్నారు. కాపుశంభాం గ్రామంలో జన్మభూమి -మా ఊరు కార్యక్రమం ఎంపీడీవో అన్నపూర్ణాదేవి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతి వీధికీ సీసీ రోడ్లు, కాలువలు నిర్మించామన్నారు. పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు, పింఛన్లు, ఇళ్లు మంజూరు చేస్తున్నామన్నారు. ప్రభుత్వం ప్రజల ఆరోగ్యంపై దృష్టి సారించిందన్నారు. ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలకు కావాల్సిన సౌకర్యాలన్నీ ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. చీపురుపల్లిలోని కళాశాల మరమ్మతులకు నిధులు మంజూరు చేయిస్తానని, ఎం.దుగ్గివలస ఎస్సీ కాలనీకి బోరు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే కిమిడి మృణాళిని మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నీతివంతమైన పాలనను అందిస్తున్నారన్నారు. అంతకుముందు గ్రామంలో రూ.30 లక్షలతో నిర్మించిన రక్షిత మంచినీటి పథకాన్ని మంత్రి ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గద్దే బాబూరావు, జడ్పీ వైస్ చైర్మన్ బలగం కృష్ణమూర్తి, ఎంపీపీ పైల సింహాచలం తదితరులు పాల్గొన్నారు.


దివ్యాంగుడికి చికిత్స అందిస్తున్న వైద్యుడు జగన్‌మోహన్

జన్మభూమి సభ వద్ద మూర్ఛిల్లిన దివ్యాంగుడు

▸▸ సకాలంలో స్పందించిన వైద్యుడు

శృంగవరపుకోట రూరల్ : జన్మభూమి-మాఊరు కార్యక్రమం ఓ దివ్యాంగుడు ప్రాణాలను కాపాడింది. బుధవారం సీతారాంపురంలో నిర్వహించిన జన్మభూమి సభకు లక్ష్మణ అనే దివ్యాంగుడు హాజరయ్యాడు. సభ జరుగుతున్న సమయంలో ఆయనకు మూర్ఛ వ్యాధి తిరగబెట్టింది. ఒక్కసారిగా కిందపడి నోటి నుంచి నురగలు కక్కుతుండడంతో అందరూ నివ్వెరపోయారు. అయితే ఈ సభాస్థలి వద్ద ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో ఉన్న ఆయుష్ వైద్యుడు జగన్‌మోహన్ వెంటనే చికిత్స అందించారు. దీంతో ఆయన కోలుకున్నాడు. అనంతరం దివ్యాంగుడు తండ్రికి ఆయనను ఎస్.కోట సీహెచ్‌సీకి తీసుకెళ్లాలని సూచించారు.

సంఘాలుగా ఏర్పడితే రైతులకు రాయితీ రుణాలు

శృంగవరపుకోట రూరల్, జనవరి 3 : రైతులు తమ ఉత్పత్తులను దూర ప్రాంతాలకు వెళ్లి అమ్ముకునేందుకు రాయితీపై ఉద్యాన శాఖ వాహనాలను అందిస్తుందని ఆ శాఖ ఏడీ లక్ష్మి తెలిపారు. బుధవారం ఆమె విలేఖరులతో మాట్లాడారు. 10మంది రైతులు సంఘంగా ఏర్పడి తమ వద్ద రిజిస్ట్రేషన్ చేయించుకోవాల న్నారు. ఆ రైతులు తమ పంట ఉత్పత్తులను అమ్ముకోవడానికి టాటా ఏసీ, లగేజీ ఆటోలు, బొలీరో వాహనాలపై రూ.2 లక్షలు, లారీలపై రూ.15 లక్షల వరకు రాయితీ ఇస్తామని చెప్పారు. మెంటాడ మండలంలో ఇప్పటికే ఒక వాహనం రాయితీపై అందించామన్నారు. ఉద్యాన పంటలు వేసే ఎస్సీ, ఎస్టీ, బీసీ రైతులకు 75శాతం వరకు రాయితీపై యంత్రాలు, పనిముట్లు అంది స్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ డ్రిప్ ఇరిగేషన్‌పై దృష్టి సారిస్తే చక్కటి ఫలితాలు పొందవచ్చని సూచించారు. ఆమె వెంట ఉద్యా న శాఖ అధికారి దీప్తి తదితరులు ఉన్నారు.


విలేఖరులతో మాట్లాడుతున్న ఏడీ లక్ష్మి

భూసేకరణలో రైతులకు న్యాయం చేయాలి

శృంగవరపుకోట, జనవరి 3: పారాదీప్-హైదరాబాద్ పెట్రో మినరల్ పైపు లైను నిర్మాణంలో భూములు కోల్పోనున్న రైతులకు 2013 భూ సేకరణ చట్ట ప్రకారం పరిహారం అందించాలని ప్రముఖ న్యాయవాది, వైసీపీ నేత అల్లు కేశవ వెంకట జోగినాయుడు డిమాండ్ చేశారు. బుధవారం ఆయన ఎస్.కోటలోని తన కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడారు. ఈ పైపు లైను కోసం జిల్లాలోని 80 గ్రామాల రైతుల భూములు తీసుకోనున్నారన్నారు. అయితే 1962 భూసేకరణ చట్టప్రకారం రైతులకు తక్కువ పరిహారం ఇచ్చేందుకు చూడడం దారుణమన్నారు. భోగాపురం ఎయిర్‌పోర్టు తరహాలో పరిహారం ఇప్పించేందుకు ఇప్పటికే సంబంధిత మంత్రి దృష్టికి తీసుకెళ్లానన్నారు. పార్లమెంటులో ప్రస్తావించేందుకు ఎంపీ విజయసాయిరెడ్డితో చర్చించానన్నారు. రైతుల భూమికి నెల లేదా ఏడాది లెక్కన అద్దె చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట సత్యనారాయణ, మోపాడ కుమార్, మోపాడ గౌరినాయుడు, ఎస్.అప్పారావు, నిరుజోగి శ్రీను తదితరులు ఉన్నారు.


మాట్లాడుతున్న జోగినాయుడు

ఉత్తమ సేవలకు పురస్కారం

▸▸ అవార్డులు అందుకున్న ఉపాధ్యాయినులు

కొత్తవలస, జనవరి 3: కొత్తవలస పంచాయతీ ఎర్రవానిపాలెం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి.రమాదేవికి రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందించారు. ఆమెను బుధవారం విశాఖపట్టణంలో జరిగిన కార్యక్రమంలో విద్యా శాఖా మంత్రి గంటా శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులనాయుడు ఘనంగా సన్మానించి, అవార్డు అందజేశారు. రూ.10 వేలు, గోల్డ్ మెడల్, ట్యాబ్, ప్రశంసాపత్రాన్ని అందించారు. తమ యూనియన్‌కు చెందిన రమాదేవి రాష్ట్ర స్థాయి ఉత్తమ అవార్డు పొందడంపై పీఆర్టీయు ప్రతినిధి సీహెచ్ ఈశ్వర అప్పారావు, ఇతర నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

చీపురుపల్లి : కస్తూర్భాగాంధీ బాలికల విద్యాలయాల ఉత్తమ ప్రత్యేక అధికారిగా ఇజ్జురోతు ధనలక్ష్మి ఎంపికైంది. సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా విశాఖపట్నంలోని ఆంధ్రా యూనివర్సిటి ప్రాంగణంలో జరిగిన వేడుకల్లో ఆమెకు అవార్డుని అందజేవారు. విద్యాశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు ధనలక్ష్మికి అవార్డు అందించారు. ఈ సందర్భంగా ధనలక్ష్మిని పలువురు అభినందించారు. అవార్డు లభించడం ఆనందంగా ఉందని, బాధ్యత మరింత పెంచిందని ధనలక్ష్మి అన్నారు.

నెల్లిమర్ల : కొండవెలగాడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని పి.విక్టోరియారాణికి సావిత్రిబాయి పూలే రాష్ట్రస్థాయి అవార్డు లభించింది. విశాఖపట్నం ఆంధ్రా యూనివర్సిటీలో బుధవారం జరిగిన కార్యక్రమంలో విద్యా శాఖా మంత్రి గంటా శ్రీనివాసరావు విక్టోరియా రాణిని సత్కరించి, అవార్డు, ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ అవార్డు తనకు సంతృప్తినివ్వడంతో పాటు బాధ్యతను పెంచిందన్నారు. పాఠశాల అభివృద్ధితో పాటు విద్యాప్రమాణాల మెరుగుకు కృషి చేస్తానని అన్నారు. తనకు సహకరించిన వారందరికీ ఆమె కృతజ్ఞతలు తెలిపారు. విక్టోరియారాణిని పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.


మంత్రి గంటా నుంచి అవార్డు అందుకుంటున్న చీపురుపల్లి కేజీబీవీ ప్రత్యేకాధికారిణి ధనలక్ష్మి, ఎర్రవానిపాలెం, కొండవెలగాడ ప్రధానోపాధ్యాయినులు రమాదేవి, విక్టోరియారాణి

సంక్షిప్తం

హత్యలో కేసు నిందితుడు అరెస్టు



గుర్ల జనవరి 3: మండలంలోని ఫకీరుకిత్తలి గ్రామంలో జరిగిన హత్య కేసుకు సంబంధించి ముద్దాయి సబుకు శ్రీనును అరెస్తు చేసినట్లు సీఐ లక్ష్మణరావు ఎస్‌ఐ ఎస్ రవి అన్నారు. రెండు రోజుల కిందట జరిగిన తగాదాలో తప్పతాగి బీభత్సం చేస్తున్న రామారావును అడ్డుకునే ప్రయత్నించాడు. ఈ క్రమంలో జరిగిన తోపులాటలో రామారావు రోడ్డుపై పడి గాయపడి మృతి చెందిన విషయం తెలిసిందే. నిందితుడిని చీపురుపల్లి కోర్టుకు తరలించారు.

డీలర్‌పై 6ఏ కేసు



మాట్లాడుతున్న సీఐ శ్రీనివాసరావు

మరుపలి (గజపతినగరం రూరల్) జనవరి 3: మండలంలోని మరుపల్లి గ్రామంలోని రేషన్ డిపో-2పై బుధవారం విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించారు. రేషన్ సరుకులు తరుగురావంతో డీలరు రెడ్డి చంద్ర శేఖర్ పై 6ఏ కేసు నమోదు చేసినట్లు విజిలెన్స్ సీఐ ఆర్. శ్రీనివాసరావు తెలిపారు. సరుకులను గ్రామంలోని డిపో-1 రెడ్డి సన్యాసినాయుడుకుఅప్పగించినట్లు తెలిపారు. ఈదాడుల్లో విజిలెన్స్ హెచ్‌సీ ఈశ్వర రావు, ధర్మారావు, సీఎస్‌డీటీ టి, శ్రీనివాస మూర్తి, వీఆర్వోలు మురళీ పాల్గొన్నారు.

తప్పిన ముప్పు



మంటలార్పుతున్న దృశ్యం

సాలూరు: పట్టణంలోని దండిగాం రోడ్డులో బుధవారం ఉదయం త్రుటిలో అగ్ని ప్రమాదం తప్పింది. బంగారమ్మపేట నుంచి పట్టణంలోకి నాటుబళ్లపై రైతులు వరి ఎండుగడ్డి తీసుకువస్తున్నారు. ఇంతలో బండిపై గడ్డికుప్పకు నిప్పంటుకుని తగులబడింది. రైతులు వెంటనే పశువులను బండి నుంచి విప్పారు. స్థానిక నివాస గృహాల వారి సాయంతో మంటలార్పారు. మరింత మంటలు వ్యాపిస్తే పైన ఉన్న విద్యుత్ వైర్లు, చుట్టుపక్కల ఉన్న పూరిపాకలు కాలిపోయేవి. ఆకతాయిలు సిగరెట్, లేదా బీడీని పడేయడంతో ప్రమాదంజరిగి ఉంటుందని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

లొగిశలో గ్రామ సభ రసాభాస

- **పింఛన్ల మంజూరుపై ఆగ్రహం**
- **జిన్నాంలో బయపడిన టీడీపీలో విభేదాలు**
- **మరుపల్లిలో అర్ధాంతరంగా ముగిసిన సభ**



లోగిశలో ఆందోళన వ్యక్తం చేస్తున్న పింఛనుదారులు

గజపతినగరం రూరల్ జనవరి 3: మండలంలో బుధవారం లోగిశ జన్మభూమి గ్రామ రసాభాసగా ముగిసింది. తమకు పింఛన్లు మంజూరు కాలేదంటూ పలువురు ఆగ్రహం వ్యక్తంచేశారు. దీనిపై హామీఇచ్చే వరకు సభ నిర్వహించవద్దన్నారు. అలాగే, జడ్పీటీసీ స్వగ్రామమైన ఈ ఈ సభకు ఆయన హాజరుకాక పోవడంపై ప్రశ్నించారు. ఆయనవచ్చి సమాధానమియ్యాలని కోరారు. దీంతో అధికారులు అర్హులందరికీ పింఛన్లు మంజూరుచేస్తామని హామీతో వివాదం సద్దుమనిగింది. జిన్నాంలో సీఎం సందేశం అనంతరం ప్రతిజ్ఞచేసి సభను ప్రారంభించారు. గ్రామ సభకు మాజీమంత్రి పడాలఅరుణ హజరై అధికారుల పక్కన కూర్చున్నారు. దీంతో వెంటనే ఎంపీపీ గంట్యాడ శ్రీదేవి, టీడీపీ జిల్లా నేత రావిశ్రీధర్, సీహెచ్‌సీ చైర్మన్ ఎం. వెంకటరమణ సభనుంచి వెనుదిరిగి నేరుగా ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లి పోయారు.

ఇళ్లు, ట్రాక్టర్లు ఉన్నవారికే ఇచ్చారు

సాలూరు రూరల్ జనవరి 3: మండంలోని మరుపల్లిలో ఇళ్లు, రైతురథం ట్రాక్టర్లు అనర్హులకు మంజూరు చేశారంటూ వైసీపీ నేత కాగాన పోలినాయుడుతో పాటు పలువురు అధికారులను ప్రశ్నించారు. బుధవారం సర్పంచ్ జన్ని సీతారాం అధ్యక్షతన గ్రామ సభ జరిగింది. వ్యవసాయశాఖపై వైసీపీ నేత పోలినాయుడు ప్రశ్నల వర్షం కురిపించారు. ట్రాక్టర్లను ఉన్నవారికే ఇచ్చారన్నారు. పంచాయతీలో 30 ఇళ్లు ఇచ్చామంటున్న ఉన్న వారికే మంజూరు చేశారని ఆరోపించారు. జన్మభూమి కమిటీ నిర్ణయం మేరకు ఇళ్లు మం జూరు చేశామని హౌసింగ్ ఏఈ వివరణ నిచ్చారు.

పింఛన్ కోసం ఆరేళ్లుగా..

వేపాడ జనవరి 3: కాలు పోగొట్టుకొని జీవనాధారం కోల్పోయిన తనకు పింఛన్ మంజూరు చేసి ఆదుకోవాలని అరిగిపాలెంనకు చెందిన ఉత్తుపులుసు రామునాయుడు మొర పెట్టు కున్నారు. గ్రామంలో తహసీల్దార్ డి.పెంటయ్య ఆధ్వర్యంలో గ్రామ సభ జరిగింది. రామునాయుడు 2011లో జరిగిన ప్రమాదంలో కుడికాలు పోగొట్టుకున్నాడు. అప్పటి నుంచి పింఛన్ కోసం దరఖాస్తు చేసుకున్నా ఫలితం లేకుండా పోయిందని వా పోయాడు. ఈసారైనా మంజూరు చేసి తన కుటుంబాన్నిఆదుకోవాలన్నారు. స్పందించిన తహసీల్దార్ పెంటయ్య పింఛన్ మంజూరు కు హామీ ఇచ్చారు.



దివ్యాంగుడు రామునాయుడు

వివాహిత ఆత్మహత్య

లక్కవరపుకోట, జనవరి 3: మండలంలోని గొల్జాంలో పిన్నింటి పార్వతి(24) పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్‌ఐ ఎం. శ్రీనివాస్ తెలిపారు. గ్రామానికి చెం దిన పిన్నింటి చిన్నంనాయుడుతో 2014లో పార్వతికి వివాహమైంది. కొద్దిరోజులుగా తీవ్ర కడుపునొప్పితో బాధపడుతోందన్నారు. దీంతో బుధవారం తన కళ్లంలో పురుగు మందు తాగింది. వైద్యం నిమిత్తం విశాఖ కేజీహెచ్‌కు తరలించగా అక్కడ ఆమె మృతి చెందింది.



ఆవు పౌష్టికాహారం.. అందుకే తింటున్నారు

- **ప్రజా గాయకుడు, కవి జయరాజ్**



మాట్లాడుతున్న జయరాజ్

శృంగవరపుకోట జనవరి 3: ఆవు పవిత్రమేనది, పోషక విలువలు ఉండబట్టే దాని మాంసాన్ని తింటున్నారని ప్రజా గాయకుడు, కవి జయరాజ్ అన్నారు. బుధవారం మండలంలోని ఆతవ గ్రామంలో సావిత్రిభాయి పూలే జయంతిలో పాల్గొనడానికి ఆయన వచ్చారు. ఈ సందర్భంగా ఆయన శృంగవరపుకోటలో విలేకర్లతో మాట్లాడారు. కులాలు, మతాలు, చివరికి ఆహారం పేరిట కూడా సమాజాన్ని వేరుచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ పార్టీ పుస్తకం చూసినా ఇదే విధానం కనిపిస్తోందన్నారు. ప్రజా కవులు, గాయకులు దీన్ని కొంతవరకు మార్చినప్పటికీ,. ఇంకా మారాల్సింది ఉందన్నారు. తొలి మహిళ ఉపాధ్యాయినిగా ఖాతిగాంచిన సావిత్రి భాయి పూలేకు భారతీయ సమాజం ప్రాధాన్యత ఇవ్వకపోవడం దురదృష్టకరమన్నారు. అంటరానితనం హెచ్ఐవీ కంటే ప్రమాదకరమన్నారు. రెండు శాతం ఉన్న పండితులు చెప్పిన వాటిని నమ్ముతున్నారన్నారు. 127 పాఠశాలలను స్థాపించి బడుగు, బలహీన వర్గాల మహిళలకు అక్షరాలు తీర్చిదిద్దిన ఉపాధ్యాయురాలిగా కీర్తిని గడించిన సావిత్రిభాయి పూలే, సాంఘిక దురాచారాలను ఎదిరించి పోరాడిన జ్యోతిరావు పూలేపై పాఠ్యపుస్తకాల్లో చోటకల్పించకపోవడంఎస్సీ, ఎస్టీలను విస్మరించడమే అన్నారు. స్వాతంత్ర్యానికి ముందు కేవలం బ్రిటీష్ వారు మాత్రమే దోచుకున్నారని, ఇప్పుడు విదేశీయులందరూ దేశాన్ని గుల్లచేస్తున్నారన్నారు. బహుళజాతి కంపెనీలకు ప్రకృతి వనరులను దోచేస్తున్నారన్నారు. రాష్ట్ర డీలర్ల సంఘం అధ్యక్షుడు బుగత వెంకటేశ్వరరావు, ప్రజాగాయకుడు ఉదయ్ భాస్కర్, ఆదాల ప్రభాకర్, ఎన్.బాబూరావు ఏన్నారు.

కొట్లాట కేసులో ఐదుగురిపై కేసు



గాయపడిన భార్యాభర్తలు దాలిబాబు,లక్ష్మి

శృంగవరపుకోట రూరల్ జనవరి 3: మండలంలోని కిల్తంపాలెం పంచాయతీ రాయివానిపాలెం లో కొట్లాటకు పాల్పడిన ఐదుగురు గిరిజనులపై కేసునమోదుచేశారు. స్థానిక ఎస్ఐ అబ్దుల్‌మారూఫ్ అందించిన వివరాలివి.. పొలాలకు, బహిర్భూమికి వెళ్లే రహదారిలో కొంతమంది కంచెవేశారు. దీనిపై గ్రామానికి చెందిన దాలిబాబు, అతని భార్య లక్ష్మి ప్రశ్నించగా కంచె వేసిన వారు వారిపై దాడిచేశారు. దీంతో గాయాలైన వీరిని ఎస్.కోట సీహెచ్‌సీలో చేర్చారు. వీరి ఫిర్యాదుమేరకు గ్రామంలో విచారణ నిర్వహించి కాకి దేముడమ్మ, జగారావు,సూరమ్మ, అచ్చియమ్మ తదితరులపై పోలీసులు కేసులు నమోదుచేశారు.

శ్మశాన వాటికనూ వదలని ఇసుక అక్రమార్కులు



వేములాపల్లిలో శ్మశాన సమీపంలో తవ్వకాలు చేస్తున్న దృశ్యం

శృంగవరపుకోట రూరల్ జనవరి 3: వేములాపల్లిలో అధికారులు ఏర్పాటుచేసిన ఇసుకరీచ్‌కు ఆనుకొని ఉన్న తమ గ్రామ శ్మశాన స్థలంలో కొంతమంది పెద్దఎత్తున ఇసుకతవ్వకాలకు పాల్పడుతూ ఇబ్బందికి లోనుచేస్తున్నారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తంచేశారు. బుధవారం పలువురు మాట్లాడుతూ కొద్ది నెలల కిందట గ్రామానికి ప్రభుత్వం ఇసుకరీచ్ కేటాయించిందన్నారు. అయితే ఇదే రీచ్‌లో ఆనుకొని ఉన్న స్థలంలో తమ తాతతండ్రుల కాలం నుంచి శ్మశానంగా వినియోగిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం సూచించిన స్థలంలో ఇసుక నిల్వలు పూర్తికావడంతో ఇసుకతవ్వకందారుల దృష్టి శ్మశానంపై పడిందని ఆరోపించారు. ఇక్కడ పెద్దఎత్తున ఉన్న ఇసుక నిల్వలను తరలించుకుపోతున్నారన్నారు. సిద్దమవుతున్నారన్నారు. ఈ విషయంపై సర్పంచ్ లగుడు శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇసుకతవ్వకందారులకు ఎన్నిసార్లు చెప్పినా వినడం లేదన్నారు. తాము కాపలా ఉన్నంత వరకు మిన్నకుంటున్నారన్నారు. తర్వావ శ్మశానభాగంలో తవ్వుతున్నారని పేర్కొన్నారు.

ANDHRA JYOTHI AJ CLASSIFIEDS ఆంధ్రజ్యోతి

బంగారం కొనబడును

బ్యాంకులలో, ప్రైవేట్ సంస్థలలో కుదువపెట్టిన బంగారం విడిపించి కొనబడును (స్పాట్ పేమెంట్, నోచార్జెస్), Cont: 8790624566. AJC-446857

WANTED

10వ తరగతి చదివి సొంత మోటారు సైకిల్ కలిగిన 30 సం॥లలోపు యువకులు కాకినాడలో పనిచేయుటకు కావలెను. ఫోన్: 0884-2333001 AJD:419892

గోల్డ్ ఫైనాన్స్

■ గోల్డ్ నెటిక్- బంగారం కొనబడును, బ్యాంకులలో తాకట్టు సంస్థలలో ఉన్న బంగారం విడిపించి కొత్త బంగారం ధరకే కొనబడును. మరియు గిఫ్ట్ కూపన్ ద్వారా బహుమతులు పొందండి. 96427 96420, 96427 96421 AJO-433414

LOANS

★ అపరిమిత రుణాలు!!! ఆస్తి పై విద్యార్థులకు, రైతులకు, కొత్త వ్యాపారులకు, ప్రైవేట్ మరియు ప్రభుత్వ ఉద్యోగులకు 1 లక్ష నుండి 10 కోట్ల వరకు రుణం ఇవ్వబడును. ఏజెంట్లు అవసరం. గమనిక: CIBIL బ్యాంకు తిరస్కరించబడిన దరఖాస్తుదారులు దరఖాస్తు చేసుకోవచ్చు. Unlimited Finance. ఫోన్: 8054949494, 8054959595 AJH-510

ఆంధ్రజ్యోతి అచిరకాలంలో అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతికి చందాదారు లుగా చేరాలనుకుం టున్నారా! అయితే దిగువ పేర్కొన్న ఫోన్ నెంబర్లలో ఏ నెంబరు కైనా ఫోన్ చేసి చెపితే చాలు మా సిబ్బంది తక్షణం వచ్చి మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు. అంతేకాదు, పత్రిక పంపిణీలో మీరు ఏవ్వైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకో చంగా ఫోన్ చేసి చెప్ప వచ్చు. మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు.

ఫోన్ నెంబర్లు : ACM : 99854 11514
CO: 99854 00079
ACO : 99854 11533
Office : 08942 - 281995

పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు. **బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.** పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు. - మేనేజర్

క్లాసిఫైడ్స్ కొరకు సంప్రదించాల్సిన నెంబర్లు:
9985411522,
9985479944,
9985489266

- తాపాలా శాఖలో కొత్త పథకాలు
- ప్రతి ఇంటా సంపూర్ణ బీమా లక్ష్యం
- 'ఆంధ్రజ్యోతి'తో ఆ శాఖ పర్యవేక్షకుడు ప్రసాద్‌బాబు



జె.ప్రసాద్‌బాబు, సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టల్ సర్వీస్

సంక్షేమ బాట

సమాచారం చేరవేసేందుకు అంత్యంత వేగవంతమైన సాంకేతికత అందుబాటులోకి రావడంతో తపాలా శాఖ దాదాపు నిర్వీర్యమైపోయే దశకు చేరుకుంది. ఈ స్థితిలో తిరిగి ఆ శాఖను జనం బాట పట్టించేందుకు వీలుగా కొత్త పథకాలను అందుబాటులోకి తీసుకువచ్చింది. ప్రతి వ్యక్తికీ బీమా అవసరాన్ని చాటిచెప్పి తపాలాశాఖ ద్వారా బీమా కల్పిస్తోంది. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు బాధ్యతను తీసుకుని పునర్వైభవం దిశగా పయనిస్తోంది.

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

చినమేరంగి (జియ్యమ్మవలస)

కేంద్ర ప్రభుత్వం తపాలాశాఖ ద్వారా పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలుచేస్తోంది. వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకుంటే మేలంటున్నారు తపాలశాఖ సూపరింటెండెంట్ జె.ప్రసాద్ బాబు. ఆయనను కలిసిన 'ఆంధ్రజ్యోతి' కి తపాలా సంక్షేమ పథకాలపై వివరించారు.

ప్ర: ప్రస్తుతం తపాలాశాఖ ద్వారా ప్రవేశపెట్టిన నూతన పథకాలేంటి?

జ: కేంద్ర సమాచార ప్రసారశాఖల మంత్రి మనోజ్‌శర్మ తపాలా ద్వారా ప్రజలకు మేలైన సేవలందించడానికి శ్రీకారం చుట్టారు. అందులో ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, సుకన్యా సమృద్ధి యోజన, ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా యోజన ముఖ్యమైనవి.

ప్ర: ఒక్కో పథకంపై సంక్షిప్తంగా వివరించగలరా?

జ: ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన

ఈ పథకానికి 18 నుంచి 70 సంవత్సరాల వయసు గలవారు అర్హులు. సంవత్సరానికి రూ. 12 ప్రీమియం చెల్లిస్తే చాలు. ప్రమాదవశాత్తు మరణిస్తే రూ. 2 లక్షలు, ప్రమాదంలో శాశ్వత అంగవైకల్యం ప్రాప్తిస్తే రూ. లక్ష ప్రభుత్వం అందిస్తుంది.

● ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా యోజన

ఈ పథకానికి 18 నుంచి 50 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన వారు అర్హులు. ఏడాదికి రూ. 330 చెల్లిస్తే ఎటువంటి మర ణానికైనా రూ. 2 లక్షలు, అంగవైకల్యం కలిగితే లక్ష రూపాయలు ప్రభుత్వం చెల్లిస్తుంది.

● అటల్ పెన్షన్ యోజన

ఈ పథకం 18 నుంచి 40 ఏళ్ల వయసు వారికి కేటాయించారు. ఇది అసంఘటిత కార్మికులకు కేటాయించారు. అంటే పెన్షన్ పొం దని వారెవరైనా నమోదు చేసుకోవచ్చు. వీరు నెలకు రూ. 41 చెల్లి స్తే 60 ఏళ్ల తరువాత నెలకు రూ. వెయ్యి పెన్షన్ ప్రభుత్వం చెల్లిస్తుంది. పెన్షన్‌దారుడు మరణిస్తే అతడు లేదా ఆమె నామినీకి పెన్షన్ ఇస్తారు. వీరిద్దరూ మరణిస్తే వారి ఖాతాలో ఎంత ఫండ్ ఉంటే అంత వారి వారసునికి ప్రభుత్వం చెల్లిస్తుంది.

● **సుకన్య సమృద్ధి యోజన:** ఈ పథకం 0-10 ఏళ్ల వయసు కలిగిన ఆడ పిల్లలకు కేటాయించారు. ఒక ఇంట్లో ఇద్దరు ఆడ పిల్లలకు మాత్రమే. సంవత్సరానికి వెయ్యి రూపాయల చొప్పున 14 సంవత్సరాలుప్రీమియం చెల్లించాలి. గరిష్టంగా రూ.లక్ష చెల్లిం చుకోవచ్చు. ఆ తరువాత ఏడేళ్ల లాకప్ పీరియడ్ ఉంటుంది. ప్రతి ఆరు నెలలకు కాంపౌండ్ ఇంట్రస్ట్ లెక్క కట్టి మొత్తం చెల్లిస్తారు. ఉన్నత చదువులు చదివితే కట్టిన డబ్బులో సగం చెల్లిస్తారు.

ప్ర: మరేవైనా ముఖ్యమైన బీమా పథకాలున్నాయా?

జ: రికరింగ్ డిపాజిట్, మైస్టాంప్, ఇండియన్ పోస్టల్ పేమెంట్ బ్యాంక్, ట్రాక్ అండ్ ట్రేస్ సిస్టమ్, రూరల్ ఇన్ఫర్మేషన్ కమ్యూనికేషన్ టెక్నాలజీ, పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్, గ్రామీణ తపాలా జీవిత బీమా, లాజిస్టిక్ పోస్ట్, ఈ-పోస్ట్ మెసేజెస్ వంటి ఖాతాదారుల సంక్షేమ పథకాలున్నాయి.

ప్ర: వాటి గురించి వివరించండి?

● రికరింగ్ డిపాజిట్ (ఆర్‌డీ) కింద అకౌంట్ ఓపెన్ చేసి నెలకు రూ.50నుంచిఎంతైనా డిపాజిట్ చేయవచ్చు. రెండేళ్లు చెల్లించిన తరువాత ఖాతాదారుడు చనిపోతే ఐదేళ్లకు నామినీకి చెల్లిస్తారు.

● ఇండియన్ పోస్ట్ పేమెంట్ బ్యాంక్ (ఐపీపీబీ) కింద ఇప్పుడు పార్వతీపురం హెడ్‌పోస్టాఫీసు గుర్తించారు. దీనికి సంబంధించి ఆర్‌బీఐ నుంచి అనుమతి వచ్చింది. కేవలం డిపాజిట్లు, విత్‌డ్రాయల్స్ మాత్రమే ఇచ్చారు. ఇది విజయవంతమైతే బ్యాంకింగ్ తరహా అన్ని సౌకర్యాలు కల్పిస్తారు.

● ట్రాక్ అండ్ ట్రేస్ సిస్టమ్ ద్వారా స్పీడ్ పోస్టు గాని, రిజిస్టర్ పోస్టు గాని, ఎక్కడకు ఏ విషయాన్ని పంపించినా దానికి సంబంధించిన రిజిస్ట్రేషన్ నెంబర్ ఆన్‌లైన్‌లో ఎంటర్ చేస్తే అది ఎక్కడ ఉందో తెలిసిపోతుంది.

● ఇంతకు ముందు ఎవరి పేరు మీదనైనా స్టాంప్ విడుదల చేయాలంటే కేబినెట్ సమావేశం ఆమోదిస్తేనే ప్రపంచంలో ఎవరి పేరునైనా స్టాంప్ విడుదలయ్యేది .కానీ ఇప్పుడు ఎవరి పేరు మీదనైనా స్టాంప్ విడుదల చేసుకో వచ్చు. కేవలం రూ. 300, పాస్ ఫొటో ఇస్తే రూ. 5 స్టాంప్‌లు తన పేరు మీద ముద్రించి 12 స్టాంప్‌లు ఇస్తారు. దీనిని వారి బంధువులకు, స్నేహితులకు పంపించుకొనే అవకాశం కేంద్ర ప్రభుత్వం కల్పించింది.

● రూరల్ ఇన్ఫర్మేషన్ కమ్యూనికేషన్ టెక్నాలజీ (ఆర్ఐసీటీ)దీనికి సంబందించిన మిషన్లన్నీ బ్రాంచ్ పోస్టు మాస్టర్లకు అందించాం. ఈ టెక్నాలజీ ద్వారా డిపాజిట్‌దారులు డిపాజిట్, విత్ డ్రాయల్స్ చేసిన వెంటనే వారి మొబైల్ నెంబర్‌కు మెసేజ్ వస్తుంది. అందువల్ల డిపాజిట్‌దారులు ఆధార్ నెంబరు, సెల్ నెంబరు ఇచ్చి వారి అకౌంట్ నెంబర్‌కు అనుసంధానం చేసుకోవాలి.

● పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ గతంలో తపాలాశాఖ ఉద్యోగులకు మాత్రమే ఉండేది. తరువాత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చారు. ఇప్పుడు కాంట్రాక్టు ఉద్యోగులకు ఈ సౌకర్యం కల్పించారు. ఇందులో ప్రీమియం తక్కువ, బోనస్ ఎక్కువ ఉంటుంది. గరిష్టంగా రూ. 50 లక్షల వరకు ప్రీమియం చెల్లించవచ్చు.

● గ్రామీణ తపాలా జీవిత బీమా ఒక వ్యక్తి గరిష్టంగా రూ. 10లక్షల వరకు పాలసీ తీసుకోవచ్చు.

● ఈ-పోస్ట్ మెసేజెస్ ద్వారా ఇప్పుడు ఒక వ్యక్తి కాగితంపై రాసిన సమాచారం అలాగే స్కాన్ చేసి సంబందిత చిరునామా ఉన్న వ్యక్తికి పంపిస్తాం. దీనికి రూ. 10 చార్జ్ అవుతుంది. గతంలో ఉన్న టెల్రీగ్రాంకు బదులు ఈ సౌకర్యం ఏర్పాటు చేశారు.

● లాజిస్టిక్ పోస్ట్ అనేది ప్రస్తుతానికి వైజాగ్-హైదరాబాద్ వరకు కొనసాగుతుంది. రెగ్యులర్ పార్సిల్ సర్వీసు ఉంటే పోస్టల్ ద్వారా వాహనాలు పంపిస్తాం.



ప్రాచీన కళారూపాలకు జీవం పోసేలా జన్మభూమి సభల్లో కళాకారులను ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. అంతరించిపోతున్న కళలను ప్రజలకు పరిచయం చేయడమే కాకుండా... ప్రభుత్వ పథకాల ప్రచారానికి వినియోగిస్తుండటంతో... ప్రభుత్వ లక్ష్యమూ నెరవేరుతోంది. పైగా ఇటు సభలకు వచ్చే ప్రజలను ఆకట్టుకోవడమే కాకుండా... అటు బతుకు భారమై జీవిస్తున్న కళాకారులకు ఆర్థిక భరోసా లభిస్తోంది.

కళారూపం ప్రదర్శనాస్త్రం!

- జన్మభూమిలో జానపద, శాస్త్రీయ కళా ప్రదర్శనలు
- ఆకట్టుకుంటున్న కళాకారులు
- భాషా, సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు

(విజయనగరం టౌన్)

అడుగంటిపోతున్న జానపదాలకు జీవం పోసి, శాస్త్రీయ కళలకు పరిపుష్టిని కలిగిస్తూ ఆంధ్రప్రదేశ్ భాషా, సాంస్కృతిక శాఖ సారథ్యంలో ఏర్పాటు చేస్తున్న కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. జిల్లాలో జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా భాషా సాంస్కతిక శాఖ ఆధ్వర్యంలో కళారూపాలు ప్రదర్శిస్తున్నారు. ప్రభుత్వ పథకాలను అన్ని వర్గాల ప్రజలకు అర్థమయ్యే రీతిలో కళాబృందాల ప్రతిభకు జనం జేజేలు పలుకుతున్నారు. జిల్లాలోని విజయనగరం నియోజకవర్గానికి గద్దె వరప్రసాద్ బృందం ఆధునిక వీధి నాటకం, శృంగవరపుకోటకు కాళ్ల అప్పారావు బృందం బుర్రకథ, నెల్లిమర్ల నియోజకవర్గానికి పి.కృష్ణమూర్తి బృందం (బుర్రకథ), గజపతినగరం నియోజకవర్గానికి కురిమెళ్ల శంకరరావు (ఆధునిక వీధి నాటకం), చీపురుపల్లి నియోజకవర్గానికి (డి.అశోక్ కుమార్ వీధి నాటకం), బొబ్బిలి నియోజకవర్గానికి కె.శ్రీరాములు (బుర్రకథ బృందం), సాలూరు నియోజకవర్గానికి (బి.జ్యోతి, జముకుల కథ), పార్వతీపురానికి (పి.మురళీ జముకుల కథ), కురుపాం నియోజకవర్గానికి (బి.చిరంజీవి జముకుల కథ) బృందాలను జన్మభూమి సభల్లో ప్రదర్శిస్తున్నారు. జన చైతన్యం కోసం ఏర్పాటు చేసిన ఈ కళారూపాలను సాంస్కృతిక శాఖ కల్చరల్ కో ఆర్డినేటర్ బి.శ్రీనివాసరావు పర్యవేక్షిస్తున్నారు. ఒక్కో కళాబృందం, ఒక్కో మండలంలో రోజుకి రెండు నుంచి మూడు ప్రదర్శనలు ఇస్తున్నాయి. జిల్లా కేంద్రంలోని మహారాజ కోట ఎదుట ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై ప్రతి రోజు సాయంత్రం ఐదు గంటలకు రెండు కళారూపాలు ఆకట్టుకుంటున్నాయి. ఇందులో శాస్త్రీయ నృత్యం, ఇంద్రజాలం, ధ్వని అనుకరణ, వివిధ జానపదాలు, సామూహిక బృంద గానాలు, వ్యాసరచన పోటీలు, చిత్రలేఖనం పోటీలు తదితర సాహితీ, సాంస్కృతిక కార్యక్రమాలను రూపొందించారు. ఒక్కో ప్రదర్శన గంటన్నర నుంచి రెండు గంటల పాటు నిర్వహిస్తున్నారు. జిల్లాలోని ప్రతిభావంతులైన కళాబృందాలతో పాటు, రాష్ట్ర, రాష్ట్రేతర ప్రాంతాలకు చెందిన పేరెన్నికగన్న సాంస్కృతిక సమాజాలను రప్పిస్తున్నారు. ప్రదర్శనల తీరు తెన్నులను సంగీత కళాశాల అధ్యక్షురాలు బురిడి అనురాధా పరుశురాం ఆధ్వర్యంలో ఒక్కో నియోజకవర్గానికి ఒక అధ్యాపకుని పర్యవేక్షకులుగా నియమించారు. బొబ్బిలిలో జరగనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొనే సభకు జానపద, శాస్త్రీయ కళారూపాలను ఎంపిక చేసి ప్రదర్శనల కోసం సంగీత కళాశాలలో తర్ఫీదు ఇస్తున్నారు. జన్మభూమి గ్రామసభల్లో ఒక్కో రోజు ఒక్కో అంశంపై భాషా, సాంస్కృతిక శాఖ రూపొందించిన ప్రత్యేక గీతాలాపానలు, నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను పరవశింపజేస్తున్నాయి.



సాంస్కృతిక ప్రదర్శనతో ఆకట్టుకుంటున్న కళాకారులు

జన్మభూమి గ్రామసభ ప్రారంభానికి ముందు జన సమీకరణకు, కళాబృందాలు విశేషంగా దాహోదపడుతున్నాయి. కళాబృందానికి రోజుకి రూ.5 వేలప్రోత్సాహక పారితోషికాన్ని సాంస్కృతిక శాఖ అందిస్తోంది. ఒక్కో బృందంలో ఐదుగురు కళాకారుల కన్నా ఎక్కువగా వుండాలని ప్రదర్శన పటిమ పరిపుష్టిగా వుండే విధంగా జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ సమన్వయంతో కళాబృందాలు శాసనసభ్యుల నిర్ణయంతో వారి, వారి నియోజకవర్గాల్లోని పర్యటిస్తున్నాయి.

జిల్లా యంత్రాంగం నుంచి కళాబృందాల ప్రదర్శనల తీరుతెన్నులను జాయింట్ కలెక్టరు-2 నాగేశ్వరరావు పర్యవేక్షిస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ, కళారూపాల ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అర్థమయ్యేరీతిలో వివరించేందుకే ఏర్పాటు చేస్తున్నామని, ముఖ్యమంత్రి ఉద్దేశాన్ని జనంలోని విస్తృతంగా తీసుకువెళ్లేందుకు రాష్ట్ర, భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు కె.విజయ్‌భాస్కర్ కళాబృందాలను ఏర్పాటు చేసి ప్రదర్శనలు ఇప్పిస్తున్నారు.



విజయనగరంలో బుర్రకథ ద్వారా పథకాలను వివరిస్తున్న దృశ్యం



జన్మభూమి- మాఊరు సభకు ముందుగా కళాకారుల ప్రదర్శన



మంత్రి, కలెక్టర్ ఎదుట గీతాలను ఆలపిస్తున్న కళాకారులు

సంద్రానికేమైంది?

- నిన్న 50 మీటర్ల ముందుకు దూసుకొచ్చిన కెరటాలు
- నేడు 60 మీటర్లకు పైగా వెనక్కి వెళ్లిన జలాలు
- మత్స్యకారులను వీడని ఆందోళన
- దృష్టి సారించని అధికారులు

(భోగాపురం)

సముద్రంలో ఆటుపోట్లు సాధారణ విషయమే.. కానీ గత రెండు రోజులుగా జిల్లాలో తీరప్రాంతం అందునా ముఖ్యంగా ముక్కాం వద్ద సముద్రం పరిస్థితి భయం గొలిపే విధంగా ఉంది. మంగళవారం సముద్ర జలాలు సుమారు 50 మీటర్ల మేర ముందుకు చొచుకు వచ్చి తీర ప్రాంత వాసులను భయం గుప్పెట్లోకి నెట్టేశాయి. కాగా ఒక్కరోజు వ్యవధిలో అవే జలాలు సుమారు 60 మీటర్లకు పైగా లోపలికి పోయి మరింత ఆందోళన గొలుపుతున్నాయి. 2004లో సునామీ సంభవించిన సందర్భంలో మాత్రమే ఇలా సముద్రం తీవ్ర ఆటుపోట్లకు గురయింది. ఆ తరువాత మళ్లీ అవే పరిస్థితులు కనిపిస్తుండటంతో తీర వాసులు, ముఖ్యంగా మత్స్యకారులు భయాందోళనకు గురవుతున్నారు. బుధవారం వేకువజామున కూడా మరోసారి సముద్రం అలలు ఉధృతంగా ముందుకురావడంతో సమీపంలో ఉన్న విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. అనంతరం సముద్రం ఎప్పుడూ ఉన్న విధంగా వెనక్కు వెళ్లి పోవడంతో ప్రస్తుతం గ్రామానికి దూరంగా ఉంది. సముద్రం వెనక్కు వెళ్లి పోవడంతో సముద్రంలో ఎప్పుడూ కనిపించని రాళ్లు అధికంగా కనిపిస్తున్నాయి. నాచుపట్టిన పెద్దపెద్ద రాతి బండలు స్పష్టంగా గోచరిస్తున్నాయి. ఈ విధంగా సముద్రం ఎప్పుడూ ఇంత వెనక్కు తగ్గలేదని, ఉధృతంగా ముందుకు వచ్చి రహదారిని పూర్తిగా నాశనం చేసిందని, మరింత ముందుకువచ్చి రహదారి కొట్టుకుపోయి గృహాలు కూలిపోతాయేమోనని భయపడ్డామని మత్స్యకారులు చెబుతున్నారు. అయితే తెల్లవారేసరికి సముద్రం వెనక్కు తగ్గి పోవడం ఇదే చూడడమంటున్నారు. స్థానిక మత్స్యకారులు చెప్తున్నారు. ఒకేసారి మళ్లీ ముందుకు వచ్చి ఏ నష్టం కలిగిస్తుందోనని భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. సముద్రం వెనక్కు తగ్గి వెళ్లి పోవడంతో స్థానిక చిన్నారులు వింతెన రాళ్లను, గవ్వలను సేకరించుకుంటున్నారు. సముద్రం ఎన్నడూ లేనివిధంగా ముందుకు రావడం, అంతకన్నా అధికంగా వెనక్కు వెళ్లిపోవడంతో మత్స్యకారులు సముద్రం ఎప్పుడు ఏవిధంగా ఉంటుందోనని తీవ్రంగా భయపడుతున్నారు.





కోతకు గురైన తీరం

చెట్ల తొలగింపే కారణమా?

సముద్ర తీరంలో కెరటాలు తీరానికి వచ్చి ఎటువంటి నష్టం కలగకుండా ఉండేలా తీరం వెంబడి తాటి చెట్లు, సరుగుడు చెట్లు ఉండేవని, ఇసుక మేటులు కూడా అధికంగా ఉండేవని దీంతో కెరటాలను అడ్డుకునేవని కొందరు చెబుతున్నారు. రియల్ వ్యాపారులు, తదితరులు తమ స్వార్థం కోసం తీరం వెంబడి పెరిగిన సరుగుడు, తాటి చెట్లు తొలగించడ మే కాకుండా ఎత్తుగా ఉన్న ఇసుక దిబ్బలను యంత్రాలతో తొలగించి సముద్ర తీరా న్ని చదును చేయడంతోనే ఇలాంటి విపత్తులు సంభవిస్తున్నాయంటున్నారు. పరిస్థితి ఇంత తీవ్రంగా కనిపిస్తున్నా అధికారులుగా ని, స్థానికులు గాని కనీసం పట్టించుకోవడ లేదని రాబోయే రోజుల్లో సముద్రం గ్రామా ల్లోకి వచ్చే అవకాశం ఉందని పలువురు మరింత భయపడుతున్నారు.



సముద్రం లోపలికి వెళ్లిపోవడంతో బయటపడిన బండరాళ్లు

- డిపోల ముందు క్యూ కడుతున్న కార్డుదారులు
- జాడలేని సేల్స్‌మెన్
- సిగ్నల్స్ లేక అవస్థలు



డాబాపై ఎక్కి సిగ్నల్స్ వెదుకుతున్న సేల్స్‌మేన్

గిరిజనానికి అందని కానుక!

(కురుపాం రూరల్)

ప్రభుత్వం విడుదల చేసిన చంద్రన్న కానుకలు లబ్ధిదారులకు అందించడంలోఅధికారులు తాత్సారం చేస్తున్నారు. యుద్ధప్రాతిపదికన చంద్రన్న కానుకలతో పాటు నెలసరి వస్తువులు అందించాల్సిన సేల్స్‌మేన్‌లు సరైన సమయానికి డిపోలకు రావడం లేదు. దీంతో గిరిజనులు డిపోల మందు పస్తులుండి కాపలా కాస్తున్నారు. గుమ్మలోని నిత్యావసర సరుకుల డిపో పరిధిలో 600 పైగా కార్డుదారులున్నారు. సంక్రాంతి సరుకులు ఇస్తామని సోమవారం డిపో పరిధిలోని గ్రామాల్లో దండోరా వేయించారు. దీంతో వందలాది మంది చంద్రన్న కానుకల కోసం డిపో ముందు పడిగాపులు కాశారు. మధ్యాహ్నం 12 గంటల వరకూ సేల్స్‌మేన్ జాడ లేదు. ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకూ, సాయంత్రం 3 నుంచి 7 గంటల వరకూ డిపో పనివేళలు అని పెద్ద పెద్ద అక్షరాలతో బోర్డులు రాసినా అవి సేల్స్‌మెన్ పట్టించుకోవడం లేదు. దీంతో వారంతా ఉసూరుమంటూ చెట్ల కింద నిరీక్షించారు.

గతేడాదీ ఇంతే....

నీలకంఠాపురం డిపో పరిధిలో 1,023 కార్డుదారులున్నారు. గతేడాది సిగ్నల్స్ లేక చంద్రన్న కానుకలు ఒక్కరికీ అందలేదు. ఈ ఏడాదీ అందే పరిస్థితి కన్పించడం లేదు. నీలకంఠాపురానికి మూడు కిలో మీటర్ల దూరంలోని సుక్కగాడి గూడ గ్రామం వద్ద అరకొర సిగ్నల్స్ వచ్చే చోటకు రమ్మని సేల్స్‌మేన్ బలరాం చెప్పిన మీదట వందలాది మంది ఆ గ్రామానికి చేరుకున్నారు. అయితే మంగళవారం మొత్తం సిగ్నల్స్ లేక సాయంత్రం వరకూ వేచి చూసిన లబ్ధిదారులు ఖాళీ చేతులతో ఇంటిబాట పట్టారు. ఈ ఏడాదీ తమకు చంద్రన్న కానుకలు అందే పరిస్థితి లేదంటూ గిరిజనులు విలపిస్తున్నారు. మండలంలో 28 డిపోలు ఉండగా 15 డిపోల పరిధిలో ఆఫ్‌లైన్, 13 డిపోల పరిధిలో ఆన్‌లైన్ ద్వారా నిత్యావసరాలు ఇస్తున్నారు. నీలకంఠాపురం డిపోను ఆఫ్‌లైన్ చేసి సరుకులు ఇవ్వాలని గిరిజనులు కోరుతున్నారు.

వారం తిరిగినా సరుకుల్లేవ్



నెల వారీ సరుకులు, చంద్రన్న కానుకల కోసం వరుసగా వారం నుంచి వస్తున్నాను. కానీ సరుకులు అందడం లేదు. గతేడాది లాగా ఈ ఏడాదీ చంద్రన్న కానుకలు తినే అదృష్టం నాకు లేదు.

ఆరిక తిక్కమై. ఒడకొయ్యి



సుక్కగాడిగూడ వద్ద సిగ్నల్స్ కోసం వేచి చూస్తున్న గిరిజనులు

సంచుల్లేవ్... సర్దుకుపోండి!

ఈ వి'చిత్రం' చూశారా..! ఆ మహిళ తన చీర కొంగులో ఏవో వేసుకుని వెళ్తున్నట్టు కనిపిస్తోంది కదూ... నిజమే.. అయితే ఆమె ఏ కిరాణా దుకాణంలోని సరుకులో కాదు తీసుకువెళ్తున్నది... రేషన్ దుకాణం నుంచి సంక్రాంతికి ప్రభుత్వం అందిస్తున్న చంద్రన్న సరుకులు.. ఇదేంటి.. ఇలా తీసుకుంటోంది అనుకుంటున్నారా... ఏం చేస్తాం... మరి సంచుల్లేవని డీలర్ బదులిస్తున్నారు. గంట్యాడ మండలం సిరిపురం రేషన్ డిపో వద్ద మహిళకు ఇలా సరుకులు ఇస్తున్న వైనం 'ఆంధ్రజ్యోతి' కంటపడింది. మండలంలో సుమారు 16 వేలకు పైగా రేషన్ కార్డులుండగా... సరుకులు పూర్తిస్థాయిలో సరఫరా చేసిన అధికారులు ఉచితంగా అందించే సంచులు మాత్రం అరకొరగానే పంపారు. దీంతో చేసేది లేక ఇలా డీలర్లు సరుకులు ఇలా అందించాల్సి వస్తోంది. ప్రతి డిపోకు 100 నుంచి 150 సంచులు మాత్రమే వచ్చాయి. ముందు వచ్చిన వారికి వాటని ఇచ్చేయగా... తరువాత వచ్చిన వారికి ఇలానే సరుకులిస్తున్నారు. రూ.226 విలువ చేసే ఆరు రకాలు సరుకులు, సంచి ఉచితంగా ప్రభుత్వం పంపిణీ చేస్తుంది. ఇందులో సంచి ఖరీదు రూ.13. సరుకులున్నా సంచిలు లేకపోవడంతో కార్డుదారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై మండల పౌర సరఫరాల అధికారి మంగరాజు వద్ద ప్రస్తావించగా అన్ని డిపోలకు సరుకులు పూర్తిస్థాయిలో వచ్చాయని, సంచులు తక్కువగా రావడంతో ఉన్నవి సర్దేశామన్నారు.

- గంట్యాడ

నేటిచిత్రం



సిరిపురంలోని రేషన్ డిపో నుంచి చంద్రన్న కానుకలు చీర కొంగులో తీసుకు వెళ్తున్న మహిళలు

క్రీడా వార్తలు

జాతీయ స్థాయి కుస్తీ పోటీలకు నెల్లిమర్ల విద్యార్థులు

నెల్లిమర్ల, జనవరి3:జాతీయ స్థాయి అండర్-19 స్కూల్ గేమ్స్ కుస్తీపోటీలకు నెల్లిమర్ల విద్యార్థులు ఎంపికయ్యారు. నెల్లిమర్ల జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ డి.వెంకటరావు బుధవారం విలేకర్లతో మాట్లాడారు. ఈనెల 8వ తేదీ వరకు ఢిల్లీలో జాతీయ అండర్-19 పోటీలకు ఈ విద్యార్థులు ఎంపికయ్యారన్నారు. సీకేఎం జూనియర్ కళాశాలకు చెందిన ఎస్.గోవింద, ఎం.సతీష్, సుధీర్, ఝాన్సీలతో పాటు చక్ర జూనియర్ కళాశాలకు చెందిన ఎం.చంద్రమౌళి, ఆర్.శివాజీ, జి.కిషోర్, జి.నవీన్‌లు ఎంపికయ్యారన్నారు. వీరంతా ఆంధ్రప్రదేశ్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. వీరంతా గతంలో చిత్తూరులో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో విజయనగరం జిల్లా జట్టు తరపున పాల్గొని పతకాలు సాధించారు. వీరిని ప్రిన్సిపాల్ డి.వెంకటరావు, పీడీ బొమ్మన రామారావు, జిల్లా కుస్తీ అసోసియేషన్ అధ్యక్షుడు కంటుభుక్త శ్రీనివాసరావు, కోచ్ లక్ష్మణరావు, నడిపేన సింహాచలం, తదితరులు అభినందించారు.

వెయిట్‌లిఫ్టింగ్ పోటీల్లో వల్లూరికి వెండి పతకం

దాసన్నపేట, జనవరి 3: విజయనగరానికి చెందిన వెయిట్‌లిఫ్టింగ్ క్రీడాకారుడు వల్లూరి శ్రీనివాసరావు పూనెలో ఆర్మీ స్పోర్ట్స్ ఇనిస్టిట్యూట్‌లో జరుగుతున్న ఆల్ ఇండియా ఇంటర్ సర్వీసెస్ వెయిట్‌లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొని వెండి పతకాన్ని సాధించాడు. బుధవారం జరిగిన స్నాచ్‌లో 109 కేజీలు, క్లీన్ అండ్ జెర్క్‌లో 143 కేజీలు మొత్తంగా 252 కేజీలు ఎత్తి పతకాన్ని కైవశం చేసుకున్నాడు.

టెన్నిస్ నేషనల్ ఛాంపియన్‌గా రాజు

విజయనగరం స్పోర్ట్సు: జనవరి 3: ఆల్‌ఇండియా టెన్నిస్ సింగిల్స్ పోటీలు గత నెల 23 నుంచి 30వ తేదీ వరకు నిర్వహించారు. ఆల్ ఇండియా టెన్నిస్ సీనియర్స్‌లో అసోసియేషన్ ఆధ్వర్యంలో రాంకింగ్ టోర్నమెంట్ కాకినాడలో జరిగింది. 45 సంవత్సరాల వ్యక్తిగత సింగిల్స్ టెన్నిస్‌లో ఎంవీఎల్ఎన్ఎం రాజు విజేతగా నిలిచారు. జిల్లాకు చెందిన రాజును జిల్లా టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎ.రంగారావు దొర, పి.సన్నిబాబు దొర, జిల్లా కార్యదర్శి జి.వి.సన్యాసిరాజు కోశాధికారి ఎ.సుదర్శనరాజు అభినందించారు.

పురోహితునివలస విద్యార్థులకు పతకాల పంట

సాలూరు రూరల్, జనవరి3: ఇంటర్నేషనల్ సైన్స్ ఒలింపియాడ్ పరీక్షలో పురోహితునివలస ఆదర్శ పాఠశాలకు చెందిన విద్యార్థులు బంగారు పతకాలు సాధించారని ప్రిన్సిపాల్ కె.చిన్నారావు తెలిపారు. బుధవారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. మొదటిస్థాయి పరీక్షలో ఏడుగురు విద్యార్థులు బంగారు పతకాలు, ఆరుగురు వెండి పతకాలు, మరో ఆరుగురు కాంస్య పతకాలను సాధించారన్నారు. అలాగే రెండవ స్థాయి పరీక్షకు ఎనిమిదవ తరగతికి చెందిన వి.ధనశ్రీ, తొమ్మిదవ తరగతికి చెందిన రూడి సరితలు ఎంపికయ్యారన్నారు. విజేతలను పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.

కస్తూర్బా పాఠశాలల్లో... అటకెక్కిన కంప్యూటర్ విద్య!

- బోధకులు లేక మూలకు చేరిన కంప్యూటర్లు
- సాంకేతిక విద్యకు దూరంగా విద్యార్థులు
- పట్టించుకోని విద్యాశాఖాధికారులు



మెరకముడిదాం కస్తూర్బా పాఠశాల

మెరకముడిదాం, జనవరి 4:కార్పోరేట్ విద్యకు దీటుగా విద్యను అందించాలన్న లక్ష్యంతో కస్తూర్బా పాఠశాలల్లో ప్రభుత్వం కంప్యూటర్ విద్యను ప్రవేశపెట్టింది. బోధకులు లేకపోవడంతో విద్యార్థినులకు కంప్యూటర్ విద్య అందించలేని పరిస్థితి. కంప్యూటర్లు నిర్వహణ లేకపోవడంతో అవి మూలకు చేరాయి. కేవలం విద్యార్థినులు థియరీకే పరిమితమవుతున్నారు. విద్యాశాఖాధికారులు సైతం చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారు.

జిల్లాలో ఎస్.కోట మినహా మిగిలిన 33మండలాల్లోని కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లో కంప్యూటర్ విద్యను ప్రవేశపెట్టారు. కోట్లాది రూపాయలు వెచ్చించి కంప్యూటర్లను ఏర్పాటు చేశారు. తొలుత కంప్యూటర్ బోధకులను నియమించారు. వేతనం చాలడం లేదన్న కారణంతో కంప్యూటర్ బోధకులు పాఠశాలలకు రావడం మానేశారు. విద్యాసంవత్సరం ముగిసే దశకు చేరుకున్నా బోధకుల నియామకం చేపట్టలేదు. పలు కస్తూర్బా పాఠశాలల్లో ఉపాధ్యాయులు కంప్యూటర్ విద్యను బోధిస్తున్నారు. కేవలం థియరీకే పరిమితమవుతున్నారు. కంప్యూటర్‌పై శిక్షణ ఇస్తున్న దాఖలాలు లేవు. కొన్ని పాఠశాలల్లోనైతే కంప్యూటర్లు పాడవకూడదన్న ఉద్దేశంతో ప్యాకింగ్ కూడా చేసేశారు. పలు పాఠశాలల్లో కంప్యూటర్లు మరమ్మతులకు గురయ్యాయి. ఎన్ని పనిచేస్తున్నాయో తెలియడం లేదు. కస్తూర్బా పాఠశాల్లో కంప్యూటర్‌పై అవగాహన ఉన్న వారిచే బోధన చేయించాలని విద్యాశాఖాధికారులు ఆదేశాలు జారీ చేసినా అది పూర్తిస్థాయిలో అమలు కావడం లేదు. సాంకేతిక రంగంలో ముందంజలో ఉండాలన్న సదుద్దేశంతో ప్రభుత్వం అమలు చేస్తున్న కంప్యూటర్ విద్య విద్యార్థినులకు అందని ద్రాక్షగానే మారింది. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి కస్తూర్బా పాఠశాలల్లో కంప్యూటర్ విద్య అందేలా చూడాల్సివుంది.



మెరకముడిదాం పాఠశాలలో ఏర్పాటు చేసిన కంప్యూటర్లు

కంప్యూటర్ విద్య అందడం లేదు



పాఠశాలలో కంప్యూటర్లు ఉన్నా బోధించేవారు లేరు. పాఠశాలకు కంప్యూటర్లు రావడంతో అందరం ఆనందపడ్డాం. ఇప్పటి వరకు ప్రభుత్వం బోధకులను నియమించలేదు. ఉపాధ్యాయులు కంప్యూటర్ థియరీ చెబుతున్నారు. ప్రాక్టికల్స్ కావడం లేదు.

- కె.సూర్యకళ, టెన్త్ విద్యార్థిని

బోధించే ప్రయత్నం చేస్తున్నాం



కస్తూర్బా పాఠశాలలో విద్యార్థినులకు బోధించేందుకు బోధకులను ప్రభుత్వం నియమించలేదు. కంప్యూటర్‌పై అవగాహన ఉన్న ఉపాధ్యాయులతో బోధించేలా చూస్తున్నాం. కంప్యూటర్లు అన్ని పనిచేస్తున్నాయి. ఈవిషయం అధికారుల దృష్టికి తీసుకువెళ్లాం.

- ఎస్.అనురాధ, ప్రత్యేకాధికారి, మెరకముడిదాం

కాశీనగర్‌లో సాగునీటి సమస్య పరిష్కారం

పర్లాకిమిడి ఎమ్మెల్యే సూర్యారావు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే

పర్లాకిమిడి, జనవరి3:గజపతి జిల్లా కాశీనగర్ సాగునీటి సమస్య త్వరలో పరిష్కారంకానుందని ఎమ్మెల్యే కె.సూర్యారావు తెలిపారు. బుధవారం పర్లాకిమిడిలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ సమితిలో రాణిపేట, సిద్ధమడుగు, సియాలి పంచాయతీల్లో ఎత్తిపోతల పథకం లేవని తెలి పారు.దీంతో వందల ఎకరాలు ఆయకట్టు రైతుల సమస్యపై సీఎం నవీన్‌పట్నాయక్‌కు పలుసార్లు లేఖ రాసినట్లు చెప్పారు.ఒక్కో పంచాయతీలో 500 నుంచి రెండు వేల హెక్టార్లకు క్లస్టర్ ద్వారా సాగునీటిని ఎత్తిపోతల పథకం ద్వారా పంపించనున్నట్లు తెలిపారు. సమితిలో చేపడుతున్న ఎత్తిపోతల పథకంలో రాణిపేట, సిద్ధమడుగు, సియాలి పంచాయతీలను చేర్చేందుకు ప్రభుత్వానికి కోరినట్లు చెప్పారు.

చెత్త తొలగింపు

పర్లాకిమిడి, జనవరి3: పర్లాకిమిడి మెయిన్‌రోడ్డు డ్రైనేజీలో పేరుకుపోయిన చెత్తను మున్సిపల్ సిబ్బంది బుధవారం తొలగించారు. రోజుల తరబడి కాలువలో చెత్త పేరుకుపోవడంతో మురుగునీరు నిల్వ ఉండడంతో ఇబ్బంది పడుతుండడంతో సిబ్బంది చెత్త తొలగింపునకు చర్యలు తీసుకున్నారు.

డీపీఆర్‌వోగా రవిచంద్రనాయక్

పర్లాకిమిడి,జనవరి3: గజపతి జిల్లా డీపీఆర్‌వోగా రవిచంద్రనాయక్ బాధ్యతలు స్వీకరించారు. ఆయన ఇది వరకూ రాయగడ జిల్లా డీపీఆర్‌వోగా మూడేళ్లపాటు పనిచేశా రు. ఇక్కడ డీపీఆర్‌వోగా ఉన్న బీరం చినారాయణప్రదాన్ గంజాం జిల్లా ఛత్రపూర్ డీపీఆర్‌వోగా బదిలీఅయ్యారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్లిన డీపీఆర్‌వోను సన్మానించారు.



మాట్లాడుతున్న పాడి

బెత్తగూడలో పోలీసు క్యాంటీన్ ప్రారంభం

పర్లాకిమిడి, జనవరి 3: బెత్తగూడలో గల పోలీసు రిజర్వుడు కార్యాలయ ప్రాంగణంలో క్యాంటీన్‌ను ఎస్పీ అముల్యకుమార్‌దాస్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని పోలీసులకు చౌకధరల్లో ఈ క్యాంటీన్‌లో సరకులు అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ మహ్మద్‌ఇంతియజ్, దుర్యోధనబెహరా, ఆర్ఎఫ్ హోమ్‌గార్డులు పట్నాయక్ పాల్గొన్నారు. అనంతరం హోంగార్డు అధికారులు, జిల్లా పోలీసులతో సమస్యలపె ఎస్పీ చర్చించారు.



క్యాంటీన్‌ను ప్రారంభిస్తున్న ఎస్పీ అమూల్యకుమార్‌దాస్

హౌస్‌సర్జన్ల స్టైఫండ్ పెంపు

పర్లాకిమిడి, జనవరి 3: రాష్ట్రంలో పలు కళాశాలలో వైద్యవృత్తిలో ఉన్న హౌస్‌సర్జన్లకు స్టైఫండ్‌ను ప్రభుత్వం పెంచింది. ఈ మేరకు రూ.15 నుంచి రూ.20వేల వరకూ పెంచుతూ ఉత్తర్వులు జారీఅయ్యాయి. ఈఏడాది ఏప్రిల్ నుంచి పెంచిన స్టైఫండ్ వర్తిస్తుంది. రాష్ట్రంలో గల ఎంకెసీజీ (బరంపురం), ఎస్‌కెవి మెడికల్ ఆసుపత్రి (కటక్), ఉర్లామెడికల్ కళాశాల హౌస్‌సర్జన్లకు ఈపెంపు వర్తిస్తుందని ప్రభుత్వం ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.

టెన్నిస్‌బాల్ క్రికెట్‌కు రామన్ విద్యార్థి ఎంపిక

శృంగవరపుకోట, జనవరి3:శృంగవరపుకోట రామన్ విద్యాలయం పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి సీహెచ్ అజయ్ జాతీయ స్థాయి అండర్ 19 టెన్నిస్‌బాల్ క్రికెట్‌కు ఎంపికయ్యారని కరస్పాండెంట్ లగుడు విజయలక్ష్మి తెలిపారు. హైదరాబాద్‌లో ఈనెల 14 నుంచి 17వరకు నిర్వహించే పోటీల్లో అజయ్ పాల్గొంటారని చెప్పారు. గత ఏడాది డిసెంబర్ 31 నుంచి జనవరి 1వరకు నెల్లూరులో జరిగిన పోటీలో బెస్ట్‌ప్లేయర్‌గా ఎంపికయ్యాడన్నారు. పాఠశాల ప్రాధానోపాధ్యాయుడు చలుమూరి సత్యనారాయణ, వర్రి భవానీ, వ్యాయామ ఉపాధ్యాయుడు వి.రాజేష్‌లు విద్యార్థి అజయ్‌ను అభినందించారు.

నర్సిపురంలో షూటింగ్ సందడి

పార్వతీపురం, జనవరి 3:పార్వతీపురం మండలంలోని నర్సిపురం గ్రామంలో బుధవారం సినిమా షూటింగ్ జరిగింది. సకల కళా వల్లభుడు సినిమా డైరెక్టర్ శివ ఆధ్వర్యంలో షూటింగ్ నిర్వహిస్తున్నారు. అల్లు అర్జున్ భార్య స్నేహారెడ్డి వరుసకు సోదరుడైన కనిస్కారెడ్డి హీరోగా, బంగ్లాదేశ్‌కు చెందిన మూగ్లా ముర్తా హీరోయిన్‌గా నటిస్తున్నారు. జబర్దస్తు ఆర్టిస్టు గుండు మురళీతో పాటు హీరో కనిస్కారెడ్డిలపై పలు సీన్లు చిత్రీకరించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ శివ మాట్లాడుతూ పది రోజుల పాటు పార్వతీపురం పరిసర ప్రాంతాల్లో షూటింగ్ నిర్వహిస్తామన్నారు. మరో హీరో జీవా, బాబూ మోహన్ షూటింగ్‌లో పాల్గొంటారని చెప్పారు.



హీరోపై సన్నివేశం చిత్రీకరిస్తున్న దృశ్యం

ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ కల్చరల్ రిలేషన్స్ నూతన అధ్యక్షుడు?

1. **2017కి గాను పురుషుల విభాగంలో ప్రపంచ ర్యాపిడ్ చెస్ చాంపియన్‌షిప్ విజేత?**
ఎ) మాగ్నస్ కార్ల్‌సన్(నార్వే)
బి) వ్లాదిమర్ ఫెడోసివ్(రష్యా)
సి) విశ్వనాథన్ ఆనంద్(ఇండియా)
డి) అలెగ్జాండర్ గ్రిషుక్(రష్యా)
2. **2017కి గాను మహిళల విభాగంలో ప్రపంచ ర్యాపిడ్ చెస్ చాంపియన్‌షిప్ విజేత?**
ఎ) జువెన్‌జున్(చైనా)
బి) జుడిత్ పోల్గర్(హంగేరి)
సి) సోఫియా పోల్గర్(హంగేరి)
డి) అనా ఉషెనినా(ఉక్రెయిన్)
3. **2017కి గాను 'రాయల్‌కప్' ఏషియన్ టూర్ టైటిల్ విజేత శివకపూర్. అతడు ఏ క్రీడకు సంబంధించిన వ్యక్తి?**
ఎ) షూటింగ్ బి) బిలియర్డ్స్
సి) గోల్ఫ్ డి) జిమ్నాస్టిక్స్
4. **గ్లోబ్ సాకర్ అవార్డ్స్-2017 ఉత్తమ సాకర్ ఆటగాడిగా ఎవరు ఎంపికయ్యారు?**
ఎ) లియోనల్ మెస్సీ బి) క్రిస్టియనా రొనాల్డో
సి) నెయ్‌మార్(బ్రెజిల్) డి) ముల్లర్(జర్మనీ)
5. **ఢిల్లీపై గెలుపొంది 2017-18 రంజీ ట్రోఫీ చాంపియన్‌గా నిలిచిన జట్టు?**
ఎ) ముంబై బి) గుజరాత్
సి) తమిళనాడు డి) విదర్భ



6. **61వ జాతీయ షూటింగ్ చాంపియన్‌షిప్ పోటీలకు ఆతిథ్యమిస్తున్న వేదిక?**
ఎ) లుధియానా(పంజాబ్)
బి) కాన్పూర్(ఉత్తరప్రదేశ్)
సి) బెంగళూరు(కర్ణాటక)
డి) తిరువనంతపురం(కేరళ)
7. **రంజీ ట్రోఫీ ఫైనల్‌లో హ్యాట్రిక్ సాధించిన రెండో బౌలర్ రజనీస్ గుర్బాని(విదర్భ). అయితే 1972-73లో ఈ ఘనత సాధించిన తొలి బౌలర్?**
ఎ) కళ్యాణ సుందరం(తమిళనాడు)
బి) ఆర్.పి.సింగ్(ఉత్తరప్రదేశ్)
సి) అర్షద్ అయూబ్(హైదరాబాద్)
డి) జవగళ్ శ్రీనాథ్(కర్ణాటక)
8. **క్రికెట్ చరిత్రలో తొలిసారిగా నాలుగు రోజుల టెస్ట్ మ్యాచ్‌ను ఏ రెండు దేశాల మధ్య నిర్వహించారు?**
ఎ) ఆస్ట్రేలియా - న్యూజిలాండ్
బి) దక్షిణాఫ్రికా-జింబాబ్వే
సి) దక్షిణాఫ్రికా - న్యూజిలాండ్
డి) వెస్టిండీస్ - జింబాబ్వే
9. **2018 జనవరి 12-16 వరకు 22వ జాతీయ యువజన ఉత్సవాలు ఏ నగరం వేదికగా నిర్వహించనున్నారు?**
ఎ) జైపూర్(రాజస్థాన్)
బి) రాయ్‌పూర్(ఛత్తీస్‌గఢ్)
సి) కాన్పూర్(ఉత్తరప్రదేశ్)
డి) మధురై(తమిళనాడు)
10. **2017 డిసెంబర్ 27-31 వరకు జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్‌కు ఆతిథ్యం ఇచ్చిన నగరం?**
ఎ) హైదరాబాద్(తెలంగాణ)
బి) గాంధీనగర్(గుజరాత్)
సి) కొచ్చి(కేరళ) డి) భువనేశ్వర్(ఒడిశా)
11. **2018 జనవరి 13-15 వరకు అంతర్జాతీయ తీపి పదార్థాల ఉత్సవాలకు ఆతిథ్యం ఇవ్వనున్న నగరం?**
ఎ) కాకినాడ(ఆంధ్రప్రదేశ్)
బి) నాగ్‌పూర్(మహారాష్ట్ర)
సి) అమరావతి(ఆంధ్రప్రదేశ్)
డి) హైదరాబాద్(తెలంగాణ)
12. **78వ 'ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్-2017' సదస్సును ఎక్కడ నిర్వహించారు?**
ఎ) ఉస్మానియా యూనివర్సిటీ(హైదరాబాద్)
బి) జాదవ్‌పూర్ యూనివర్సిటీ(కోల్‌కతా)
సి) షేర్-ఎ-కశ్మీర్ యూనివర్సిటీ(శ్రీనగర్)
డి) బర్కతుల్లా యూనివర్సిటీ(భోపాల్)
13. **2017 డిసెంబర్ 31న బహిరంగ మలవిసర్జన రహిత రాష్ట్రంగా దేన్ని ప్రకటించారు?**
ఎ) మిజోరాం బి) ఒడిశా
సి) అరుణాచల్‌ప్రదేశ్ డి) బీహార్
14. **కూరగాయలకు కనీస మద్దతు ధర ప్రకటించడం ద్వారా ఆ ప్రత్యేకత పొందిన తొలిరాష్ట్రంగా నిలిచింది?**
ఎ) పంజాబ్ బి) హర్యానా
సి) నాగాలాండ్ డి) బీహార్
15. **ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ కల్చరల్ రిలేషన్స్‌కు నూతన అధ్యక్షుడు?**
ఎ) వినయ్ సహస్రబుద్దే బి) లోకేశ్ చంద్ర
సి) ప్రతిష్ఠశర్మ డి) నజ్మాహెప్తుల్లా
16. **కేంద్ర పునర్వినియోగ ఇంధన వనరుల శాఖ వివరాల ప్రకారం మునిసిపల్ వ్యర్థాల నుంచి తయారవుతున్న విద్యుత్ 65.75 మెగా వాట్స్. మొత్తం విద్యుత్‌లో ఎంత శాతం?**

జి.కె. అండ్ కరెంట్ అఫైర్స్

ఎ) 1.6% బి) 0.02% సి) 0.8% డి) 0.6%
17. **2018 మార్చిలో 105వ సైన్స్ కాంగ్రెస్ సమావేశానికి ఆతిథ్యమిస్తున్నది?**
ఎ) ఉస్మానియా యూనివర్సిటీ(హైదరాబాద్)
బి) మణిపూర్ యూనివర్సిటీ(ఇంఫాల్)
సి) శ్రీవేంకటేశ్వర యూనివర్సిటీ(తిరుపతి)
డి) ఫిజికల్ రీసెర్చ్ లేబరేటరీ(అహ్మదాబాద్)
18. **పాసింజర్ రైళ్లకు ఎప్పటిలోగా బయోటాయ్‌లెట్లను 100% అమర్చాలని కేంద్రం నిర్ణయించింది?**
ఎ) 2018 డిసెంబర్ బి) 2019 మార్చి
సి) 2018 జూలై డి) 2022 మార్చి
19. **2017కి గాను PETA పర్సన్ ఆఫ్ ద ఇయర్'గా ఎంపికైన బాలీవుడ్ నటి అనుష్కశర్మ. PETA ను విస్తరించండి.**
ఎ) పీపుల్ ఫర్ ఎథికల్ ట్రీట్‌మెంట్ ఆఫ్ యానిమల్స్
బి) ప్రొటెక్షన్ ఎంటాంజిబుల్ యానిమల్స్
సి) ప్రిజర్వేషన్ అండ్ ఎథికల్ ట్రీట్‌మెంట్ ఆఫ్ యానిమల్స్
డి) పీపుల్ ఫర్ ఎమోషనల్ ట్రాకింగ్ ఆఫ్ యానిమల్స్
20. **2018 జనవరి 12న కార్టోశాట్-2 సహా 31 ఉపగ్రహ ప్రయోగాలకు ఇస్రో ఉపయోగిస్తున్న వాహక నౌక?**
ఎ) PSLV-C36 బి) PSLV-C40
సి) PSLV-C342 డి) PSLV-C39
21. **2017 డిసెంబర్ 29న నిర్మలా సీతారామన్ 'సెంటర్ ఫర్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అపర్చునిటీస్ అండ్ లెర్నింగ్' కేంద్రాన్ని ఎక్కడ ప్రారంభించారు?**
ఎ) మంగళూరు(కర్ణాటక)
బి) విశాఖపట్నం(ఆంధ్రప్రదేశ్)
సి) ట్యుటికొరిన్(తమిళనాడు)
డి) పనాజి(గోవా)
22. **ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2018 సంవత్సరాన్ని ఏ విధంగా ప్రకటించింది?**
ఎ) నవతేజ శిశు వికాస సంవత్సరం
బి) విద్యుదీకరణ సంవత్సరం
సి) రైతు సౌభాగ్య సంవత్సరం
డి) తెలుగు అభివృద్ధి సంవత్సరం
23. **ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్ 2017కు గాను వెలువరించిన 'శాంతి అనుకూల సూచి'లో తొలి మూడు స్థానాలు పొందిన దేశాలు వరుసగా ...**
ఎ) స్వీడన్, స్విట్జర్లాండ్, డెన్మార్క్
బి) ఐస్‌లాండ్, నార్వే, ఫిన్లాండ్
సి) స్వీడన్, స్విట్జర్లాండ్, ఫిన్లాండ్
డి) ఫిన్లాండ్, స్వీడన్, నార్వే
24. **హిమాచల్‌ప్రదేశ్ నూతన ముఖ్యమంత్రి?**
ఎ) జయప్రకాశ్ నడ్డా బి) ప్రేమ్‌కుమార్ ధుమాల్
సి) జైరామ్ ఠాకూర్ డి) సత్పాల్‌సింగ్ సాధి
25. **జాతీయ ఇ-గవర్నెన్స్‌లో భాగంగా చేపట్టిన క్రిమినల్ ట్రాకింగ్ అండ్ నెట్‌వర్క్ సిస్టం ఆధారంగా 2018 జనవరి 1 నుంచి అన్ని పోలీస్ కార్యకలాపాలను డిజిటలైజ్ చేసిన రాష్ట్రం?**
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) గోవా సి) గుజరాత్ డి) ఒడిశా
26. **2017 డిసెంబర్ 27న రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్ ఏ రాష్ట్రానికి చెందిన ఫైబర్ నెట్ ప్రాజెక్టును ప్రారంభించారు?**
ఎ) మధ్యప్రదేశ్ బి) ఆంధ్రప్రదేశ్
సి) బీహార్ డి) తెలంగాణ
27. **2018 జనవరి 1న తెలంగాణ పోలీస్‌శాఖ ప్రవేశపెట్టిన 'TSCOP' యాప్ ద్వారా ఎన్ని రకాల సేవలు అందుబాటులోకి రానున్నాయి?**
ఎ) 100 బి) 63 సి) 44 డి) 54
28. **సాయుధ బలగాల ప్రత్యేక అధికారాల చట్టాన్ని ఇటీవల ఏ రాష్ట్రంలో ఆరు నెలల పాటు పొడిగించారు?**
ఎ) త్రిపుర బి) నాగాలాండ్
సి) మణిపూర్ డి) మేఘాలయ
29. **పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో 700 మెగావాట్ల లక్ష్యంతో పాకిస్తాన్ ప్రభుత్వం 'ఆజాద్ పట్టాన్ జల విద్యుత్ కేంద్రం'ను ఏ నదిపై నిర్మిస్తోంది?**
ఎ) సింధు నది బి) జీలం నది
సి) స్వాత్ నది డి) కుర్రం నది
30. **ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్ 2017కి గాను వెలువరించిన 'శాంతి అనుకూల సూచి'లో భారత ర్యాంక్?**
ఎ) 90 బి) 163
సి) 106 డి) 123
31. **ఆంధ్రప్రదేశ్ నూతన డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్(డిజిపి)?**



ఎ) నండూరి సాంబశివరావు
బి) గౌతం సవాంగ్
సి) మాల కొండయ్య
డి) అరవిందరావు
32. **లైబీరియా నూతన అధ్యక్షుడు?**
ఎ) జార్జి వా
బి) చార్లెస్ టేలర్
సి) ఎలెన్ జాన్సన్ సర్లీఫ్
డి) విలియం టబ్‌మన్



ఎస్.మహిపాల్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

33. **కేర్‌రేటింగ్స్(క్రెడిట్ రేటింగ్స్ అండ్ రీసెర్చ్)-2017 నివేదిక ప్రకారం ప్రపంచంలో అత్యధిక నిరర్థక ఆస్తులు కలిగిన దేశం గ్రీసు, కాగా భారత్ ర్యాంక్?**
ఎ) 18 బి) 35
సి) 14 డి) 5
34. **దేశ చరిత్రలో తొలిసారి ప్రపంచ చెస్ టోర్నీకి ఆతిథ్యం ఇవ్వడం ద్వారా ప్రాముఖ్యం పొందిన దేశం?**
ఎ) లిబియ బి) ఖతార్
సి) సౌదీ అరేబియా డి) ఘనా
35. **2018 జనవరి 1 నుంచి VAT(వాల్యూ ఆడెడ్ ట్యాక్స్)ను ప్రవేశపెట్టిన దేశాలు?**
ఎ) సౌదీ అరేబియా, యుఎఇ బి) కెన్యా, దక్షిణాఫ్రికా
సి) గ్రీసు, వెనిజులా డి) ఇథియోపియా, గ్రీసు
36. **2017 డిసెంబర్ 26న భారత్ ఏ దేశానికి 1 మిలియన్ డాలర్ల మానవతాపరమైన వైద్య సహాయం అందించాలని నిర్ణయించింది?**
ఎ) గ్రీసు బి) యెమన్
సి) మయన్మార్ డి) శ్రీలంక
37. **జింబాబ్వే నూతన ఉపాధ్యక్షుడు?**
ఎ) అబ్దుల్లాహి హర్షాజో బి) ఒమర్-అల్-బషీర్
సి) సెబాస్టియన్ పినెరా డి) కాన్‌స్టాంటినో చివేగా
38. **మాలి నూతన ప్రధాని?**
ఎ) ఇబ్రహిం కేయిత బి) బౌబయ్ మైగా
సి) మిచెల్లి బాచ్‌లెట్ డి) సెబాస్టియన్ పినెరా

సమాధానాలు

1) సి	9) ఎ	17) బి	25) డి	33) డి
2) ఎ	10) బి	18) బి	26) బి	34) సి
3) సి	11) డి	19) ఎ	27) డి	35) ఎ
4) బి	12) బి	20) బి	28) బి	36) బి
5) డి	13) సి	21) ఎ	29) బి	37) డి
6) డి	14) బి	22) డి	30) ఎ	38) బి
7) ఎ	15) ఎ	23) సి	31) సి	
8) బి	16) బి	24) సి	32) ఎ	

ఫెలోషిప్

సెంటర్ ఫర్ ఎయిర్‌బోర్న్ సిస్టమ్స్

బెంగళూరులోని డీఆర్‌డీఓ-సెంటర్ ఫర్ ఎయిర్‌బోర్న్ సిస్టమ్స్ జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
జూనియర్ రీసెర్చ్ ఫెలో: 15
విభాగాలు: ఏరోడైనమిక్స్, స్ట్రక్చరల్ డిజైన్ అనాలసిస్, రాడార్ ఇంజనీరింగ్, కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, నెట్‌వర్కింగ్ & డిస్‌ప్లే సిస్టమ్స్, మిషన్ కంప్యూటర్, థర్మల్ మేనేజ్‌మెంట్.
అర్హత: బిఇ/బిటెక్/ఎంఇ/ఎంటెక్(ఎలక్ట్రానిక్స్/ఇసిఇ/ఎలక్ట్రికల్ ఇన్‌స్ట్రుమెంటేషన్/ఇఇఇ/సిఎస్ఇ/ ఇన్ఫర్మేషన్ సైన్స్/ఏరోనాటిక్స్/మెకానికల్ ఇంజనీరింగ్). నెట్/గేట్ అర్హత ఉండాలి.
వయోపరిమితి: 28 సంవత్సరాలు మించకూడదు
ఫెలోషిప్: రూ.25,000 **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్
ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా **చివరి తేదీ:** 2018 జనవరి 19
చిరునామా: The Director, Centre for Airborne Systems (CABS), DRDO, Ministry of Defence, Belur, Yemlur PO., Bengaluru - 560 037.
వెబ్‌సైట్: https://www.drdo.gov.in

టిఫర్ వీఎస్ఆర్‌పి-2018

ముంబైలోని టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్(టిఫర్) సమ్మర్ ప్రోగ్రాంలో రీసెర్చ్ కోసం దరఖాస్తులు కోరుతోంది.
ప్రోగ్రాం: విజిటింగ్ స్టూడెంట్స్ రీసెర్చ్ ప్రోగ్రాం
కాల వ్యవధి: 2018 మే 7 నుంచి జూలై 4 వరకు
స్టయిపెండ్: నెలకు రూ.7000
అర్హత: ఆయా కోర్సుల్లో ప్రస్తుతం చదువుతున్న డిగ్రీ లేదా పీజీ విద్యార్థులు
ఎంపిక: అకడమిక్ మెరిట్, రైటప్, రిఫరీ నివేదిక ఆధారంగా **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్
చివరి తేదీ: 2018 ఫిబ్రవరి 28
వెబ్‌సైట్: http://www.tifr.res.in

ఎన్ఐపిజిఆర్

న్యూఢిల్లీలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ జినోమ్ రీసెర్చ్ సీనియర్ రీసెర్చ్ ఫెలో భర్తీకి దరఖాస్తు కోరుతోంది.
సీనియర్ రీసెర్చ్ ఫెలో: 01
అర్హత: ఎమ్మెస్సీ(లైఫ్ సైన్సెస్/బయో టెక్నాలజీ/ బయో ఇన్‌ఫర్మాటిక్స్/మాలిక్యూలర్ బయాలజీ)
అనుభవం: సంబంధిత విభాగంలో రెండేళ్ల అనుభవం ఉండాలి. **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్
చివరి తేదీ: 2018 జనవరి 12
చిరునామా: Dr. Swarup Kumar Parida, Scientist, NIPGR. Aruna Asraf Ali Mrag, P.O. Box No. 10531, New Delhi - 110067.
వెబ్‌సైట్: http://www.nipgr.res.in/careers

భారతదేశంలో జనగణనను ఎవరు నిర్వహిస్తారు?

పాఠం-5

భారతదేశ నదులు, నీటి వనరులు

ఒక మార్కు ప్రశ్నలు

1. భారద నదీ వ్యవస్థ ఏ అంశాలకు అనుగుణంగా రూపొందింది?

జ: భారతదేశ నదీ వ్యవస్థ భౌతిక అంశాలకు అనుగుణంగా రూపొందింది. అవి 1) హిమాలయాలు, 2) ద్వీపకల్ప పీఠభూమి, 3) గంగా - సింధూ మైదానం.

2. హిమాలయ నదులను జీవనదులని ఎందుకు పిలుస్తున్నారు?

జ: హిమాలయ నదులు జీవనదులు, సంవత్సరమంతా వీటిలో నీరు ఉంటుంది. వర్షపాతం, కరుగుతున్న మంచుతో నీరు అందడం వల్ల వీటిని జీవనదులుగా పిలుస్తున్నారు.

3. తుంగ భద్రానది పరీవాహక ప్రాంతాన్ని ఎలా విభజిస్తారు?

జ: తుంగభద్రానది పరీవాహక ప్రాంతాన్ని మూడుగా విభజిస్తారు. 1)కర్ణాటకలోని ఎగువ, మధ్య పరీవాహక ప్రాంతాలు, 2)ఆంధ్రప్రదేశ్‌లోని దిగువ పరీవాహక ప్రాంతం.

4. భూగర్భ జలాలకు సంబంధించిన చట్టాలు ఎందుకు ప్రస్తుత పరిస్థితులకు అనుకూలమైనవి కావు?

జ: భూగర్భ జలాల వినియోగం నామమాత్రంగా ఉన్న రోజుల్లో సంబంధిత చట్టాలను రూపొందించారు. దాంతో అవి నేటి కాలానికి అనువుగా లేవు.

5. 'వాటర్ షెడ్' పదాన్ని చర్చించండి.

జ: ఒక ఎత్తయిన ప్రాంతంలో ఒక వైపు నీటి ప్రవాహాలు ఒక నదిలోనూ, మరో వైపు నీటి ప్రవాహాలు మరో నదిలోనూ కలిస్తే దానిని 'వాటర్ షెడ్' అని అంటారు. ఈ నీటిని భూమిలోనికి ఇంకేలా చేయడానికి చెట్లు నాటవచ్చు. లేదా చెరువులు లాంటివి తవ్వించవచ్చు. అలా చేయడాన్ని 'వాటర్ షెడ్ అభివృద్ధి పథకం' అని అంటారు.

2 మార్కుల ప్రశ్నలు

1. హిమాలయ నదుల గూర్చి తెలపండి?

జ: హిమాలయ నదులు మూడు ముఖ్యమైన వ్యవస్థల కిందకు వస్తాయి. అవి గంగ, సింధూ, బ్రహ్మపుత్ర నదులు. ఈ నదులు దాదాపు ఒకే ప్రాంతంలో కొన్ని కిలోమీటర్ల వ్యత్యాసంతో పుట్టి పర్వత శ్రేణుల వల్ల వేరు అయ్యాయి. అవి మొదట పర్వతాల ప్రధాన అక్షానికి సమాంతరంగా ప్రవహిస్తాయి. తరవాత ఒక్కసారిగా అవి దక్షిణానికి మలుపు తిరిగి ఎత్తయిన పర్వత శృంఖలాలను కోసుకుంటూ ఉత్తర భారత మైదానాలను చేరుకుంటాయి. ఈ క్రమంలో ఇవి లోతైన v ఆకారపు లోయలను ఏర్పరిచాయి. ఇది సింధు, బ్రహ్మపుత్ర నదుల్లో బాగా కనిపిస్తుంది.

2. అవపాతం అంటే ఏమిటి?

జ: అవపాతం అంటే వర్షం ఒక్కటే కాకుండా వడగళ్లు, హిమం, పొగమంచు కూడా ఉంటాయి. అవపాతం అన్ని సంవత్సరాలు ఒకేలా కాకుండా ఏటా మారుతూ ఉంటుంది. అవపాతం సగటును పరిగణనలోకి తీసుకుంటారు.

3. హివారే బజారులో నాలుగు ముఖ్యమైన నిషేధాలు ఏవి?

జ: మహారాష్ట్రలో ఆదర్శ గ్రామ పథకాన్ని మొదలు పెట్టిన పుడు గ్రామాల ఎంపికకు కొన్ని షరతులు పెట్టారు. దీంట్లో ముఖ్యమైన నాలుగు నిషేధాలు ఉన్నాయి. 'రాలే గావ్ సిద్ధి' సాధించిన విజయంతో అవి ప్రఖ్యాతి గాంచాయి. అవి..చెట్లను నరకడం నిషేధం, పశువులను స్వేచ్ఛగా మేయడానికి వదలడం నిషేధం, మత్తు పానీయాల నిషేధం, అధిక సంతానం నిషేధం. అంతే కాకుండా ప్రజలు కొంత శ్రమదానం కూడా చెయ్యాలి. భూమిలేని పేదలకు దీని నుంచి మినహాయింపు ఉంది.


4. పుట్టుక ఆధారంగా మనదేశ నదీ జలవ్యవస్థను వర్గీకరించండి.

జ: పుట్టుక ఆధారంగా మనదేశ నదీ జల వ్యవస్థను రెండుగా విభజించవచ్చు. అవి:1)హిమాలయ నదులు, 2)ద్వీపకల్ప నదులు. **హిమాలయ నదులు:** వీటిలో నీళ్లు ఉంటాయి. వర్షపాతం, కరుగుతున్న మంచుతో నీళ్లు అందడం వల్ల జీవనదులుగా పిలుస్తున్నారు. ఉదా: గంగా, సింధు, బ్రహ్మపుత్ర మొదలైనవి.

ద్వీపకల్ప నదులు: ద్వీకల్ప నదుల్లో సంవత్సరమంతా నీరు ఉండదు. ఇవి వర్షం మీద ఆధారపడి ఉంటాయి.

ఉదా: గోదావరి, కృష్ణా, కావేరి, మహానది మొదలైనవి

5. పటాన్ని పరిశీలించి కింది ప్రశ్నలకు జవాబులు రాయండి?



పటం

1. హిమాలయాల్లో పుట్టి గంగానదిలో కలిసే ఉపనదు లేవి?
2. బ్రహ్మపుత్ర నదిని టిబెట్‌లో ఏ పేరుతో పిలుస్తారు?
3. ద్వీకల్ప పీఠభూమిలో పుట్టి గంగానదిలో కలిసే ఉపనదులు ఏవి?
4. గంగానది ఏయే రాష్ట్రాల ద్వారా ప్రవహిస్తోంది?

సమాధానాలు:

1) గోమతి, గండక్, కోసి, ఘగ్గర్ మొదలైన ఉపనదులు
2) బ్రహ్మపుత్ర నదిని టిబెట్‌లో సాంగ్‌పో నది అని పిలుస్తారు
3) చంబల్, బేత్వా, ధమ్సా, సోన్ మొదలైనవి ద్వీపకల్ప పీఠభూమిలో పుట్టి గంగానదిలో కలిసే ఉపనదులు
4) గంగానది ఉత్తరాఖండ్, ఉత్తర ప్రదేశ్, బీహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల ద్వారా ప్రవహిస్తోంది

4 మార్కుల ప్రశ్నలు

1. మీ ప్రాంతంలో భూగర్భ జలాలు అడుగంటి పోయాయి. ఏయే కారణాల వల్ల ఇలా జరిగిందని నీవు భావిస్తున్నావు?

జ: 1) భూగర్భ జలం ప్రధాన జలవనరుగా ఉన్నది
2) భూగర్భ జలాలు అక్కడికి చేరుకునే వాటి కంటే ఎక్కువ మొత్తంలో వాటిని తోడి వేస్తున్నారు.
3) పర్యవసానంగా ఎక్కువ లోతుకు బోరుబావులను తవ్వుతున్నారు
4) భూగర్భ జలాలను వ్యవసాయానికి ఎక్కువగా ఉపయోగిస్తున్నారు.
5) పారిశ్రామిక, గృహ అవసరాలకు కూడా భూగర్భ జలాలను ఎక్కువగా వినియోగిస్తున్నారు.
6) అడవుల నరికివేత వల్ల కూడా భూమిలోకి ఇంకే నీటి పరిమాణం తగ్గుతుంది.
7) ప్లాస్టిక్ వ్యర్థాలను ఎక్కువగా భూమి మీద వదలడం వల్ల భూమిలోకి నీరు ఇంకే స్థాయి తగ్గి, భూగర్భ జల మట్టాలు తగ్గిపోతున్నాయి.
8) ఇంకుడు గుంతలను సరిగా వినియోగించకపోవడం మొదలైన కారణాల వల్ల భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయి.

పాఠం-6 ప్రజలు

ఒక మార్కు ప్రశ్నలు

1. భారతదేశంలో జనగణనను ఎవరు నిర్వహిస్తారు?

జ: సెన్సస్ ఆఫ్ ఇండియా అనే కేంద్ర ప్రభుత్వ సంస్థ జనగణన, సేకరణ, నమోదు, విశ్లేషణ మొదలైన కార్యక్రమాలను నిర్వహిస్తుంది.

2. భారతదేశ అక్షరాస్యత ఎంత?

జ: భారతదేశ అక్షరాస్యత: 74.04%, పురుషుల అక్షరాస్యత:82.14%, స్త్రీల అక్షరాస్యత: 65.46%

3. జనాభా మార్పును ప్రభావితం చేసే అంశాలు ఏవి?

జ: 1) జననాలు 2)మరణాలు 3)వలసలు

4. 2011లో భారతదేశ జనాభా వృద్ధి శాతం ఎంత?

జ: 2011లో భారతదేశ జనాభా వృద్ధిశాతం : 17.58%

5. భారతదేశంలో అత్యధిక జన సాంద్రత గల రాష్ట్రం ఏది?

జ: అత్యధిక జన సాంద్రత గల రాష్ట్రం - పశ్చిమ బెంగాల్(904)

6. భారతదేశంలో అత్యల్ప జనసాంద్రత గల రాష్ట్రం ఏది?

జ: అత్యల్ప జనసాంద్రత గల రాష్ట్రం - అరుణాచల్ ప్రదేశ్(13)

7. ఆంధ్ర ప్రదేశ్‌లో అత్యధిక జన సాంద్రత గల జిల్లా ఏది?

జ: ఆంధ్రప్రదేశ్‌లో అత్యధిక జనసాంద్రత గల జిల్లా - కృష్ణా(519)

8. ఆంధ్రప్రదేశ్‌లో అత్యల్ప జన సాంద్రతగల జిల్లా ఏది?

జ: ఆంధ్రప్రదేశ్‌లో అత్యల్ప జన సాంద్రతగల జిల్లా - వైఎస్ఆర్ కడప జిల్లా(188)

9. జనాభా వృద్ధి శాతం అంటే ఏమిటి?

జ: జనాభా వృద్ధి శాతం చాలా ముఖ్యమైన అంశం. దీనిని సంవత్సరానికి శాతంలో లెక్కగడతారు. ఉదాహరణకు సంవత్సరానికి 2% వృద్ధి అంటే అంతకు ముందు సంవత్సరంలో ఉన్న ప్రతి వంద మందికి ఇద్దరు చొప్పున జనాభా పెరిగిందన్నమాట. ఇది చక్రవడ్డీలాగా ఉంటుంది. దీనిని వార్షిక వృద్ధి శాతం అంటారు.

10. లింగ నిష్పత్తిని ఎలా లెక్కిస్తారు?

జ: ప్రతి 1000 మంది పురుష జనాభాకు ఉండే స్త్రీల జనాభా ఆధారంగా లింగ నిష్పత్తిని లెక్కిస్తారు.

11. మనదేశంలో గత దశాబ్దకాలంలో మరణాల శాతం తగ్గడానికి గల ప్రధాన కారణమేమిటి?

జ: 1.మెరుగైన వైద్య సేవలను ప్రజలకు అందించడం వల్ల
2.వైద్య విధానంలో ఆధునిక సౌకర్యాల వినియోగం వల్ల
3.విద్య, సైన్స్, సాంకేతిక పరిజ్ఞానం పెరిగి, ప్రజల జీవన ప్రమాణం మెరుగవడం వల్ల

2 మార్కుల ప్రశ్నలు

1. దేశ జనాభాను వయసుల వారీగా వర్గీకరించి వివరించండి.

జ: భారతదేశ జనాభాను ప్రధానంగా మూడు వయసుల వర్గాలుగా విభజించారు. అవి...
1) పిల్లలు(సాధారణంగా 15 సంవత్సరాల లోపువారు) సంరక్షణను కుటుంబం చూసుకుంటుంది.
2) పనిచేసే వయసు(15-59 సంవత్సరాలు) సాధారణంగా సమాజంలో పనిచేసే జనాభా ఇది. వీరు పునరుత్పత్తి వయసులో కూడా ఉంటారు.
3) వృద్ధులు(59 సంవత్సరాలు పైబడిన వారు) వృద్ధాప్యంలో మద్దతు కోసం ఈ వయసు తమ కుటుంబాలపై ఆధారపడి ఉంటారు.

2. భారతదేశ జనసాంద్రత హెచ్చు తగ్గులకు కారణ మేమిటి?

జ: 2011లో భారతదేశ జన సాంద్రత చదరపు కిలోమీటరుకి 382 వ్యక్తులు. ఈ సాంద్రతలో తేడాలు పశ్చిమబెంగాల్‌లో 904 నుంచి అరుణాచల్ ప్రదేశ్‌లో 13 వరకు ఉన్నాయి. అస్సాం, ద్వీపకల్ప ప్రాంత అనేక రాష్ట్రాల్లో జనసాంద్రత ఒక మాదిరిగా ఉంది. భూభాగం కొండలు, రాళ్లతో ఉండటం, ఒక మోస్తరు కాని నేలలు ఈ ప్రాంతంలోని జనసాంద్రతను ప్రభావితం చేశాయి. ఉత్తర మైదానాలు, కేరళలో చదునైన మైదానాలు, సారవంతమైన నేలలు, అధిక వర్షపాతం ఫలితంగా అధిక నుంచి చాలా అధిక జనసాంద్రత ఉంది.

3. కింది పేరాగ్రాఫ్‌ను చదివి ప్రశ్నకు సమాధానం ఇవ్వండి.

జ: 'ఆడపిల్ల కంటే మగపిల్లవాడు పుట్టాలని కోరుకునే వారు ఎక్కువ అవుతున్నారు. ఫలితంగా 'లింగ వివక్ష' భారతదేశంలో ఇప్పట్లో పోయే సూచనలు కనిపించడం లేదు. మగపిల్లలకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు దాంతో మగపిల్లల్లో కంటే ఆడపిల్లల్లో మరణాల శాతం ఎక్కువగా ఉంది. అనేక కుటుంబాలు ఆడపిల్లలను భారంగా భావిస్తాయి. మహిళల పట్ల ఈ వివక్షను తగ్గించడానికి బలమైన శక్తిగా మహిళల చదువు ఉపయోగపడుతుంది".



కె.తులసిలక్ష్మి
సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలు

ప్రశ్న: లింగ నిష్పత్తిలోని తేడాల కారణంగా సమాజంపై పడే ప్రభావాలను పేర్కొనండి?

జ: 1) ఆడపిల్లల సంఖ్య తగ్గిపోతుంది
2) మగ పిల్లలందరికీ వివాహాలు జరిగే అవకాశాలు భవిష్యత్తులో తగ్గుతాయి.
3) కుటుంబ వ్యవస్థ దెబ్బతింటుంది
4) లింగ వివక్ష సమాజంలో పెరుగుతోంది
5) సమాజంలో నేర స్వభా వం పెరిగిపోతుంది.


4 మార్కుల ప్రశ్నలు

1. భారతదేశ జనగణన గూర్చి వివరింపుము?

జ: భారత దేశంలోని జనాభాకి సంబంధించిన సమాచారాన్ని 'సెన్సస్ ఆఫ్ ఇండియా' అందిస్తుంది. జనాభా అంతటికి సంబంధించిన సమాచారాన్ని పద్ధతి ప్రకారం సేకరించి, నమోదు చేయడాన్నే జనగణన అంటారు. పదేళ్లకు ఒకసారి భారతదేశంలోని ప్రజల సమాచారాన్ని సేకరిస్తారు. ఈ పని చేసే వాళ్లు ప్రతి ఊరు, పట్టణం, నగరంలోని ప్రతి ఇంటికి వెళ్లి అందులో ఉంటున్న వాళ్ల వివరాలు సేకరిస్తారు. ప్రజల వయసు, వృత్తి, ఇంటిరకం, చదువు, మతం వంటి అనేక వివరాలను జనగణన అందిస్తుంది. 'సెన్సస్ ఆఫ్ ఇండియా' అనే కేంద్ర ప్రభుత్వం సంస్థ ఈ సమాచార సేకరణ, నమోదులను నిర్వహిస్తుంది.

భారతదేశంలో జనగణన: భారతదేశంలో మొదటి జనగణన 1872లో జరిగింది. అయితే మొదటి సంపూర్ణ జనగణన 1881లో జరిగింది. అప్పటి నుంచి ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి క్రమం తప్పకుండా జనగణనను చేపడుతున్నారు. 2011లో భారతదేశ జనాభా 1, 21, 01,93,422. ఈ 121 కోట్ల జనాభాలో 62,37,24,248 మంది పురుషులు, 58,64,69,174 మంది స్త్రీలు ఉన్నారు.

2. కింది గ్రాఫ్ ఆధారంగా ప్రశ్నలకు జవాబులు రాయండి.



ప్రశ్నలు

1) లింగ నిష్పత్తిలో 1951 నుంచి నీవు ఎలాంటి మార్పులు గమనించావు?
2) ఏ సంవత్సరంలో స్త్రీల సంఖ్య తక్కువగా ఉంది?
3) స్త్రీల సంఖ్య తగ్గడాన్ని నివారించడానికి ఏమి చేయాలి?
4) స్త్రీ, పురుష నిష్పత్తి అంటే ఏమిటి?

జవాబులు:

1) 1951 నుంచి 1971 వరకు స్త్రీ, పురుష నిష్పత్తి తగ్గుతూ వచ్చి, 1991 నుంచి క్రమేపీ పెరుగుతూ వచ్చింది.
2) 1991 సంవత్సరంలో స్త్రీల సంఖ్య తక్కువగా ఉంది.
3) ప్రకృతిలో స్త్రీ, పురుషులు సమానమే అనే భావనను ప్రచారం చేయాలి
4) జనాభాలో ప్రతి 1000 మంది పురుషులకు ఎంతమంది స్త్రీలు ఉన్నారో తెలియజేసే నిష్పత్తి స్త్రీ పురుష నిష్పత్తి.

షెల్టర్ కోసం వినతి

బారామణి (కురుపాం రూరల్), జనవరి 3 : బారామణి కూడలిలో బస్ షెల్టర్ లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల రస్తాకుంటుబాయి-పొడి, నాగర-బారామణి రహదారిని నిర్మించారు. ప్రస్తుతానికి అధిక సంఖ్యలో ఆటోలు తిరుగుతున్నాయి. ఆర్టీసీ సర్వీసులు ప్రారంభించాల్సి ఉంది. అయితే ఎటువంటి షెల్టర్ లేకపోవడంతో ప్రయాణికులు చెట్ల కింద కాలక్షేపం చేస్తున్నారు.


బస్ షెల్టర్ లేక అవస్థలు

మూడు ఏకలవ్య పాఠశాలలు నేడు ప్రారంభం

పార్వతీపురం, జనవరి 3: ఐటీడీఏ పరిధిలో మక్కువ, పాచిపెంట, కురుపాం మండలాలకు మంజూరైన ఏకలవ్య పాఠశాలలను గురువారం ప్రారంభించనున్నారు. పాచిపెంట మండలం గురువునాయుడుపేట, మక్కువ మండలం వైఎస్ వలస, కురుపాం మండలానికి మంజూరైన ఏకలవ్య పాఠశాలలను పార్వతీపురం గురుకుల పాఠశాలల్లో తాత్కాలికంగా ప్రారంభించనున్నారు. ఈ మూడు పాఠశాలలను ఐటీడీఏ పీవో ఆధ్వర్యంలో గురువారం ప్రారంభిస్తారని డీడీ నారాయణుడు బుధవారం చెప్పారు. ఈ పాఠశాలలు ప్రస్తుతం పరాయి పంచలో ఉంటాయి.

తురకనాయుడువలసలో జన్మభూమి రసాభాస

▸▸ వెళ్లిపోయిన అధికారులు ▸▸ ప్రతిజ్ఞ లేదు

టీఎన్ వలస (జియ్యమ్మవలస), జనవరి 3 : తురకనాయుడువలసలో జన్మభూమి రసాభసాగా మారింది. ఆది నుంచి ప్రభుత్వ తీరుపై ప్రజలు మండిపడి అధికారులను నిలదీసే ప్రయత్నం చేశారు. ఒకానొక దశలో ప్రజాప్రతినిధుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. అధికారులు కొందరు కార్యక్రమాన్ని వదిలి వెళ్లిపోయారు. జన్మభూమి ప్రతిజ్ఞ చేయడమే లేకపోవడం గమనార్హం. జన్మభూములు వలన ఎటువంటి ప్రయోజనం లేదని ఆరోపించారు. కాగా కుదుమ పంచాయతీలో ఏపీ స్విచ్ ఏర్పాటు చేయమని గత నాలుగు జన్మభూముల్లో కోరినా ఫలితం లేకపోయిందని ఏఎంసీ మాజీ చైర్మన్ డొంకాడ రామకృష్ణ జన్మభూమిలో నిల దీశారు. ప్రజలు విద్యుత్‌శాఖను గత నాలుగేళ్లుగా కోరుతూనే ఉన్నామని, అయినా కనీసం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఎవరైనా చనిపోతేనే పట్టిం చుకుంటారా? అని రైతులు నిల దీశారు. దీనికి ప్రత్యే కాధికారి సాల్మాన్‌రాజు కలుగజేసుకుని 10 రోజుల్లో సమస్య పరిష్క రించాలని విద్యుత్‌శాఖను ఆదేశించారు. తరువాత 2017లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు నిర్వహించిన మహిళా సంఘాలకు హమాలీ చార్జీలు రావడం లేదని ధ్వజమెత్తారు. వడ్డీ లేని రుణాలని చెబుతున్నా రు కానీ, వడ్డీ కట్టుకోవలసి వస్తోందని మహిళా సంఘాలు ఐకేపీ అధికారులను నిలదీశారు.


తురకనాయుడువలసలో గొడవపడుతున్న దృశ్యం

మినీ రేషన్ డిపో లేనట్టేనా?

▸▸ నిరుపయోగంగా ఉన్న భవనం ▸▸ 650 మంది గిరిజనులకు అవస్థలు


దండుసూరగూడలో నిర్మించిన భవనం

దండుసూరగూడ(కురుపాం రూరల్), జనవరి 3: మూడేళ్ల క్రితం దండుసూరగూడలో రూ. 5 లక్షలు వెచ్చించి మినీ రేషన్ డిపో కోసం భవనాన్ని నిర్మించి నిరుపయోగంగా వదిలేశారు. ఎంతో సదుద్దేశంలో గిరిజనులకు రేషన్ అందుబాటులోకి తేవాలని గత ప్రభుత్వం నిర్మించిన భవనాన్ని ప్రస్తుతం ప్రభుత్వం పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందని గిరిజన సంఘాలు ఆరోపిస్తున్నాయి. గిరిజనులపై ప్రస్తుత ప్రభుత్వం చూపుతున్న కపట ప్రేమకు ఇది మచ్చుతునకని ప్రజలు భావిస్తున్నారు. లక్షలు ఖర్చుచేసి గిరిజనులకు సరుకులు అందుబాటులోకి తేవడానికి శాశ్వత భవానాన్ని నిర్మించారు. అయితే ఈ ప్రభుత్వం ఆ భవాన్ని ఉపయోగించకపోగా సరుకులు కూడా సరిగి ఇవ్వడంలేదని గిరిజనులు వాపోతున్నారు. గిరిజనులకు సరుకులు అందుబాటులో లేకుండా చెయ్యడానికి దీన్ని ప్రారంభించడంలేదని వారు ఆరోపిస్తున్నారు. ఇటీవల ఈ భవనం సామగ్రి దొంగిలించేందుకు కొందరు ప్రయత్నం చేశారు. గ్రామస్థులు కేకలు వేయడంతో దొంగలు పారిపోయారు. ప్రస్తుతం డిపో భవనం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. నీలకంఠాపురం డిపోలోని 36 గ్రామాలకు చెందిన 1023 కార్డుదారులకు సరుకులు ఇవ్వడంలో తీవ్ర జాప్యం అవుతున్న నేపథ్యంలో ప్రజల కోరిక మేరకు గత ప్రభుత్వం ఈ సదుపాయాన్ని కలుగజేసింది. గంగన్న దొరవలస, కోసమానుగూడ, నాయుడుగూడ, దండుసూరగూడ, నడుంగూడ, వలసగూడ, ఊసకొండ, దబ్బమానుగూడ, కుంభనాయుడు గూడ గ్రామాలకు చెందిన 377 మంది లబ్ధిదారులకు ఈ భవనంలో రేషన్ ఇవ్వడానికి గత ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసింది. ప్రస్తుత ప్రభుత్వం దాన్ని తుంగలో తొక్కడంతో ఈ గ్రామాల ప్రజలు గత మూడేళ్లుగా యథావిధిగా నీలకంఠాపురం డిపోకు వెళ్లి స రుకులు కోసం నానా అగచాట్లు పడుతున్నారు.


దొంగలు తవ్విన కిటికీ

టీఎన్ వలస డీలర్‌పై ఫిర్యాదుల

టీఎన్ వలస (జియ్యమ్మవలస), జనవరి 3 : టీఎన్ వలస డీలర్‌పై జన్మభూమిలో ప్రజలు ఫిర్యాదు చేశారు. సంక్రాంతి సరుకులకు రూ. 10 చొప్పున వసూలు చేసున్నారన్నారు.. బియ్యం తూకంలో కుటుంబానికి కేజీ తక్కువ ఇస్తున్నారని ప్రత్యేకాధికారి సాల్మాన్‌రాజుకు మూకుమ్మడిగా ఫిర్యాదు చేశారు. వెంటనే డీలర్ రత్నం భర్త సింహాచలంను దీనిపై బహిరంగంగా సమాధానం చెప్పాలని అన్నారు. అవినీతికి పాల్పడుతున్న డీలర్‌పై తక్షణమే దర్యాప్తు నిర్వహించి చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ కేవీఎస్ భాస్కరరావును ఆదేశిస్తానని అన్నారు. దీనిపై సింహాచలం సమాధానమిస్తూ పంచాయతీలో 486 రేషన్ కార్డులు ఉన్నాయని, జీసీసీలోనే బస్తాకు రెండు కేజీల వరకు తరుగు ఉంటుందన్నారు. దీనికి నేనేమి చేయలేకపోతున్నానని సింహాచలం ఆవేదన వ్యక్తం చేశారు.

సమస్యలు పరిష్కారానికే జన్మభూమి

సుంకి (గరుగుబిల్లి), జనవరి 3: సమస్యలు పరిష్కారానికే జన్మభూమి నిర్వహిస్తున్నట్టు తహసీల్దార్ సీహెచ్ రాధాకృష్ణమూర్తి అన్నారు. బుధవారం సుంకి, సంతోషపురం గ్రామాల్లో జన్మభూమి నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వినతులు అందిస్తే పరిష్కారం చేయడానికి ప్రయత్నిస్తామన్నారు. అనంతరం నిర్వాసితుల సమస్యలను తహసీల్దార్ దృష్టికి సర్పంచ్ కరణం సునీత, రవీంద్రలు తీసుకువెళ్లారు. పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకున్నా నేటికీ మంజూరు కాలేదని పలువురు మహిళలు ఆవేదన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంబటి నారాయణమ్మ, గౌరునాయుడు, ఎంపీటీసీ సభ్యులు మంత్రబుడ్డి పార్వతి, అధికారులు పాల్గొన్నారు.

పోషక పదార్థాలతోనే ఆరోగ్యం

▸▸ ఐసీడీఎస్ పీవో విజయగౌరి

చిలకాం (గరుగుబిల్లి), జనవరి 3 : పోషక పదార్థాలతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్య పడుతుందని పార్వతీపురం ఐసీడీఎస్ పీవో కేతిరెడ్డి విజయగౌరి అన్నారు. బుధవారం జన్మభూమిలో భాగంగా సుంకి, నాగూరు, చిలకాం, సంతోషపురం గ్రామాల్లో గర్భిణిలకు సీమంతాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారుల్లో పోషక విలువలు లోపించకుండా తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జి.ఉషాసరస్వతి, వైస్ ఎంపీపీ డి.ధనుంజరావు, ఎంపీడీవో జి.పార్వతి, ఎంపీటీసీ సభ్యురాలు పట్టా త్రివేణి, నీటి సంఘం అధ్యక్షుడు పట్టా లక్ష్మణరావు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు వంగపండు వెంకటరమణమ్మ, నల్ల గౌరమ్మ పాల్గొన్నారు.


చిలకాం, సుంకి గ్రామాల్లో సీమంతాలు నిర్వహిస్తున్న ఐసీడీఎస్ పీవో

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

▸▸ మాజీ ఎమ్మెల్యే జనార్దన్‌థాట్రాజ్


నాగూరులో రైతు రుణమాఫీ పత్రాలను అందిస్తున్న దృశ్యం

నాగూరు (గరుగుబిల్లి), జనవరి 3: ప్రజా సంక్షేమమే ధ్యేయమని మాజీ ఎమ్మెల్యే వీటీ జనార్దన్ థాట్రాజ్ అన్నారు. బుధవారం నాగూరులో జన్మభూమి నిర్వహించారు. సమావేశానికి సర్పంచ్ అక్కేన మధుసూదనరావు అధ్యక్షత వహించారు. జనార్దన్ థాట్రాజ్ మాట్లాడుతూ ప్రజలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువస్తే పరిష్కారం చేస్తారన్నారు. కార్యక్రమంలో నోడల్ అధికారి బి.పాండురంగ, ఎంపీపీ బి.ఉషాసరస్వతి, జడ్పీటీసీ సభ్యురాలు ఎ.జగదీశ్వరి, వైస్ ఎంపీపీ ద్వారపురెడ్డి ధనుంజయరావు, మాజీ ఎంపీపీ మర్రాపు పురుషోత్తంనాయుడు, ఎంపీడీవో జి.పార్వతి, ఎంపీటీసీ సభ్యులు పట్టా త్రివేణి, నీటి సంఘం అధ్యక్షుడు పట్టా లక్ష్మణరావు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇళ్లు, పింఛన్లు

ఒబ్బంగి (కురుపాం రూరల్), జనవరి 3: ఒబ్బంగిలో గురువారం జన్మభూమి సభల్లో ఎమ్మెల్సీ శత్రుచర్ల విజయరామరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మండలంలో మంచి అధికారులు ఉన్నారని, వారితో పనులు చేయించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి రమణమూర్తి, ఎంపీడీవో పైడితల్లి, తెలుగుదేశం పార్టీ కన్వీనర్ ఎ. కోటేశ్వరరావు పాల్గొన్నారు.


గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ విజయరామరాజు

సంక్షిప్తం


పురుగుల బెల్లాన్ని చూపిస్తున్న మహిళలు

చంద్రన్న కానుకల్లో పురుగులు పట్టిన బెల్లం

కురుపాం రూరల్, జనవరి 3 : మండలంలో పంపిణీ చేస్తున్న చంద్రన్న కానుకలు నాసిరకంగా ఉన్నాయని లబ్ధిదారులు విమర్శిస్తున్నారు. బెల్లం నీరుగారిపోవడమే కాకుండా పురుగులు పట్టింది. పురుగులు పట్టిన బెల్లంతో వంటలు చేసుకుని పండగ చేసుకోవాలా? అని కార్డుదారులు బాహాటంగా విమర్శిస్తున్నారు. తక్షణమే మండల స్థాయి అధికారులు స్పందించి ఇచ్చిన బెల్లం ప్యాకెట్లను వెనక్కి తీసుకుని మంచిది ఇవ్వాలని కోరుతున్నారు.


విద్యార్థుల విద్యా ప్రమాణాలను పరిశీలిస్తున్న ఎంఈవో

మెరురగైన బోధన అందించాలి

సుంకి (గరుగుబిల్లి), జనవరి 3 : ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన బోధన అందించాలని ఎంఈవో ఎన్.నాగభూషణరావు అన్నారు. బుధవారం సుంకి పాఠశాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉన్నతాధికారులు నిర్దేశించిన సమయానికి సిలబస్ పూర్తి చేయాలన్నారు. వెనుకబడిన వారిని గుర్తించి ప్రత్యేక బోధనకు శ్రద్ధ కనపర్చాలన్నారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. విద్యార్థినీ విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించేలా దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జన్మభూమితో ఫలాలు

తాళ్లడుమ్మ (జియ్యమ్మవలస), జనవరి 3 : తాళ్లడుమ్మ పంచాయతీ కేంద్రంలో సర్పంచ్ ముప్పర్తి లక్ష్మీబాయి అధ్యక్షతన జన్మభూమి కార్యక్రమంలో ఎమ్మెల్సీ, శత్రుచర్ల విజయరామరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు పథకాలు అందించడంలో ప్రభుత్వం ఖచ్చితమైన చర్యలు తీసుకుంటుందన్నారు. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి డాక్టర్ జి.లక్ష్మీశ మరుగుదొడ్ల వినియోగంపై ప్రజలకు వివరించారు. శాఖలవారీగా సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జన్మభూపమి ప్రత్యేకాధికారి బి.సాంబశివరావు, మాజీ ఎమ్మెల్యే వీటీ జనార్దన్ థాట్రాజ్ పాల్గొన్నారు.

నోరు తిరుగుతోందా?

How can a clam cram in a clean cream can?



సామెత

శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలు

ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న దాన్ని తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!

1.కొంగ
2.CRANE
3 बगुला




రంగులు వేయండి



పండగ సమయాల్లో వీధులు, పార్కులను కళ్లు మిరుమిట్లుగొలిపే లైట్లతో అలంకరించుకోవడం మనకు తెలుసు. కానీ ఫ్రెంచ్ రివెరాలో మాత్రం నిమ్మకాయలతో, నారింజ పండ్లతో పార్కులన్నీ అలంకరించి పండుగ చేసుకుంటారు. ఏటా అక్కడ జరిగే లెమన్ ఫెస్టివల్ కోసం ఇలా చేస్తుంటారు. ఈ ఫెస్టివల్‌ను చూడటానికి కొన్ని లక్షల మంది పర్యాటకులు అక్కడికి వెళ్తుంటారు.

కనువిందు చేసే లెమన్ ఫెస్టివల్





ఫ్రాన్స్‌లో జరిగే ముఖ్యమైన పండుగల్లో ఈ లెమన్ ఫెస్టివల్ ఒకటి. ఫార్ములా గ్రాండ్ 1 తరువాత ఫ్రెంచ్ రివెరాలో జరిగే రెండో అతి పెద్ద ఈవెంట్ ఈ లెమన్ ఫెస్టివల్. ప్రతి ఏటా ఫిబ్రవరిలో జరిగే ఈ వేడుకకు సుమారు 2 లక్షల 50 వేల మంది సందర్శకులు హాజరవుతారు. ఈ పండుగ ఈ మధ్య పుట్టిందేమీ కాదు. 1928 నుంచి ఈ ఫెస్టివల్‌ను జరుపుకుంటున్నారు. ఫిబ్రవరి 11 నుంచి మార్చి 1 వరకు జరిగే ఈ వేడుక కోసం కొన్ని వేల మంది కార్మికులు శ్రమించి పార్కులు, ఇతర ముఖ్యమైన స్థలాలన్నింటినీ అందంగా తీర్చిదిద్దుతారు. ఇందుకోసం 120 టన్నుల నిమ్మ పండ్లను ఉపయోగిస్తారట. నిమ్మ పండ్లు మాత్రమే కాకుండా ఆరెంజ్, గ్రేప్‌ఫ్రూట్ వంటి సిట్రస్ జాతికి చెందిన పండ్లను కూడా వాడతారు. అయితే ఎక్కువగా నిమ్మపండ్లే కనిపిస్తాయి. ఇలా అలంకరించిన పార్కులను చూడటానికి సందర్శకులను అనుమతిస్తారు. అత్యంత సుందరమైన తీర ప్రాంతం కలిగిన ఈ పట్టణాన్ని లెమన్ ఫెస్టివల్ జరిగే సమయంలో సందర్శించడానికి పర్యాటకులు ఆసక్తి చూపుతారు.

గోల్డెన్ ఫ్రూట్ పరేడ్

నారింజపండ్లు, నిమ్మపండ్లు రోడ్డుపై నీటివరదలా జారుకుంటూ వస్తే ఎలా ఉంటుంది? ఈ దృశ్యం చూడాలంటే గోల్డెన్ ఫ్రూట్ పరేడ్ చూడాల్సిందే. లెమన్ ఫెస్టివల్ జరిగే రోజుల్లో ప్రతి ఆదివారం మధ్యాహ్నం ఈ పరేడ్ నిర్వహిస్తారు. జానపద బృందాలు చేసే నృత్యాలు, అభిమానుల కోలాహలంతో ఈ పరేడ్ కన్నుల పండువగా ఉంటుంది. చివరి ఆదివారం రోజున పెద్ద ఎత్తున బాణసంచా కాలుస్తారు. గురువారం రోజుల్లో పరేడ్ రాత్రివేళ ఉంటుంది. ఈ ఫెస్టివల్‌ను మెంటన్ లెమన్ ఫెస్టివల్ అని కూడా అంటారు. ఎందుకంటే మెంటన్‌లోనే నిమ్మపండ్లు ఎక్కువ పండుతుంటాయి. మెంటన్ ఒక చిన్న పట్టణం. నైస్ పట్టణానికి 30 కి.మీల దూరంలో ఉంటుంది. ఇది యూరప్‌లో అత్యధికంగా నిమ్మపండ్లను పండిస్తున్న ప్రదేశంగా గుర్తింపు పొందింది.



పద్యం

నిక్కమైన మంచినీలమొక్కటి చాలు
తళుకు బెళుకు రాళ్లు తట్టెడేల
చాటుపద్యములను చాలదా ఒక్కటి?
విశ్వదాభిరామ వినురవేమ

భావం : జాతిరత్నం విలువ ఎన్నటికీ పూత అద్దిన రాళ్లకు రాదు. పనికిరాని వేల కవితల కన్నా మంచి నీతిని చాటే పద్యం ఒక్కటి చాలు.

జనరల్ నాలెడ్జ్

చంద్రునిపై కాలుపెట్టిన మొదటి వ్యక్తి ఎవరు?

సూక్తి

లేని గొప్పతనం ప్రదర్శిస్తే నీలో ఉన్న నిజమైన గొప్పతనం మరుగున పడిపోతుంది.

- గౌతమ బుద్ధుడు



చుక్కలు కలపండి



జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. ENHUR ►..............
2. NDGAIH ►..............
3. AKTIL ►..............
4. HAGKLOE ►..............
5. AADZ ►..............

జవాబులు

జంబ్లింగ్ వర్డ్స్ :
1. NEHRU
2. GANDHI
3. TILAK
4. GOKHALE
5. AZAD

జనరల్ నాలెడ్జ్ :
నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్

పొడుపు కథ :
దోమతెర


నేర్చుకుందాం! Anger = కోపం



పొడుపు కథ

ఎందరు ఎక్కినా విరగని మంచం

బొమ్మ గీయండి



మంచి మాట


అత్తరు దుకాణానికి వెళితే అక్కడ మనమేమీ కొనకపోయినా కొంత పరిమళాన్ని గ్రహిస్తాం.
ఉత్తముల సాహచర్యమూ అంతే!..



దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 3, 7, 4


మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): చిన్నారుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. చిట్ఫండ్లు, డిపాజిట్లపై ప్రతిఫలం అందుకుంటారు. ప్రముఖులతో వేడుకల్లో పాల్గొంటారు. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. ఆర్థిక విషయాల్లో సంకల్పం నెరవేరుతుంది.


వృషభరాశి: (ఏప్రిల్21-మే20): మార్పు కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. బదిలీల విషయంలో వ్యూహాత్మకంగా వ్యవహరించి లక్ష్యం సాధిస్తారు. బంధుమిత్రుల కలయికతో ఇంట్లో సందడిగా ఉంటుంది. ఇంటికి అవసరమైన వస్తువుల రవాణాకు అనుకూలం.


మిథునరాశి: (మే21-జూన్21): చెక్కులు, విలువైన డాక్యుమెంట్లు అందుకుంటారు. స్టేషనరీ, రవాణా, బోధన, ఏజెన్సీ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. సోదరీ సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. మిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది.


కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ప్రియతముల కోసం విలువైన వస్తువుల కొనుగోలు చేస్తారు. వేడుకల్లో పాల్గొంటారు. భాగస్వామ్యాలు లాభిస్తాయి. స్నేహ పరిచయాల ఆధారంగా ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.


సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. కొత్త ప్రాజెక్టుల ప్రారంభానికి అనుకూల సమయం. విందు, వినోదాలతో ఉల్లాసంగా గడుపుతారు. ఉద్యోగ సంస్థలు, పరిశ్రమలు, వైద్య రంగాల వారికి కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి.


కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): దూరంలో ఉన్న ప్రియతములు ఇల్లు చేరతారు. ప్రయాణాలు, చర్చలు, వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి. సినీ, రాజకీయ, న్యాయ రంగాల వారికి ఆర్థికంగా అనుకూలిస్తుంది. ప్రియతములకు సంబంధించి కీలక సమాచారం అందుకుంటారు.


తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వేడుకలకు ఏర్పాట్లు చేస్తారు. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. బంధు, మిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ప్రదర్శనలు, సభలకు అనుకూలం. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల వైఖరి గురించి ఆలోచిస్తారు.


వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఉద్యోగ, వ్యాపారాలకు సంబంధించిన శుభవార్త అందుకుంటారు. సోదరీ సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. పెద్దలతో సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. వృత్తి, ఉద్యోగాలకు సంబంధించిన కీలక సమాచారం లభిస్తుంది.


ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ప్రయాణాలకు అవసరమైన నిధులు సమకూర్చుకుంటారు. సంకల్పం ఫలిస్తుంది. వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. పెట్టుబడులకు సంబంధించిన వివరాలు సేకరిస్తారు.


మకరరాశి:(డిసెంబర్22-జనవరి21): బీమా వ్యవహారాలకు అనుకూలం. ఆర్థిక వ్యవహారాలపై స్పష్టమైన నిర్ణయానికి వస్తారు. ఆత్మావలోకనం చేసుకునేందుకు తగిన సమయం. పూర్వమిత్రులను కలుసుకుంటారు. మ్యూచ్యువల్ ఫండ్స్, బ్యాంకు లావాదేవీలు లాభిస్తాయి.


కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): సినీ, రాజకీయ రంగాల వారికి కొత్త పరిచయాలు లాభిస్తాయి. భాగస్వామి గురించి ఆలోచిస్తారు. లక్ష్య సాధనకు పరిచయాలు తోడ్పడతాయి. సమావేశాలు, బృందకార్యక్రమాల్లో పాల్గొంటారు. దూర ప్రాంతాల్లో ఉన్న వ్యక్తులతో అనుబంధం ఏర్పడుతుంది.


మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. వైద్యం, హోటల్, రిటైల్ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. ఆహార నియమాలు పాటిస్తారు. బంధుమిత్రులతో విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆస్పత్రులు సందర్శిస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

పీజీ..ఈజీ!

కొండకరకాం గ్రామం పంచాయతీలో 80 ఎకరాలు కేటాయించింది. అప్పటి నుంచి ఇక్కడే నడుస్తోంది. అయితే కొద్ది కోర్సులనే నిర్వహిస్తున్నారు. ఇటీవల ఏయూ ప్రాంగణ ప్రత్యేక అధికారిగా చౌదరి అప్పారావు బాధ్యతలు స్వీకరించారు. వచ్చిన వెంటనే పలు సమస్యలపై దృష్టి సారించిన ఆయన పీజీ సెంటర్ అభివృద్ధికి ప్రణాళికాయుతంగా ముందుకెళ్తున్నారు. ప్రాంగణానికి రక్షణగోడ, విద్యార్థులకు వసతి గృహాలు అవసరమని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. నిధుల విషయమై ప్రజాప్రతినిధులతోనూ చర్చించారు. కేంద్రం దృష్టికి కూడా తీసుకెళ్లారు. కేంద్ర ప్రభుత్వం విశ్వ విద్యాలయాల అభివృద్ధికి అమలు చేస్తున్న రూసా (రాష్ట్రీయ ఉచ్ఛతర్ శిక్షా అభియాన్) పథకం ద్వారా పీజీ సెంటర్‌ను అభివృద్ధి చేయాలని ప్రతిపాదన చేశారు.

నిధులు మంజూరైతే ప్రయోజనమే

ప్రతిపాదనకు కేంద్రం ఆమోదం తెలపడంతో పీజీ సెంటర్ అభివృద్ధికి మార్గం సుగమం అయింది. రెగ్యులర్ అధ్యాపకులు నియామకమయ్యే అవకాశం ఉంది. 2015లోనే విద్యా శాఖ ఉన్నతాధికారులు ఇక్కడకు వచ్చి సదుపాయాలపై ఆరా తీశారు. స్థల పరిశీలన చేశారు. విద్యార్థులు, కాంట్రాక్టు అధ్యాపకుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. పీజీ సెంటర్‌కు ఏమేమీ అవసరమో గుర్తించారు. అభివృద్ధికి హామీ ఇచ్చారు. మూడేళ్లకు కదలిక వచ్చింది. ఏయూ అధికారులు, ప్రత్యేకాధికారి, జిల్లా అధికారుల చొరవతో పురోగతి సాధించే అవకాశం ఏర్పడింది. కొత్తకోర్సులు ప్రవేశపెడితే జిల్లా యువకులంతా ఉన్నత చదువుకోసం ఎక్కడికో వెళ్లాల్సిన పని ఉండదు. అలాగే ప్రాంగణ అభివృద్ధి కూడా శరవేగంగా జరుగుతుంది. వసతిగృహాలు ఏర్పాటు చేసినట్టయితే దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థుల సంఖ్య ఘననీయంగా పెరిగే అవకాశం ఉంటుంది.

ప్రస్తుతం అందుతున్న కోర్సులు

పీజీ సెంటర్‌లో ప్రస్తుతం 219 మంది విద్యార్థులు చదువుతున్నారు. వీరికి బోధించడానికి 19 మంది ఒప్పంద అధ్యాపకులు ఉన్నారు. ఎంబీఏ, ఎంకామ్, పొలిటికల్ సైన్స్, ఎంఈడీ, ఇంగ్లీష్ వంటి కోర్సులు అందుబాటులో ఉన్నాయి. కొత్తగా అనేక కోర్సులు ప్రారంభించే అవకాశం ఉంది. కొన్ని వచ్చే విద్యా సంవత్సరం నుంచే మొదలు పెట్టాలని వర్సిటీ అధికారులు భావిస్తున్నారు.

మంచి అవకాశం

ప్రభుత్వం అదనంగా 29 ఎకరాలు కేటాయించడంతో మొత్తం 109 ఎకరాలకు పీజీసెంటర్ స్థలం విస్తరించింది. కేంద్ర ప్రభుత్వం ఆమోద ముద్ర పడిన వెంటనే వర్సిటీ రూపురేఖలు మారుతాయి. భవిష్యత్ తరాలకు ఉన్నత విద్య అవకాశాలు మెండుగా ఉంటాయి. కోర్సులు పెరిగే అవకాశం ఉంటుంది.

- చౌదరి అప్పారావు, ఏయూ ప్రత్యేకాధికారి

సన్నబియ్యం సంగతేంటో?

కలిగించింది. వారి అనుమానాలకు మరింత బలం చేకూరింది. అయితే ఈ యంత్రాలను మిరియాలు, ధనియాలు, జీలకర్ర వంటి వాటిని ప్యాకింగ్ చేసేందుకు వినియోగిస్తున్నట్లు ఆ వ్యాపారి రెవెన్యూ అధికారులకు చెప్పాడు. కేవలం వ్యాపారి చెప్పిన విషయాన్ని నమ్మి అధికారులు వదిలేశారు. ఇప్పటికీ ఆ యంత్రం ఎందుకోసం ఏర్పాటు చేసాడన్నదానిపై రెవెన్యూ అధికారులు స్పష్టత ఇవ్వడం లేదు. బియ్యం పట్టుబడడంతో వ్యాపారిపై 6ఎ కేసు నమోదు చేశామని, యంత్రాల వాడకంపై ఆర్‌ఐ సన్యాసినాయుడు నివేదిక ఇవ్వాల్సి వుందని తహసీల్దార్ ఎం.అరుణ కుమారి ఆంధ్రజ్యోతికి చెప్పారు. ఇదిలాఉండగా నల్లబజారులో గుట్టలుగుట్టలుగా పౌర సరఫరాల శాఖ బియ్యం పట్టుబడుతోంది. ఇటీవల కాలంలో గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల నుంచి రాత్రి సమయంలో బియ్యం తరలిస్తుండగా ఎస్ఎఫ్ఐ, సీపీఎం నాయకులు పట్టుకున్నారు. రెవెన్యూ అధికారులకు సమాచారం అందించారు. వ్యాపారం చేసుకునేందుకు కొనుగోలు చేసి పట్టుబడిన వ్యక్తులపైనే 6ఎ కేసులు పెడుతున్నారు. ఈ బియ్యం ఎక్కడ నుంచి వచ్చాయన్న కోణంలో అధికారులు దర్యాప్తు చేయడం లేదు.

జన్మభూమిలో అపశ్రుతి

జన్మభూమికి వచ్చిన జనాలను చూసి బెదిరిపోయిన ఆవు రంకెలు వేస్తూ పరుగులుతీసింది. ఆవు మెడతాడు పట్టుకుని ఉన్న సూర్యనారాయణ అదుపుచేసేందుకు ప్రయత్నించాడు. కొంత దూరం ఆవుతో పాటు పరుగెత్తాడు. అంతలో తాడు వీడిపోవడంతో తూలి వెనక్కి పడిపోయాడు. సిమెంట్ రోడ్డు కావడంతో తల వెనుక భాగాన తీవ్ర గాయమై సూర్యనారాయణ అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. సూర్యనారాయణకు భార్య నారాయణమ్మతో పాటు ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించి శవపంచనామా నిర్వహించారు.



మృతిచెందిన సూర్యనారాయణ

ముఖ్యమంత్రి వస్తారని..

వచ్చే హెలికాప్టర్‌ను స్థానిక గ్రోత్‌సెంటర్‌లో నిలిపేందుకు నిర్ణయించారు. గురువారం హెలిపాడ్ నిర్మించనున్నారు. అక్కడ నుంచి రోడ్డు మార్గాన సుమారు 2 కిలోమీటర్లు ప్రయాణించి సభాస్థలికి చేరుకుంటారు.

సమీక్షించిన కలెక్టర్ వివేక్‌యాదవ్

ముఖ్యమంత్రి సభకు రాజా కళాశాల వేదికను పక్కా ఏర్పాట్లతో సిద్ధం చేయాలని కలెక్టర్ వివేక్‌యాదవ్ ఆదేశించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఆయన బుధవారం జిల్లాకు చెందిన వివిధ శాఖాధికారులతో పాటు పార్వతీపురం డివిజన్‌కు సంబంధించిన అధికారులతో అత్యవసర సమావేశం నిర్వహించారు. శాఖల వారీ ఒక్కో అధికారికి ఒక్కో బాధ్యతను అప్పగించారు. పర్యవేక్షణను ఐటీడీఏ పీవో లక్ష్మిశాకు అప్పగించారు. ఎక్కడ ఎటువంటి పొరపాట్లు జరగకుండా అధికారులంతా కలిసి పనిచేయాలని సూచించారు. వేదిక సమీపంలో 10 వేల మంది అంగన్‌వాడీ కార్యకర్తలు, 5 వేల మంది రైతులను, 10 వేల మంది డ్వాక్రా మహిళలను ఉండేలా చూడాలన్నారు. ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని సూచించారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చూడాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు.



ఏర్పాట్లు పరిశీలిస్తున్న మంత్రి సుజయ్, కలెక్టర్ వివేక్‌యాదవ్

శాఖావరంగా స్టాల్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సమావేశంలో ఎస్పీ పాల్‌రాజ్, ఆర్డీవో బి.సుదర్శనదొర, డీఎస్పీ సౌమ్యలత, ఐసీడీఎస్ ఇన్‌చార్జి రాబర్ట్, వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఇంజినీర్లు X నేతలు

ముదురుతున్న వివాదం

అధికారులపై ఆగ్రహిస్తున్న కాంట్రాక్టర్లు

సీఎంకు ఫిర్యాదు చేసేందుకు అధికారుల సన్నద్ధం

ప్రజాప్రతినిధులంతా ఒకే తాటిపై ఉండేందుకు ప్రయత్నం

(విజయనగరం-ఆంధ్రజ్యోతి)

ప్రజాప్రతినిధులు-అధికారుల మధ్య తలెత్తిన వివాదం ముదురుతోంది. రోజుకో సమావేశం నిర్వహిస్తూ ఇటు రాజకీయ నాయకులు, అటు అధికారులు కత్తులు దూస్తున్నారు. పైకి ఏమీ జరగనట్టు కన్పిస్తున్నా తెరవెనుక ఎవరికి వారు కత్తులు దూస్తున్నారు. ఈనెల 5న జిల్లాకు రానున్న రాష్ట్ర ముఖ్యమంత్రికి అధికారులు ఫిర్యాదు చేయాలని నిర్ణయించుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. దీనికి దీటుగా ప్రజా ప్రతినిధులు కూడా సన్నద్ధమవుతున్నారు. ఇప్పటికే జిల్లా అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు, గౌరవ అధ్యక్షులు ఆర్ఎస్ రాజ్‌కుమార్, నాగేశ్వరరావు రెండు పర్యాయాలుగా ఏర్పాటు చేసుకున్న జిల్లా అధికారుల సమావేశంలో కీలక నిర్ణయాలపై చర్చించారు. మొదట మంత్రి సుజయ్ కృష్ణ రంగారావుకు, కలెక్టర్ వివేక్ యాదవ్‌లకు జిల్లా అధికార గణం రాతపూర్వకంగా ఫిర్యాదులు అందించారు. వీరిద్దరూ ప్రత్యక్ష సాక్షులు కూడా కావటం గమనార్హం.

మంత్రి రంగారావు, కలెక్టర్ వివేక్ యాదవ్‌లు జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఉంటుండగనే గజపతినగరం ఎమ్మెల్యే కొండపల్లి అప్పలనాయుడు పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌పై ఆగ్రహించారు. బైటకు రా తేల్చుకుందాం అంటూ పలు సార్లు హెచ్చరించారు. అలాగే విజయనగరం, బొండపల్లి జిల్లా ప్రాదేశిక సభ్యులు, అధికారులపైనా ధ్వజ మెత్తారు. విజయనగరం జడ్పీటీసీ సభ్యుడు రమణ మాట్లాడుతూ పీఆర్ ఇంజినీర్లు పీసీలు ఇస్తే పనులు చేస్తున్నారని ఆరోపించారు. పీసీలొచ్చే పనులు మాత్రమే చేస్తున్నారంటూ సర్వ సభ్య సమావేశంలో ఆరోపించారు. వివిధ కార్యాలయాల్లో అవినీతిని నిర్మూలించ గలుగుతున్నా ఇంజినీరింగ్ విభాగంలో జరుగుతున్న పర్సంటేజీల వ్యవహారాన్ని ఎవరూ అడ్డుకోలేకపోతు న్నారంటూ సభ్యులు ధ్వజమెత్తారు. మొత్తం ఈ ఆరోప ణలు.. అధికారుల సమాధానాలు మంత్రి, కలెక్టర్ సమక్షం లోనే జరిగాయి. అయినప్పటికీ వీరిద్దరూ జిల్లాకు పెద్ద దిక్కు కావటంతో జిల్లా అధికారులు రాత పర్వకంగా ప్రత్యక్ష సాక్షులకే ఫిర్యాదు చేయటం గమనార్హం. ఇదిలా ఉండగా కలెక్టర్‌కు అందిన ఫిర్యాదును జడ్పీ సీఈవోకు పంపించి నట్లు సమాచారం. స్థానిక సంస్థల చట్టం ప్రకారం విజయ నగరం, బొండపల్లి జెడ్పీ సభ్యులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సీఈవోకు సూచించినట్లు తెలుస్తోంది. ఏదేమైనా ఈ వివాదం ముఖ్యమంత్రి దృష్టికి వెళ్లే పరిస్థి తులు స్పష్టంగా కన్పిస్తున్నాయి. ఇంకోవైపు ఇంజినీరింగ్ అధికారులకు వ్యతిరేకంగా బుధవారం జిల్లా పరిషత్ గెస్ట్ హౌస్‌లో కాంట్రాక్టర్లు సమావేశ మయ్యారు. తాము బిల్లుల కోసం అధికారుల హోదాను బట్టి పీసీలు అందిస్తున్నామని చర్చించుకు న్నారు. పీసీలు ఇవ్వనిదే బిల్లులు కావటం లేదని విమర్శిం చారు. ఇంజినీరింగ్ అధికారులకు వ్యతిరేకంగా తీర్మానాలు చేశారు. ఇలా అప్పుడు జరిగిన ఘటన ప్రజా ప్రతినిధులకు, అధికారులకు మధ్య అంతరాన్ని పెంచుతోంది.

చికెన్ ధరలు

	బాయిలర్	లేయర్
లైవ్	98	87
స్కిన్	166	143
స్కిన్‌లెస్	176	168

ఘనంగా ఉయ్యాల కంబాల ఉత్సవం



అమ్మవారి ఉయ్యాల కంబాల ఉత్సవంలో పాల్గొన్న ప్రజలు

మక్కువ, జనవరి 3: ఉత్తరాంధ్ర ఆరాధ్యదైవం శంబర పోలమాంబ జాతరలో భాగంగా బుధవారం గ్రామంలో పెదపోలమాంబ ఉయ్యాల కంబాల ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మంగళవారం మధ్యాహ్నం అనుపోత్సవానికి బయల్దేరిన పెదపోలమాంబ ఉదయం 10 గంటలకు గద్దె వద్దకు చేరుకుంది. అప్పటికే సిద్ధం చేసిన ఉయ్యాలలో అమ్మవారు ఉయ్యాల కంబాల ఊగి భక్తులను పరవశింపజేశారు. అనంతరం నూతన వస్త్రాలతో నడిపించుకుంటూ పెదపోల మాంబ గుడికి తీసుకెళ్లారు. ఈ సమయంలో వందలాది మంది గ్రామస్థులు తరలివెళ్లారు. అమ్మవారిని అంపకం చేసి జాతరకు మూలవిరాట్ అయిన చిన పోలమాంబను తెచ్చేందుకు చాటింపు వేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు బోర్డు చైర్మన్ వసంతల భాస్కరరావు, మాజీ చైర్మన్లు పూడి దాలినాయుడు, గంజి కాశీనాయుడు, కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

రసవత్తరంగా క్రికెట్ మ్యాచ్

» హోరాహోరీగా తలపడిన జట్లు

విజయనగరం స్పోర్ట్స్, జనవరి 3: కూచ్ బీహార్ ట్రోఫీ రెండోరోజు రసవత్తరంగా సాగింది. డాక్టర్ పీవీజీ రాజు ఏసీఏ స్పోర్ట్స్ కాంప్లెక్స్ వేదికగా అండర్ -19 విభాగంలో ఆంధ్రా, గుజరాత్ క్రికెట్ మ్యాచ్ కొనసాగుతోంది. గుజరాత్ టీం ఓవర్‌నైట్ స్కోర్ 71తో ప్రారంభించింది. 123 ఓవర్లకు 7 వికెట్లు నష్టపోయి 268 పరుగులు చేసింది. మొదటి ఇన్నింగ్స్ ఆంధ్రా టీం 3.62 రన్ రేటుతో 55.3 ఓవర్లకి 210 పరుగులు చేసి ఆల్ ఔట్ అయ్యింది. రెండో రోజు మొదటి ఇన్నింగ్స్‌లో గుజరాత్ జట్టు సత్తా చాటింది. ఎంఏ ఉమ్మదీగర్ 49 పరుగులు విడి షా 68 పరుగులు చేశారు. ఆంధ్రా బౌలర్ ఎస్.ఆశీష్ 33 ఓవర్లు చేసి 4 వికెట్లు తీశాడు. గురువారం ఉదయం 9.30 గంటలకు యథావిధిగా మ్యాచ్ ప్రారంభమవుతుందని ఏసీఏ అధికార ప్రతినిధి జె.త్రినాథరెడ్డి తెలిపారు.



విడి షా
గుజరాత్ బ్యాట్స్‌మెన్



ఎస్.ఆశీష్
ఆంధ్రా బౌలర్



ఆలయ ప్రాంగణం

వేంకటేశ్వర స్వామికి..

పూలంగి సేవ



ప్రత్యేక అలంకరణలో స్వామివారు

పాతబొబ్బిలి(బొబ్బిలి, జనవరి 3): పాతబొబ్బిలిలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం ఘనంగా పూలంగి సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి అనేక రకాల పూలను తెప్పించి స్వామి వారిని, ఆలయ ప్రాంగణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ చోడిగంజి రమేష్‌నాయుడు దంపతులు, వందలాది మంది భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.



వైభవంగా సీతారాముల కల్యాణం

విజయనగరం రూరల్, జనవరి 3:రామనారాయణం ఆలయ ప్రాంగణంలో బుధవారం సీతారాముల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. పది గంటలకు ఆలయ ప్రధాన అర్చకులు నాగవర్దన్ కుమార్, చాణక్య, అనిల్‌లు సీతారాముల ఉత్సవ విగ్రహాలకు కల్యాణం చేశారు. ఎన్‌సీఎస్ ట్రస్ట్ సభ్యులు నాగరత్నమ్మ, నారాయణం సీతారామయ్య, ఆలయ పరిపాలనాధికారి ఉమామహేశ్వరరావు, భక్తులు పాల్గొన్నారు.


తాళి చూపిస్తున్న అర్చకుడు

సంక్షిప్తం


శిబిరంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్

జొన్నగుడ్డిలో ఎన్‌ఎస్‌ఎస్ సేవా శిబిరం

విజయనగరం టౌన్, జనవరి3: జొన్నగుడ్డి ఎరుకులపేటలో మహారాజా కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ సేవా శిబిరం బుధవారం ప్రారంభమైంది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.నాగమణి మాట్లాడుతూ వారం రోజుల పాటు ఈ శిబిరం ఉంటుందన్నారు. ప్రభుత్వ పథకాలు, స్వచ్ఛభారత్, వయోజన విద్య, ఆరోగ్యం తదితర అంశాలపై ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు ప్రజలకు అవగాహన కల్పిస్తారని చెప్పారు. తొలి రోజు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టరు పి.శాంతిప్రియ, ఉదయకుమారి, వార్డు కౌన్సిలరు కంతా మీనాకుమారి, అంగన్‌వాడీ కార్యకర్తలు వి.రాజేశ్వరి, వై.బుజ్జి పాల్గొన్నారు.


పూలమాల వేస్తున్న ప్రతినిధులు

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

విజయనగరం టౌన్, జనవరి 3: జిల్లా అభివృద్ధి వేదిక ఆధ్వర్యంలో అంబేద్కర్ భవనంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. తొలుత పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రోద్యమ సమయంలో సాయిత్రిబాయి పూలే పాఠశాలను ఏర్పాటు చేసి మహిళలకు బోధించారన్నారు. కార్యక్రమంలో వేదిక ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనాలు నడిపితే జైలుశిక్ష

విజయనగరం క్రైం, జనవరి3: మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడితే జైలుశిక్ష తప్పదని డీఎస్పీ ఎల్.రాజేశ్వరరావు హెచ్చరించారు. సోమ, మంగళవారాల్లో చేపట్టిన డ్రంకెన్‌డ్రైవ్ తనిఖీలో 29మంది వాహనచోదకులను బుధవారం ఎక్సైజ్‌కోర్టులో ప్రవేశపెట్టగా న్యాయమూర్తి ఇద్దరు వాహన చోదకులకు నెలరోజులు జైలుశిక్ష, 27మందికి రూ.2వేలు చొప్పున అపరాధ రుసుం విధించారని డీఎస్పీ చెప్పారు. ప్రమాదాలు నియంత్రించేందుకు తనిఖీలు చేపడుతున్నామన్నారు.

దశల వారీగా సమస్యల పరిష్కారం

- అభివృద్ధికి ప్రజల సహకారం అవసరం
- మున్సిపల్ చైర్మన్ రామకృష్ణ
- వార్డుల్లో చంద్రన్న కానుకల పంపిణీ

విజయనగరం టౌన్, జనవరి 3:మున్సిపాలిటీలో సమస్యలను దశలవారీగా పరిష్కరించనున్నామని మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ అన్నారు. మున్సిపాలిటీలోని 3,4,12,13,23,24,33,34 వార్డుల్లో బుధవారం జన్మభూమి-మా ఊరు వార్డు సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళవీధిలోని వార్డు సభలో చైర్మన్ పాల్గొని మాట్లాడారు. పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతున్నదన్నారు. ఆరోగ్యం, ఆనందమే లక్ష్యంగా పలు కార్యక్రమాలు రూపొందించి, అమలు చేస్తున్నదని చెప్పారు. మార్చి 31 నాటికి అభివృద్ధి పనులు పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. అందరికీ ఇళ్లు పథకం కింద పట్టణంలో 3వేలు ఇళ్ల నిర్మాణం కానున్నాయని తెలిపారు. నిరుపేదలకు జీ ప్లస్ త్రీ కింద సారిపల్లి, సోనియానగర్‌లో ఇళ్లు కేటాయించామన్నారు. నదుల అనుసంధానం ద్వారా విజయనగరం మున్సిపాలిటీకి ప్రతిరోజూ 10 మిల్లీలీటర్ ఫర్ డే నీరు రానుందని చెప్పారు. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.24కోట్లు మంజూరు చేసిందని తెలిపారు. కార్యక్రమంలో టౌన్ ప్లానింగు అధికారి హరిదాసు, వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు.



మంగళవీధి వార్డు సభలో మాట్లాడుతున్న చైర్మన్ రామకృష్ణ, రెండో వార్డులో కానుకలు పంపిణీ చేస్తున్న కౌన్సిలర్

చంద్రన్న కానుకల పంపిణీ

పట్టణంలోని రెండో వార్డులోని రేషన్ డిపోలో కార్డుదారులకు కౌన్సిలర్ పార్వతి చంద్రన్న సంక్రాంతి కానుకలు అందజేశారు. కార్యక్రమంలో రేషన్ డిపో డీలరు నాగేశ్వరరావు, టీడీపీ నాయకులు జి.శంకర్, కె.శ్రీనివాసరావు, తాతయ్యలు, స్థానికులు పాల్గొన్నారు.

కుళాయి కనెక్షన్ల పనులు ప్రారంభం


సిబ్బందితో మాట్లాడుతున్న కౌన్సిలర్

విజయనగరం టౌన్, జనవరి 3:అమృత్ పథకం కింద మున్సిపాలిటీకి 15వేలు రూ.200 కుళాయి కనెక్షన్లు మంజూరయ్యాయి. గత ఏడాది డిసెంబరు31 నాటికి 1987 కనెక్షన్లకు దరఖాస్తులు రాగా వాటిని మున్సిపల్ అధికారులు ఆన్‌లైన్ చేశారు. ఈ కనెక్షన్లకు సంబంధించి పలు వార్డుల్లో తొలిదశ పనులు బుధవారం ప్రారంభమయ్యాయి. విజయనగరం, విశాఖపట్టణంలోని పలు ప్రాంతాల్లో వాటర్‌వర్క్స్ శాఖ నుంచి సిబ్బందిని ఇక్కడకు రప్పించి పనులు ప్రారంభించారు. జన్మభూమి కార్యక్రమం ప్రారంభం రోజున 20 వరకు కనెక్షన్ల తవ్వకాలు చేపట్టారు. సంక్రాంతి పండుగ వరకూ 500 వరకూ కనెక్షన్లు, అనంతరం మరో 1500 మందికి ఇచ్చేందుకు మున్సిపల్ అధికారులు నిర్ణయించారు. రెండో వార్డు పరిధిలోని బంగారమ్మపేట, హనుమాన్‌నగర్ తదితర ప్రాంతాల్లో బుధవారం కుళాయి కనెక్షన్ల పనులను కౌన్సిలరు పార్వతీ పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అమృత్ పథకం కింద మున్సిపాలిటీలో నిరుపేదలకు ఈ కనెక్షన్లు ఇస్తున్నదని చెప్పారు.

'అధికారులపై అనుచిత వ్యాఖ్యలు తగదు'

కలెక్టరేట్:జిల్లా పరిషత్ సమావేశంలో జిల్లా అధికారులపై అధికార పార్టీ నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైనది కాదని రాష్ట్ర రెవెన్యూ సంఘం సహాధ్యక్షుడు, పేడాడ జనార్ధనరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అధికార పార్టీ చెందిన నాయకులు ముఖ్యమంత్రి చంద్రబాబు మీద గౌవరం ఉంటే అధికారులుతో మంచిగా పని చేసుకోవాలి తప్పా స్థాయి దిగజారి మాట్లాడటం తగదన్నారు. జిల్లా అధికారులకు సంఘం సంఘీభావం తెలుపుతుందని తెలిపారు.

ఉపాధి కల్పనలో ప్రభుత్వం విఫలం

విజయనగరం రూరల్:నిరుద్యోగులకు ఉపాధి కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని నేషనల్ స్టూడెంట్ యూనియన్ ఆఫ్ ఇండియా కాంగ్రెస్ విద్యార్థి విభాగం జాతీయ కార్యవర్గ సభ్యురాలు బూస అనులేఖ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సభ్యత్వ నమోదు, రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించింది కాంగ్రెస్ పార్టీయేనని తెలిపారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం తథ్యమన్నారు. ఎన్నికల ముందు చంద్రబాబు ఎన్నో హామీలు ఇచ్చి అధికారం వచ్చిన తర్వాత విస్మరించారని చెప్పారు. రాహుల్‌గాంధీ పార్టీ పగ్గాలు చేపట్టిన తర్వాత యువత ఉత్సాహంతో పనిచేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు బుంగ భానుమూర్తి, తదితరులు పాల్గొన్నారు.



సభ్యత్వ నమోదు ఫారాలు అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకోండి

- వైసీపీ జిల్లా నాయకుడు విజయ్‌కుమార్
- పేదలకు దుస్తులు, నిత్యావసరాల పంపిణీ


వృద్ధురాలికి దుస్తులు పంపిణీ చేస్తున్న వైసీపీ నాయకుడు పిళ్లా, తదితరులు

దాసన్నపేట, జనవరి3: సామాజిక సేవ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ పాల్పంచుకోవాలని వైసీపీ జిల్లా నాయకుడు పిళ్లా విజయ్ కుమార్ అన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి ఐక్య వేదిక వ్యవస్థాపకుడు మద్దిల సోంబాబు ఆధ్వర్యంలో గురజాడ గ్రంథాలయం సమీపంలో ఉన్న గుడిసెల్లో నివసిస్తున్న పేదలకు బుధవారం దుస్తులు, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ పేదలు ఆనందంగా పండగ నిర్వహించాలన్న ఉద్దేశంతో దుస్తులు, నిత్యావసర దుస్తులు పంపిణీ చేశామని చెప్పారు. ప్రతి ఒక్కరూ తన సంపాదనలో కొంతభాగం పేదలకు పంచాలన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రొంగలి పోతన్న, ప్రతినిధులు రౌతు మోహన్ మురళి, ఎస్.చంద్రప్రసాద్, పి.చందు, పి.సాయికుమార్, లోకేష్, కిశోర్, నందిని, యామిని, తదితరులు పాల్గొన్నారు.

మందకృష్ణ మాదిగను తక్షణం విడుదల చేయండి

- మాదిగ ఉద్యోగుల సమాఖ్య జిల్లా అధ్యక్షుడు ఇజ్రాయిల్

విజయనగరం(ఆంధ్రజ్యోతి), జనవరి 3: ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం చేస్తున్న మందకృష్ణ మాదిగని తక్షణమే విడుదల చేయాలని మాదిగ ఉద్యోగుల సమాఖ్య జిల్లా అధ్యక్షుడు పెంకి ఇజ్రాయిల్, కార్యదర్శి ఎ. రమేష్‌లు డిమాండ్ చేశారు. బుధవారం కంటోన్మెంట్‌లోని సమాఖ్య కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ శాంతియుతంగా ఉద్యమం చేస్తున్న మందకృష్ణను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అరెస్టు చేయడం అన్యాయమన్నారు. వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని చెప్పి అరెస్టుకు పాల్పడడం దారుణమన్నారు. ప్రభుత్వం మొండి వైఖరిని విడనాడాలని అన్నారు. ఎస్సీ వర్గీకరణపై ఎప్పటి నుంచో మందకృష్ణ పోరాడుతూ కేంద్రం దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. తెలంగాణా ప్రభుత్వం ఇప్పటికైనా మందకృష్ణ మాదిగను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. లేని పక్షంలో తెలంగాణా, ఆంధ్రప్రదేశ్‌లో గల మాదిగలు తీవ్రంగా ప్రతిఘటించి, మాదిగల సత్తాను చూపుతామని హెచ్చరించారు.


మాట్లాడుతున్న సమాఖ్య నాయకులు



చిన్నారులకు రగ్గుల పంపిణీ

బొబ్బిలి, జనవరి 3: పట్టణంలోని అనాథ ఆశ్రమంలో ఉన్న వందలాది మంది చిన్నారులకు ఉజ్జయిని ఆంధ్ర ఆశ్రమ అధ్యక్షుడు కింతలి అనంత స్వామి ఆధ్వర్యంలో బుధవారం రగ్గులు పంపిణీ చేశారు. బొబ్బిలికి చెందిన దాతల సహకారంతో ఉజ్జయినిలో ఆశ్రమం నిర్వహిస్తున్నామన్నారు. అక్కడకు ప్రతి తెలుగువాడికి ఆశ్రయం కల్పిస్తున్నామని తెలిపారు.

← పంపిణీ చేసిన రగ్గులతో చిన్నారులు

సంక్షిప్తం

రామచంద్రపురంలో రేపు ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం

బాడంగి, జనవరి 3: కోడూరు పంచాయతీ మధుర గ్రామమైన రామచంద్ర పురంలో ఈనెల 5న ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం నిర్వహించనున్నట్లు పీవో వి.శంకరరావు బుధవారం తెలిపారు. అదే రోజు గ్రామంలో పారిశుధ్యంపై ప్రజలకు అవగాహన కల్పి స్తామన్నారు. ఆ తర్వాత స్వచ్ఛ గ్రామం అనే కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పారు. కళాశాల ప్రిన్సిపల్ వెంకటరావు, ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొంటారన్నారు.

విద్యార్థులకు పోలీసుల వితరణ

రామభద్రపురం, జనవరి 3: రొంపిల్లి జడ్పీ ఉన్నత పాఠశాలను పోలీసులు దత్తత తీసుకున్నారు. ఈ మేరకు బుధవారం ఎస్‌ఐ డీడీనాయుడు ఆధ్వర్యంలో పాఠ శాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ఆల్ ఇన్ వన్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు అంద జేశారు. విద్యార్థులు పదో తరగతిలో అత్య ధిక మార్కులు సాధించి గ్రామీణ పాఠశాల విలువలు నిరూపించాలని ఎస్‌ఐ నాయుడు తెలిపారు. విద్యార్థులంతా.. క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఇటువంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. పాఠశాల హెచ్‌ఎం నిడగంటి ప్రసాదరావు, పువ్వల మురళీ మనోహర్, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు పుస్తకాలు అందిస్తున్న ఎస్‌ఐ నాయుడు

పథకాలను సద్వినియోగం చేసుకోండి



బొబ్బిలి రూరల్: మాట్లాడుతున్న ఎంపీపీ

ఎం.బూర్జవలస(బొబ్బిలి రూరల్, జనవరి 3): ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవా లని ఎంపీపీ చింతల నీరజ తెలిపారు. ఎం.బూర్జవలసలో బుధ వారం మండల ప్రత్యేకాధికారి ఉదయభాస్కర్ అధ్యక్షతన జన్మ భూమి-మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ అర్హులు దరఖాస్తు చేసుకుంటే.. పింఛ న్లు, రేషన్‌కార్డులు, ఇళ్లు లేనివారికి స్థలం, గృహాలు మంజూరు చేస్తామని తెలిపారు. కులాంతర వివాహాలు చేసుకున్న వారికి ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తుందన్నారు. గ్రోత్‌సెంటర్ కర్మా గారాలు గ్రామాల వైపు కాలుష్యం వెదజల్లుతుండడంపై ఆ ప్రాంతవాసులు మండల ప్రత్యేకాధికారికి ఫిర్యాదు చేశారు. రద్దయిన తమ పింఛన్‌లు పునరుద్ధరించాలని మరికొందరు అధికారుల దృష్టికి తెచ్చారు. ఉపాధి బిల్లులు చెల్లించడం లేదని వేతనదారులు తెలిపారు.

- ఎం.బూర్జవలసలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మి ఆధ్వర్యంలో సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఎంపీపీ చింతల నీరజ, సర్పంచ్ ఈశ్వరరావు, ప్రత్యేకాధికారి ఉదయభాస్కర్, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.
- పిరిడిలో తహసీల్దార్ సాయికుమార్ అధ్యక్షతన జన్మ భూమి మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. పిరిడి పీహెచ్‌సీ వైద్యాధికారిణి సంధ్యారాణి విధులకు సక్రమంగా హాజరు కావడం లేదని గ్రామస్థులు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జాగాన సుబ్బలక్ష్మి, మాజీ ఎంపీపీ గర్భాపు పరశురాం, జాగాన రంగారావు, కొల్లి సింహాచలం పాల్గొన్నారు.

వెలుగు సిబ్బంది పనితీరుపై నిరసన

బాడంగి: మండలంలోని రేజేరు, పినపెంకి గ్రామాల్లో బుధవారం ఎంపీడీవో చంద్రమ్మ అధ్యక్షతన జన్మభూమి- మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పినపెంకిలో నిర్వహించిన సభలో లబ్ధిదారులకు పింఛన్లు, రేషన్‌కార్డులు, ఎన్టీఆర్ గృహకల్ప పత్రాలను పంపిణీ చేశారు. అనంతరం వైద్యసిబ్బంది పనితీరుపై సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. రెగ్యులర్‌గా గ్రూపు రుణాలు తీసుకుని జమచేస్తున్నా.. తిరిగి లోన్లు మంజూరు చేయడం లేదని కొందరు సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ఏపీవో ఏ సమాధానం చెప్పలేకపోయారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి డీఏవీ కృష్ణమూర్తి, మండల ప్రత్యేకాధికారి తిరుపతిరావు, శ్రీనివాసరావు, పార్టీ నాయకులు జగన్నాథంనాయుడు, ఇతర శాఖాధికారులు పాల్గొన్నారు. కోడూరు, వీరసాగరం గ్రామాల్లో తహసీల్దార్ జనార్దనరావు అధ్యక్షతన గ్రామసభలు జరిగాయి. ఇక్కడ లబ్ధిదారులకు రేషన్‌కార్డులు పంపిణీ చేశారు. ఇక కోడూరులో ఉపాధి పనులకు సంబంధించిన బిల్లులు, జాబ్‌కార్డులు సకాలంలో రావడం లేదని వేతనదారులు తెలిపారు. దీనిపై ఏపీవో మాట్లాడుతూ ప్రతి సోమవారం నిర్వహించే గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శి జయప్రకాశ్, ఇతర శాఖాధికారులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే జన్మభూమి

బొబ్బిలి: ప్రజా సమస్యల పరిష్కారానికే జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ తూముల అచ్యుతవల్లి అన్నారు. బుధవారం 18, 19 వార్డుల్లో ప్రత్యేకాధికారి గణపతిరావు ఆధ్వర్యంలో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులైన పేదలకు రేషన్‌కార్డులు, పింఛన్‌లు అందజేస్తామన్నారు. అనంతరం సీమంతాలు, చిన్నారులకు అన్నప్రసన్న నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ చోడిగంజి రమేష్‌నాయుడు, మున్సిపల్ కమిషనర్ శంకరరావు, కౌన్సిలర్‌లు రాంబార్కి శరత్, బూర్లి ధనలక్ష్మి, బూర్లి నాగరాజు, కింతలి బంగార్రాజు, అరసాడ కామేశ్వరరావు, బొంగు గౌరీసంతోష్, తదితరులు పాల్గొన్నారు.

రామభద్రపురం: గొల్లలపేట, ఎస్.సీతారాంపురం, దుప్పలపూడి, కోటశిర్లాం గ్రామాల్లో ఎంపీడీవో, తహసీల్దార్ బృందాలు జన్మభూమి మాఊరు కార్యక్రమాలను నిర్వహించారు. ఎంపీడీవో రామకృష్ణంరాజు, తహసీల్దార్ రత్నకుమార్ మా ట్లాడుతూ భూసమస్యలకు వచ్చిన అర్జీలను త్వరగా పరిష్క రిస్తామన్నారు. మూడో విడత రుణమాఫీని ఖాతాలకు సర్దుబా టు చేయాలని ప్రజల నుంచి వినతులు వచ్చాయి. అంగన్‌వాడీ కేంద్రాల్లో సామూహిక సీమంతాలు నిర్వహించారు. పశు, ఆరోగ్య వైద్యశిబిరాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ అప్పికొండ శ్రీరాములనాయుడు, ప్రత్యేకాధికారి కుష్బుకొఠారి, టీఎన్‌టీ యూసీ జిల్లా అధ్యక్షుడు మమ్ముల తిరుపతిరావు పాల్గొన్నారు.



బొబ్బిలి: చంద్రన్న సరుకులు అందజేస్తున్న దృశ్యం

తెర్లాం: పాములవలస, నెమలాం, కాగాం, పూడివలస గ్రామాల్లో జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. గృహాలు, పింఛన్లు, రేషన్‌కార్డులు, డ్వాక్రా రుణాల కోసం ప్రజలు అధిక సంఖ్యలో వినతి పత్రాలు అందించారు. పాములవలసలో డ్వాక్రా రుణాలు, డబ్బులు శ్రీలక్ష్మి గ్రూపునకు రాకపోవడంతో ఆ సంఘ సభ్యులు వెలుగు ఏపీఎం దృష్టికి తీసుకువెళ్లారు. ఆ సమస్యను పరిష్కరిస్తామని ఏపీఎం బి.చిన్నారావు హామీ ఇచ్చారు. కిరోసిన్ సరఫరా లేనప్పుడు ఆ ఇంజిన్లు ఎందుకని గ్రామంలో రైతులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. టీడీపీ మండల అధ్యక్షుడు నర్సుపల్లి వెంకటనాయుడు మాట్లాడుతూ త్వరలో కిరోసిన్ పంపిణీ చేస్తామన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో సీమంతాలు, డ్వాక్రా మహిళలకు రుణాలు, చంద్రన్న కానుకలు పంపిణీ చేశారు. గ్రామసభల్లో మండల ప్రత్యేకాధికారి కె.పెద్దిరాజు, ఎంపీడీవో ఎ.భానుమూర్తి, తహసీల్దార్ ఎ.రామస్వామి, పెరుమాళి ఎస్సీ హాస్టల్ హెచ్‌ఎస్‌డబ్ల్యూ డి.సింహాచలం, ఏపీవో కర్రి కేశవరావు, పోలీసులు, మండలస్థాయి అధికారులు సెక్టార్ సూపర్‌వైజర్ పి.బాలామణి పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలేకి ఘన నివాళి

బొబ్బిలి, జనవరి 3: సావిత్రి బాయి పూలే జయంతిని జాతీయ మహిళా గౌరవ దినోత్సవంగా ప్రకటించాలని అంబేద్కర్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు సోరు సాంబయ్య కోరారు. బుధవారం రాత్రి అంబేద్కర్ పోరాట సమితి ఆధ్వర్యంలో బొబ్బిలి తాండ్రపాపారాయ సెంటర్‌లో సావిత్రి బాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం సాంబయ్య మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే బాలికా విద్య కోసం అనేక రకాలుగా పోరాటాలు చేశారన్నారు. గ్రామగ్రామాన ప్రచారాలు చేసి ఎంతోమందిని చదువుకునేలా ప్రేరణ కల్పించారన్నారు. ఆమె భర్త జ్యోతిరావ్ పూలే బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి కృషి చేశారని తెలిపారు. అనంతరం ప్రజా కవి దేవీశ్రీ మాట్లాడుతూ దళిత బహుజన మహిళల కోసం శ్రమించిన జ్యోతిరావ్‌పూలే, సావిత్రిభాయ్ దంపతులకు భారతరత్న అవార్డు ప్రదానం చేయాలని కోరారు. అనంతరం ఆయన పాడిన విప్లవ గీతాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఎ. మోహనరావు, ఎం.శ్రీనివాసరావు, సురేష్‌కుమార్, న్యాయవాది విల్సన్‌బాబా పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సాంబయ్య

గూగుల్ యాప్స్‌పై సదస్సు

కోమటిపల్లి(బొబ్బిలి రూరల్, జనవరి 3): స్థానిక తాండ్రపాపారాయ ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం ఇన్‌చార్జి ప్రిన్సిపల్ బీవీ రమణ ఆధ్వర్యంలో గూగుల్ ఆండ్రాయిడ్ యాప్స్‌పై సదస్సు నిర్వహించారు. ముందుగా కళాశాల డైరెక్టర్ వి.మురళీ సదస్సును ప్రారం భించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మారుతున్న టెక్నాలజీకి అను గుణంగా సమాజానికి మెరుగైన సేవలందిం చాలని తెలిపారు. టెక్నాలజీలో మారుతున్న మంచిని తీసుకుని చెడును విడిచిపెట్టాలని తెలిపారు. కంప్యూటర్ సైన్స్ విభాగానికి చెంది న వారు మరింత మేధాశక్తి పెంపొందించు కోవాలని సూచించారు. కళాశాలలో మూడు రోజుల పాటు నిర్వహించనున్న సదస్సును సద్వినియోగం చేసుకోవాలన్నారు. సాంకేతికంగా అందరూ ముందుకు దూసుకుపోవాలని సూచించారు. ఎప్పటికప్పుడు అప్‌డేట్‌గా ఉం టూ.. అన్ని అంశాలపై పట్టు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ విభాగం అధ్యాపకులు, ఏపీఎస్‌ఎస్‌బీసీ సభ్యులు కృష్ణ, రాజేష్, ప్రశాంత్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



సదస్సు నిర్వహిస్తున్న దృశ్యం

గ్యాస్ సమాచారం

గత నెల 31న బుక్ చేసుకున్న వెంకటేశ్వర గ్యాస్ ఏజెన్సీ పరిధిలో బొబ్బిలి రూరల్, బాడంగి, మక్కువ, తెర్లాం, సీతానగరం, రామభద్రపురం, బలిజిపేట మండలాల వినియోగదారులకు ఈ నెల 1న బుక్ చేసుకున్న బొబ్బిలి పట్టణ వినియోగదారులకు నేడు గ్యాస్ సరఫరా చేస్తారు.

బొబ్బిలిలో సినిమాలు

సాయిగణపతి	- 2 కంట్రీస్
శ్రీవాసవి	- ప్రాజెక్టు-జెడ్
వెంకటకృష్ణ	- ఎంసీఏ
వెంకటేష్	- మరో దృశ్యం
శ్రీలక్ష్మి	- ఒక్క క్షణం
టీబీఆర్	- హలో



సమాజంలో రోజూ ఎన్నో సమస్యలు కనిపిస్తున్నా వాటిని ఎలా పరిష్కరించాలో తెలియడం లేదా? మీ ప్రాంత సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని అనుకుంటున్నారా? అయితే ఆ సమస్యను ఫొటో తీసి, అది ఏ ప్రాంతానిదో వివరిస్తూ ఈ నెంబర్ 83280 46369కు వాట్సాప్ ద్వారా పం పించండి. సమస్య తీవ్రతను బట్టి మీ పేరు, ఊరు వివరాలతో 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురిస్తాం.

చందా కొరకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు
9490949067(బొబ్బిలి), 7386895676(సాలూరు)

ఆంధ్రజ్యోతి

ప్రకటనలు కొరకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు
బొబ్బిలి : 99854 89266

క్యాలండర్ ఆవిష్కరణ

చీపురుపల్లి, జనవరి 3: కంట్రీబ్యూటరీ పింఛన్ విధాన వ్యతిరేక సంఘం క్యాలండర్‌ని బుధవారం మండల విద్యా వనరుల కేంద్రంలో ఆవిష్కరించారు. మండల శాఖ అధ్యక్షుడు బి.అనంతరావు మాట్లాడుతూ సీపీఎస్ రద్దుకు సంఘం తరపున కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు రమేష్ నాయుడు, ఉపాధ్యక్షుడు కిషోర్‌కుమార్, కోశాధికారి వినోద్ సభ్యులు పాల్గొన్నారు.



క్యాలండర్‌ని ఆవిష్కరిస్తున్న ప్రతినిధులు

సమస్యల పరిష్కారమే 'జన్మభూమి' లక్ష్యం

పత్తికాయవలస (చీపురుపల్లి రూరల్) జనవరి 3: ప్రజా సమస్యల పరిష్కారమే 'జన్మభూమి' లక్ష్యమని ఆర్ఈసీఎస్ చైర్మెన్ దన్నాన రామచంద్రుడు అన్నారు. బుధవారం పత్తికాయవలసలో జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం జడ్పీటీసీ సభ్యుడు మీసాల వరహాలనాయుడు మాట్లాడుతూ జన్మభూమి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆ తర్వాత చంద్రన్న సంక్రాంతి కానుకలను లబ్ధిదారులకు అందజేశారు. మీసాల గోవిందరావు అనే లబ్ధిదారునికి రూ.రెండు లక్షల రూపాయల చంద్రన్న బీమా మొత్తాన్ని అందజేశారు. తహసీల్దారు ముక్తేశ్వరరావు, సీఎస్‌డీటీ బాణాన ఈశ్వరరావు, ఈవోపీఆర్డీ సురేష్, ఆర్ఐ వసంత, పార్టీ అధ్యక్షుడు రౌతు కామునాయుడు, దన్నాన శ్రీరాములు, దన్నాన సత్యారావు, దన్నాన సత్యవతి, కురిమినెల్లి సత్యం, కెల్ల రామారావు, మహంతిఅప్పలనాయుడు పాల్గొన్నారు. పెదనడిపల్లిలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ మన్నె కృష్ణకుమారి, ఎంపీటీసీ సప్ప సూరమ్మ, ఎంపీడీవో రామకృష్ణ, ఏపీవో రామారావు, వెలుగు ఏపీఎం ఎర్రినాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి సమస్యను పరిష్కరిస్తాం

గుర్ల: ప్రజల ప్రతి సమస్యను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం ముందంజలో ఉందని జడ్పీటీసీ తిరుమలరాజు పద్మిని, ఎంపీపీ జమ్ము సత్యం అన్నారు. ఎస్ఎస్ఆర్ పేట , వల్లాపురం, చింతలపేట, మన్యపూరిపేట గ్రామాల్లో జన్మభూమి- మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్హులకు చంద్రన్న కానుకలు, జాబ్ కార్డులు అందజేశారు. మండలంలో ఎంపీడీవో, తహసీల్దార్ రెండు బృందాలుగా ఏర్పడి గ్రామాల్లో సమావేశాలు నిర్వహిస్తున్నారు. ముందుగా గ్రామాల్లో పిల్లలతో ఆటపాటలు, నాటికలు నిర్వహించారు. ఆతర్వాత విద్యార్థులకు బహుమతులు అందజేశారు. గ్రామాల్లో సామూహిక సీమంతాలు కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పి.ఆదిలక్ష్మి, ఎంపీడీవో రవిచంద్ర, కోరాడ సత్యం, సర్పంచ్‌లు కమ్మిండి శ్రీరాములు, వల్లాపురం సర్పంచ్ రమణమ్మ, టీడీపీ మండల అధ్యక్షుడు వెన్నె సన్యాసినాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యుడు తిరుమలరాజు కిరణ్‌కుమార్, పిల్ల అప్పలనాయుడు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి కృషి చేయండి

గ్రామాభివృద్ధికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర జన్మభూమి పర్యవేక్షకుడు, చీపురుపల్లి గజపతినగరం నియోజకవర్గాల ప్రత్యేక అధికారి ఎం.శ్రీనివాసరావు అన్నారు. బుధవారం పాలవలస గ్రామంలో నిర్వహించిన జన్మభూమి గ్రామసభలో ఆయన మాట్లాడారు. వీధిలైట్లు , తాగునీరు, సీసీ రోడ్లు, వీధి కాలువలు శుభ్రం చేయాలని ప్రజలు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయుడు విద్యార్థులపై అసభ్యంగా ప్రవర్తిస్తున్నట్లు తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. పాలవలసలో ధార్మిక చారిటబుల్ ట్రస్టు చైర్మన్ తాడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పద్మిని, ఎంపీటీసీ ప్రమీల, సర్పంచ్ తాడ్డి సత్యవతి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ బూడి శ్రీదేవి గ్రామపెద్దలు పాల్గొన్నారు.





చీపురుపల్లి రూరల్: చంద్రన్న కానుకలు అందజేస్తున్న దృశ్యం, మెరకముడిదాం: మాట్లాడుతున్న ఎంపీపీ

సమస్యలపై దరఖాస్తులు ఇవ్వండి

సాగు, తాగునీరు, విద్య, రేషన్‌కార్డులు, పింఛన్లపై ప్రత్యేక దృష్టి సారించినట్లు పార్టీ మండల అధ్యక్షుడు వెన్నె సన్యాసినాయుడు అన్నారు. కోటగండ్రెడు, కలవచర్ల, పాలవలస, పున్నపురెడ్డిపేట తదితర గ్రామాల్లో జన్మభూమి నిర్వహించారు. అనంతరం అర్హులకు చంద్రన్న సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు తిరుమలరాజు కిరణ్‌కుమార్ తో పాటు తహసీల్దార్ ఆదిలక్ష్మి, ఎంపీడీవో రవిచంద్ర పాల్గొన్నారు.

మెరకముడిదాం: గ్రామాల్లో సమస్యల పరిష్కారానికే జన్మభూమి -మాఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ తాడ్డి సన్యాసినాయుడు తెలిపారు. బుధవారం తహసీల్దారు ఎంవీ రమణమూర్తి ఆధ్వర్యంలో యాడిక, పులిగుమ్మిలో, ఎంపీడీవో త్రినాథరావు ఆధ్వర్యంలో రామయ్యవలస, గాదెలమర్రివలస గ్రామాల్లో జన్మభూమి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సింహాచలం, మండల అధికారులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

విద్యార్థులను ఆదుకుంటాం



విద్యార్థులతో సంస్థ ప్రతినిధులు, ఉపాధ్యాయులు

చీపురుపల్లి, జనవరి 3: తల్లిదండ్రులను కోల్పోయి పలు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను అదుకుంటామని విజయనగరానికి చెందిన మన జనం సామాజిక సేవా కేంద్రం ప్రతినిధి జనపాల గోవిందరావు తెలిపారు. బుధవారం పట్టణంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రులు లేని 8 మంది విద్యార్థులను గుర్తించారు. అనంతరం గోవిందరావు మాట్లాడుతూ... అనాథలకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. స్కాలర్‌షిప్‌లు, దుస్తులు, ఇతర వస్తువులను ఉచితంగా అందిస్తామని చెప్పారు. ఎవరైనా అనాథ విద్యార్థులుంటే 9912918647 నెంబరుకి సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం వడ్డాది అప్పారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు వైసీపీ పరామర్శ

మెట్టపల్లి (చీపురుపల్లి రూరల్) జనవరి 3: ఎలకలపేట, నాగంపేట గ్రామాల మధ్య గత ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను బుధవారం వైసీపీ నేతలు పరామర్శించారు. మెట్టపల్లిలోని ఎలకల వెంకటేశ్, ఈశ్వరరావుల ఇంటికి వెళ్లి కుటుంబాలను ఓదార్చారు. ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు బెల్లాన చంద్రశేఖర్, జిల్లా వ్యవహారాల సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు(చిన్న శ్రీను), పార్టీ మండల అధ్యక్షుడు వలిరెడ్డి శ్రీనివాసరావు, పార్టీ సీనియర్ నాయకులు ఇప్పిలి అనంతం, చందక గురునాయుడు, మీసాల ఈశ్వరరావు, రేవల్ల సత్యనారాయణ, బెల్లాన త్రినాథరావు, మీసాల పైడితల్లి తదితరులు పాల్గొన్నారు.

చంద్రన్న బీమా అందజేత

గుర్ల, జనవరి 3: గోషాడ గ్రామంలో ఇటీవల మృతిచెందిన దాసరి దేవదాసు కుటుంబానికి బుధవారం చంద్రన్న బీమా నగదు అందజేశారు. కరుమజ్జి పండోడు, వెంకటప్పలనాయుడు, బీమా మిత్ర కుమారి పాల్గొన్నారు.



చంద్రన్న బీమా అందజేస్తున్న దృశ్యం

నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించండి



ప్రత్యేకాధికారికి వినతి పత్రం అందిస్తున్న దృశ్యం

గుర్ల, జనవరి 3: ఉత్తరాంధ్ర నిరుద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఉత్తరాంధ్ర విద్యార్థి సేన అధ్యక్షుడు డాక్టర్ సుంకరి రమణమూర్తి అన్నారు. బుధవారం పాలవలసలో ఆయన మాట్లాడుతూ.. ఉత్తరాంధ్రలో చదువుకున్న విద్యార్థులను ఆదుకోవాలన్నారు. మండల కేంద్రంలో ఉన్న గ్రంథాలయాన్ని కంప్యూటరైజ్ చేయాలన్నారు. అదేవిధంగా ఆసుపత్రిని అభివృద్ధి చేసి భవనాలను నిర్మించాలని రాష్ట్ర జన్మభూమి ప్రత్యేకాధికారి ఎం.శ్రీనివాసరావుకు వినతి పత్రం అందజేశారు.

ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ర్యాలీ

మెరకముడిదాం, జనవరి 3: గొట్టిపల్లి, నరసయ్యసపేట గ్రామాల్లో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు బుధవారం ర్యాలీ నిర్వహించారు. ఎంఎన్ఆర్ జూనియర్ కళాశాల, శ్రీహర డిగ్రీ కళాశాల విద్యార్థులు పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టారు.

టీచర్లకు సత్కారం

గరివిడి, జనవరి3: కాపుశంభాంలో బుధవారం ఎంఈవో పి.రామారావు ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఇక గ్రామంలో జరిగిన జన్మభూమి కార్యక్రమానికి వచ్చిన మంత్రి సుజయ్‌కృష్ణరంగారావు మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. మాజీ ఎమ్మెల్యే గద్దె బాబురావు, జడ్పీ చైర్‌పర్సన్ శోభా స్వాతీరాణి, వైస్ చైర్మన్ బలగం కృష్ణమూర్తి, చీపురుపల్లి నియోజవర్గం పార్టీ ఇన్‌చార్జి కె.త్రిమూర్తులురాజు, ఎంపీపీ పైల బలరాం, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రి బాయి పూలే జయంత్యుత్సవం

చీపురుపల్లి, జనవరి 3: మొట్ట మెదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే జయంత్యుత్సవాన్ని స్థానిక మండల విద్యా వనరుల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సావిత్రి బాయి, జ్యోతిరావు పూలే వేషాధారణలతో ఆకట్టుకున్నారు. అనంతరం మండల విద్యా వనరుల కేంద్రంలో సావిత్రి బాయి పూలే విగ్రహానికి ఎంపీపీ రౌతు కాంతమ్మ బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత అధ్యాపకుడు నారు సింహాద్రినాయుడు, ఎంఈవో జమ్ము మహలక్ష్మునాయుడు, ఎంపీటీసీ, టీడీపీ మండల అధ్యక్షుడు రౌతు కామునాయుడు, ఉపాధ్యాయులు వలిరెడ్డి రవీంద్రనాయుడు, సుశీల, రమేష్, రౌతు రాము, మీసాల అప్పలనాయుడు, మజ్జి భారతి, ఎ.పద్మలత పాల్గొన్నారు.

పేరిపి (చీపురుపల్లి రూరల్): సావిత్రి బాయి పూలే జయంతిని పేరిపి ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. తొలుత ఆమె చిత్రపటానికి విద్యార్థులు పూల మాలలు వేసి నివాళి అర్పించారు. హెచ్‌ఎం అప్పలనాయుడు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



విగ్రహం ఏర్పాటుకి శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ



సమాజంలో రోజూ ఎన్నో సమస్యలు కనిపిస్తున్నా వాటిని ఎలా పరిష్కరించాలో తెలియడం లేదా? మీ ప్రాంత సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని అనుకుంటున్నారా? అయితే ఆ సమస్యను ఫొటో తీసి, అది ఏ ప్రాంతానిదో వివరిస్తూ ఈ నెంబర్ 94949 76097కు వాట్సాప్ ద్వారా పంపించండి. సమస్య తీవ్రతను బట్టి మీ పేరు, ఊరు వివరాలతో 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురిస్తాం.

చీపురుపల్లిలో సినిమాలు

అనురాగ్	- ఎంసీఏ
అమోగ్	- ఇ ఈ
వంశీ	- ఒక్క క్షణం
విష్ణు	- 2 కంట్రీస్

చందా కొరకు సంప్రదించవలిసిన ఫోన్ నెంబర్లు
9985411533(విజయనగరం), 7780613944(ఎస్.కోట)
ఆంధ్రజ్యోతి
ప్రకటనలు కొరకు సంప్రదించవలిసిన ఫోన్ నెంబర్లు
99854 11522
99854 79944
9985406982
83328 22845

ఘనంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం

దత్తిరాజేరు, జనవరి3: మండంలో బుధవారం సావిత్రీ భాయి పూలే జయంతిని మరడాం, దత్తి ఉన్నత పాఠశాలల్లో నిర్వహించారు. ఆమె చిత్ర పటానికి హెచ్‌ఎంలు రావాడ భాస్కరరావు ఎం.ఎ. గుప్త పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలని, బాలికల విద్యను ప్రోత్సహించారన్నారు. ఈ సందర్భంగా ఆమె చేసిన సేవలను మహిళా ఉపాధ్యాయులు అనురాధ షహీన్, లక్ష్మి వివరించారు..



టీడీపీ వారికే పింఛన్లు

- లోగిశలో పింఛన్ లబ్ధిదారుల ధ్వజం
- హామీ ఇచ్చే వరకు సభ వద్దన్న వైనం
- అధికారుల హామీతో సద్దుమనిగిన వివాదం







మాట్లాడుతున్న అధికారి, జిన్నాంలో అధికారులతో మాట్లాడుతున్న మాజీమంత్రి పడాలఅరుణ, గంట్యాడ జడ్పీటీసీ రమేష్‌కుమార్

గజపతినగరం రూరల్ జనవరి 3: మండలంలో బుధవారం లోగిశలో జరిగిన జన్మభూమి గ్రామ రసాభాసగా ముగిసింది. ఎంపీడీవో బి. ఈశ్వరరావు అధ్యక్షతన జిన్నాం, రామన్న పేటల్లో, తహసీల్దార్ బి.శేషగిరిరావు ఆధ్వర్యంలో లోగిశ, తుమ్మికాపల్లిగ్రామాల్లో గ్రా మసభలు నిర్వహించారు. లోగిశలో గ్రామానికి చెందిన పలువురుపింఛన్లు మంజూరుకాలేందటూ ఆందోళన వ్యక్తంచేశారు. మూడేళ్లుగా దరఖాస్తులు చేసుకుంటున్నా తెలుగుదేశం పార్టీ అనుచరులకు తప్పా మిగిలిన ఎవరికీ పింఛన్లు అందడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అ ర్హులందరికీ పింఛన్లు మంజూరు చేస్తేనే గ్రామ సభ నిర్వహించాలని, లేకుంటే వెనుదిరగాలని గ్రామానికి చెందిన సుంకరి నాగరాజు, సామంతుల పైడిరాజులతో సహ పలువురు మండల ప్రత్యేక అధికారి ఆశాదేవిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జడ్పీటీసీ మక్కువ శ్రీధర్ సొంత గ్రామమైన లోగిశలో జరిగిన సభకు ఆ యన ఎందుకు గైర్హాజరయ్యారని ప్రశ్నించారు. ఆయన వచ్చి సమాధానం చెప్పాలని భీష్మించారు. కొంతసేపటికి అధికారులు నచ్చ జెప్పి అర్హులందరికీ పింఛన్లు, రేషన్ కార్డులు మంజూరు చేస్తామని హామీతో వివాదం సద్దుమనిగింది. జిన్నాంలో సీఎం సందేశం అనంతరం ప్రతిజ్ఞచేసి సభను ప్రా రంభించారు. గ్రామ సభకు మాజీమంత్రి పడాలఅరుణ హజరై అధికారుల పక్కన కూర్చున్నారు. దీంతో వెంటనే ఎంపీపీ గంట్యాడ శ్రీదేవి, టీడీపీ జిల్లా నేత రావిశ్రీధర్, సీహెచ్‌సీ చైర్మన్ ఎం. వెంకటరమణ సభనుంచి వెనుదిరిగి నేరుగా ఎంపీడీవో కార్యాలయాని కి వెళ్లి పోయారు. వారు వెళ్లినా పడాల అరుణ సభపూర్తయినంత వరకు ఉన్నారు. బుధవారం జరిగిన ఈపరిణామాలకు అధికారులు, ఇటు టీడీపీ కార్యకర్తలు ఆందోళన చెందారు. పార్టీలో గ్రూపులు రానురాను పెరిగిపోవడంతో అదికారులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. ఎంపీపీ, జడ్పీ టీసీ మధ్య విభేదాలు తార స్థాయికి చేరుకోవడంతో ఏగ్రామంలో జరిగినా గ్రామసభకు ఎవరు హజరుఅవుతారో వచ్చేంతవరకు తెలియక పోవడంతో అధికారులకు తలనొప్పిగా మారింది. ఒకరు హజరైన సభకు వేరొకరు రావడం లేదు. అధికారులు గ్రామ సభప్రారంభంలో తీవ్ర మల్లగుల్లాలు పడుతున్నారు. ఇలా అయితే, టీడీపీకి నష్టం వాటిల్లే ప్రమాదం లేక పోలేదని ఆపార్టీ అభిమానులు అంటున్నారు.

అన్ని వర్గాల సంతృప్తికి కృషి: జడ్పీటీసీ

బొండపల్లి జనవరి 3: ప్రభుత్వం అందరికీ సమానంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు జడ్పీటీసీ సభ్యుడు బండారు బాలాజీ అన్నారు. గరుడబిల్లి, గొట్లాం గ్రామ సభల్లో ఆయన మాట్లాడారు. మండల ప్రత్యేకాధికారి కె.బి.టి. సుందరి



దేశభక్తి గీతాలతో చిన్నారుల నృత్య ప్రదర్శన

మాట్లాడుతూ గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి అధికారులంతా జన్మభూవి గ్రామ సభలకు వస్తున్నారన్నారు. ఎంపీడీవో ఎం. ప్రకాశరావు మాట్లాడుతూ అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. జన్మభూమి మా ఊరు, పథకాలపై విద్యార్థులు ప్రదర్శించిన నృత్య రూపకం అందరిని ఆకర్షించింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు పెంటం నాయుడును ఎంపీడీవో అభినందించారు. ౖ గ్రామసభల్లో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు గాయత్రి, మేరి వనిత ఆధ్వర్యంలో సామాజిక సీమంతాలు, చిన్నారులకు అన్న ప్రాసన కార్యక్రమం జరిగింది. చంద్రన్న బీమా ఉపకార వేతనాలుపంపిణీ చేశారు. డీటీ శ్రీనివాసరావు రైతులకు ఓన్‌బీ నమూనాలను పంపిణీ చేశారు. పశువైద్య అధికారి లక్ష్మీదేవికి 124 పశువులకు వైద్య పరీక్షలు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఎం ఈఓ సింహాచలం, ఏవో రవీంద్ర, ఈఓపీఆర్డీ రవి కుమార్, పీఆర్‌జేఈ అప్పలనాయుడు, ఏపీవో రవిబాబు, హౌసింగ్ ఏఈ వెంకటరావు, సర్పంచ్ తాడ్డి బాల వెంటకలక్ష్మి, టీడీపీ మండల అధ్యక్షుడు కోరాడకృష్ణ, నేతలు శనపతి శ్రీనివాసరావు, బొద్దల చిన్నం నాయుడు, గ్రామ కార్యదర్శులు నారాయణ, సత్యవతి, వీఆర్‌ఓలు నారాయణరావు లక్ష్మణరావు పాల్గొన్నారు.

సిరిపురం (గంట్యాడ) జనవరి 3: ప్రభుత్వ పథకాలు అందరికీ అందించాలని జడ్పీటీసీ కె.రమేష్‌కుమార్ చెప్పారు. బుధవారం సిరపురం, మురపాక ,వసాది, కొటారుబిల్లి గ్రామాల్లో జన్మభూమి -మావూరు గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా జన్మభూమి గ్రామ సభలు వద్ద ముగ్గులు, క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నీలకంఠరావు, ఎంపీడీవో రమణమూర్తి, వైస్ ఎంపీపీ రామునాయుడు. ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ సునిల్ రాజకుమార్, ఎంఈవో విజయలక్ష్మి, వెలుగు ఏపీఎం శైలేష్, ఉపాధి ఏపీవో ఆదిలక్ష్మి, జగ్గాపురం సర్పంచ్ భాస్కర్‌నాయుడు, సిరిపురం ఎంపీటీసీపీరుబండి జైహింద్ కుమార్,,మురపాక సర్పంచ్ రమేష్, వసాది సర్పంచ్ ,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయం

- ఎమ్మెల్యే కేఏ నాయుడు

దత్తిరాజేరు: జనవరి 3: ప్రజా సంక్షేమమే జన్మభూమి గ్రామ సభల లక్ష్యమని ఎమ్మెల్యే కేఏ నాయుడు అన్నారు. బుధవారం మండలంలోని ఎస్. బూర్జివలస, రాజులరామచంద్రపురం , పాచలవలస, కె కొత్తవలసల్లో నిర్వహించిన గ్రామ సభల్లో ఆయన మాట్లాడారు. సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి గ్రామ సభలు చక్కని వేదికన్నారు. గ్రామసభలకు పింఛన్ దారులు మాత్రమే రావడంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. అధికారులు గ్రామాలకు వచ్చేటప్పుడు సమస్యలు తెలియజేయకుండా తరువాత వారి చుట్టూ తిరుగుతూ కాలాన్నీ డబ్బుని వృథా చేసుకోవద్దన్నారు. మండలంలో 600 మంది కొత్త పెన్షన్‌ల కోసం దరఖాస్తు చేయగా 517 మంజూరైనట్లు తెలిపారు. తొలుత సంక్షేమ పథకాలపై కళాజాత ప్రదర్శన నిర్వహించారు. అనంతరం చంద్రన్న కానుకలు పంపిణీ చేశారు. ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామాల సర్పంచ్‌లు పి. వెంకటరమణ, కెల్ల వెంకటలక్ష్మి, మరడ రాము, గుషిడి జగన్నాథం, ఎంపీపీ బెజవాడ రాజేశ్వరి , వైస్ ఎంపీపీ పెద్దింటి మోహనరావు, టీడీపీ నేత బోడసింగి సత్తిబాబు, ఎంపీడీవో కృష్ణవేణమ్మ, తహసీల్దార్ కల్పవల్లి, ప్రత్యేకాధికారి వెంకటరావు పాల్గొన్నారు.



రామచంద్రపురంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే



సమాజంలో రోజూ ఎన్నో సమస్యలు కనిపిస్తున్నా వాటిని ఎలా పరిష్కరించాలో తెలియడం లేదా? మీ ప్రాంత సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని అనుకుంటున్నారా? అయితే ఆ సమస్యను ఫొటో తీసి, అది ఏ ప్రాంతానిదో వివరిస్తూ 9440111559 నెంబర్‌కు వాట్సాప్ ద్వారా పంపించండి. సమస్య తీవ్రతను బట్టి మీ పేరు, ఊరు వివరాలతో 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురిస్తాం.

ఉత్సాహంగా గ్రామీణ ఆటల పోటీలు

శృంగవరపుకోట రూరల్, జనవరి 3 : ధర్మవరం ప్రభుత్వ ఉ న్నత పాఠశాలలో ఐదో విడత జన్మ భూమి కార్యక్రమంలో భాగంగా వివిధ క్రీడా పోటీలను బుధవారం నిర్వహిం చారు. పాఠశాల పీఈటీ పొట్నూరు శ్రీ రాములు ఆధ్వర్యంలో చెస్, తొక్కుడు బిళ్ల వంటి గ్రామీణ ఆటలను విద్యార్థు తో ఆడించారు. గెలుపొందిన విద్యార్థు లను సర్పంచ్ గొర్లె దేముడు, మండల విద్యాశాఖాధికారి అప్పారావు, హెచ్‌ఎం లక్ష్మి అభినందించారు. ఈ పోటీలు సందర్భంగా పాఠశాలలో క్రీడాసందడి నెలకొనడంతో పాటు తొక్కుడుబిళ్ల ఆట ను గ్రామీణులు ఆసక్తిగా తిలకించారు.



ధర్మవరం పాఠశాలలో చెస్ ఆడుతున్న విద్యార్థులు

సంక్షిప్తం

చంద్రన్న కానులు పంపిణీ



మధుపాడ (గజపతినగరం రూరల్)జనవరి 03: సంక్రాంతి పండగను పురస్కరించుకొని పేదలకు ఉచితంగా చంద్రన్నసరుకులను ముఖ్యమంత్రి చంద్రబాబునాయడు అందిస్తున్నారని ఏఎంసీసీ వైస్ చైర్మన్ లెంక బంగారునాయుడుఅన్నారు. బుధవారం మండలంలోని మధుపాడలో చంద్రన్న కానుకల పంపిణీని ఆయన ప్రారంభించారు.ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ ఏటా క్రిస్మస్, సంక్రాంతి పండగలకు ఉచితంగా సరుకులు అందజేస్తున్నట్లు చెప్పారు. గ్రామసర్పంచ్ కె. బంగారునాయుడు, మురళీ పాల్గొన్నారు.

శ్రమదానం



గంట్యాడ జనవరి 3: స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల సమీపంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో నిర్వహించారు. గంట్యాడ ఎస్ఐ పి.నారాయణరావు ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులు రహదారికి పాఠశాలకు మధ్యనున్న చెత్తాచెదారాన్ని తొలగించారు. పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

సామూహిక సీమంతాలు



దత్తిరాజేరు,జనవరి3: కె.కొత్తవలసలో సీడీపీవో రమణమ్మ ఆధ్వర్యంలో బుధవారం సామూహిక సీమంతాలు నిర్వహించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ కల్పవల్లి పసుపు, కుంకుమ, జాకెట్ , గాజులు గర్భిణులకు అందజేశారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు గ్రామ సభ జరిగే గ్రామాలు

గజపతినగరం రూరల్ జనవరి 3: మండలంలోని గురువారం సాలిపేట, మర్రివలస గ్రామాల్లో తన ఆధ్వర్యంలో జన్మభూమి గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లున్నట్లు ఎంపీడీవో బి. ఈశ్వరరావు తెలిపారు. తహసీల్దార్ బి. శేషగిరిరావు అధ్యక్షతన కొత్తబగ్గాం, కొనిసగ్రామాల్లో సభలుంటాయన్నారు. మండల అధికారులు పూర్తి సమాచారంతో హాజరుకావాలన్నారు.

నెల్లిమర్ల

ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

కొత్తపేట(నెల్లిమర్ల), జనవరి 3 : కొత్తపేట పంచాయతీ పరిధిలో సువ్వనిపేటలో బుధవారం ఉచిత వైద్య శిబిరం జరిగింది. స్థానిక సీకేఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరానికి నెల్లిమర్ల సామాజిక ఆసుపత్రికి చెందిన వైద్య సిబ్బంది స్థానికులకు వైద్యపరీక్షలు చేశారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ గురాన లక్ష్మి టీడీపీ నాయకులు గురాన అసిరినాయుడు, చక్రధర్, ఎన్‌ఎస్‌ఎస్ పీవోలు చంద్రశేఖర్, ఆర్.కె.నిక్కి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

▸▸ ఎమ్మెల్యే పతివాడ నారాయణస్వామి

పూసపాటిరేగ, జనవరి 3 : టీడీపీ హయాంలోనే పారదర్శక పాలన జరుగుతుందని, అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తుందని నెల్లిమర్ల ఎమ్మెల్యే పతివాడ నారాయణ స్వామి నాయుడు అన్నారు. జన్మభూమి కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలో తొత్తడాం గ్రామంలో రూ.20 లక్షలతో రక్షితమంచినీటి పథకానికి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. నియోజకవర్గంలో తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు. అనంతరం మండలంలో గుంపాం, పతివాడ, వెంపడాం, పేరాపురం గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ మండలాధ్యక్షుడు మహంతి చిన్నంనాయుడు చేతులమీదుగా సంక్రాంతి కానుకలు, చంద్రన్న భీమా పత్రాలు అందజేశారు. గ్రామసభలలో ప్రజలు పలుసమస్యలను లేవనెత్తారు. కార్యక్రమంలో స్థానిక జడ్పీటీసీ సభ్యులు ఆకిరి ప్రసాదరావు, జిల్లా లీగల్‌సెల్ అధ్యక్షుడు పతివాడ అప్పలనాయుడు, మహంతి శంకరరావు, వెళ్దూరు సర్పంచ్ పిన్నింటి శ్రీనివాసరావు, పేరాపురం సర్పంచ్ బొంతు ఉమ, వివిధ శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

▸▸ గుంపాంలో జన్మభూమి రసాబాస

మండలంలో గుంపాం గ్రామంలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమం రసాబాస అయింది. అర్హులకు పింఛన్లు, గృహాలు మంజూరు చేయాలని టీడీపీ జిల్లా అధ్యక్షుడు మహంతి చిన్నంనాయుడుని గ్రామస్థులు నిలదీ శారు. అధికార పార్టీకి చెందిన వారికే పథకాలు అందజేస్తున్నారని వైసీపీ కార్యకర్తలు ప్రశ్నించారు. దీంతో టీడీపీ, వైసీపీ నాయకుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ నేపథ్యంలో స్వల్ప తోపులాటలు కూడా జరిగాయి. దీంతో పోలీసులు, అధికారులు కలుగ జేసుకుని సర్దిచెప్పడంతో వాగ్వాదం సద్దుమణిగింది. సమస్యల పరిష్కా రానికి కృషి చేస్తామని మహంతి తెలిపారు. రసాబాసతో జన్మభూమి కార్యక్రమంలో మధ్యలోనే నిలిచిపోయింది.


తొత్తడాంలో రక్షిత మంచినీటి పథకానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

భోగాపురం, జనవరి 3 : మండలం రాజాపులోవ పంచాయతీలో బుధవారం నిర్వహించిన జన్మభూమి గ్రామసభలో ఎంపీటీసీ వర్గీయులు, సర్పంచ్ వర్గీయుల మధ్య మాటల యుద్ధం జరిగింది. ఎంపీడీవో ఎచ్చెర్ల పద్మజ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామ సభకు ఎంపీపీ కర్రోతు బంగార్రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గృహాల మంజూరుకు సంబంధించి హౌసింగ్ అధికారి తప్పుడు వివరాలు చెబుతున్నారని, అలాగే గ్రామంలో పారిశుధ్యం అధ్వానంగా ఉందని చెప్పడంతో ఎంపిటీసీ, సర్పంచ్ వర్గీయుల మధ్య కొంత సమయం మాటల యుద్ధం జరిగింది. దీంతో ఎంపీపీ స్పందించి గ్రా మాల్లో సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలని ఘర్షణలకు దిగితే సమస్యలు పరిష్కారం కావని ఇరు వర్గాలకు సూచించారు. అలాగే లింగాలవస గ్రామంలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో ఎమ్మెల్యే పతివాడ పాల్గొన్నారు. గూడెపువలస, అమలాం రాయవలస గ్రామాల్లో తహసీల్దార్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించారు. రాజాపులోవ సర్పంచ్ కిలాలిఆదమ్మ, ఎంపీటీసీ కిలారి స్వప్న, తదితరులు పాల్గొన్నారు.


మహంతితో గుంపాం గ్రామస్థుల వాగ్వాదం


గర్భిణులకు సీమంతం నిర్వహిస్తున్న దృశ్యం

అలుగోలు (నెల్లిమర్ల) జనవరి 3 : గ్రామాల్లోని మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని ఎంపీపీ సువ్వాడ వనజాక్షి అన్నారు. మండలంలోని సతివాడ, అలుగోలు గ్రామాల్లో బుధవారం జరిగిన జన్మభూమి గ్రామ సభల్లో ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రజల ముంగిటకు అధికారులు వచ్చి వారి సమస్యలను పరిష్కరించడమే ధ్యేయమని తెలిపారు. అనంతరం గర్భిణులకు సీమంతం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు సువ్వాడ రవిశేఖర్, పార్టీ మండల కమిటి అధ్యక్షుడు గేదెల రాజారావు, టీడీపీ నాయకులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. అలాగే మండలంలో టెక్కలి, చంద్రంపేట గ్రామాల్లో మండల ప్రత్యేకాధికారి జీవన్‌బాబు ఆధ్వర్యంలో జన్మభూమి కార్యక్రమం న్విహించారు. సమస్యల పరిష్కారానికి జన్మభూమి సరైన వేదిక అని తెలిపారు. ఈ సందర్భంగా ఆయా గ్రామస్థుల నుంచి వినతులను స్వీకరించారు.

డెంకాడ, జనవరి3: గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని ఎంపీపీ కంది చంద్రశేఖర్, జడ్పీటీసీ పి. అప్పలనారాయణ అన్నారు. మండలంలోని బుధవారం జొన్నాడ, ఆకులపేట, డితాళ్ల వలస, బొడ్డవలస గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నిర్మలాదేవి, తహసీల్దార్ రామకృష్ణ , ఏవో హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

మహిళలకు ఆనంద్ ఫౌండేషన్ అండ


ఆర్థికసాయం అందజేస్తున్న దృశ్యం

సతివాడ (నెల్లిమర్ల),జనవరి 3 : మహిళల అభ్యున్నతికి ఆనంద్ ఫౌండేషన్ నడుంబిగించింది. బలహీన వర్గాల కుటుంబాలకు చెందిన మహిళలకు ఆర్థిక ఆసరా కల్పించేందుకు ఫౌండేషన్ మండలంలోని సతివాడ గ్రామంలో పలువురు మహిళలను ఎంపిక చేసి వారికి గ్రూపులుగా విభవించి ఒక్కో మహిళకు రూ.10 వేల ఆర్థిక సాయాన్ని బుధవారం ఫౌండేషన్ ఛైర్మన్ కడగల ఆనంద్‌కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలి విడతగా 30 మందికి 3 లక్షల రూపాయలను అందజేశామన్నారు. మహిళలు ఆర్థికంగా ఉన్నపుడే కుటుంబ వ్యవస్థ బలంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఆల్తి బలరామ్మూర్తినాయుడు, చందక రమణ, చింతపల్లి రమణ,ఆల్తి నల్లిబాబు, కెల్ల సత్యంనాయుడు, కోరాడ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రొటోకాల్ ఉల్లంఘనపై కలెక్టర్‌కు నివేదిస్తాం

పూసపాటిరేగ, జనవరి 3: మండలంలో గుంపాం గ్రామంలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ యడ్ల ఆదిలక్ష్మికి తెలియజేయకపోవడంపై ఆమె తీవ్రంగా స్పందించారు. స్థానిక అధికారులు తమ పంచాయితీలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నప్పటికీ ప్రొటోకాల్‌ను విస్మరించారని, దీనిపై జిల్లా కలెక్టర్‌కు నివేదిస్తామని ఆమె తెలిపారు. బుధవారం స్థానిక మహంతి జనార్ధన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో మండల వైసీపీ అధ్యక్షుడు పతివాడ అప్పలనాయుడు మాట్లాడుతూ తొత్తడాం లో జరిగిన జ్మభూమి కార్యక్రమానికి అధికారులు స్థానిక సర్పంచ్‌కు తెలియజేయకపోవటం బాధాకరమని అన్నారు. సమావేశంలో వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

నేడు నాలుగు పంచాయతీల్లో జన్మభూమి

భోగాపురం, జనవరి 3: మండలంలో గురువారం చాకివలస, నందిగాం, పోలి పల్లి, దల్లిపేట పంచాయతీల్లో జన్మభూమి నిర్వహిస్తున్నామని ఎంపీడీవో పద్మజ, తహసీల్దార్ శ్రీకాంత్ తెలిపారు. అధికారులు హాజరు కావాలని కోరారు.

ఘనంగా రమణ మహర్షి జయంతి

నెల్లిమర్ల, జనవరి 3 : నగర పంచాయతీ పరిధిలోని తూర్పుమహారాజుపేట (కొండపేట)లో బుధవారం రమణ మహర్షి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. సత్యానంద సేవా సమితి ప్రతినిధి అల్లం కృష్ణవేణి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు.

మహిళా చైతన్యానికి సావిత్రిబాయి పూలే కృషి

ఘనంగా సావిత్రిబాయి జయంతి వేడుకలు


డెంకాడ : మహిళా ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

కొండవెలగాడ (నెల్లిమర్ల), జనవరి 3 : మహిళా చైతన్యానికి సావిత్రిబాయి పూలే ఎంతో కృషి చేశారని ఐఎంఎల్ డిపో ఎక్సైజ్ ఎస్‌ఐ పి. చిన్నంనాయయుడు అన్నారు. బుధవారం కొండవెలగాడలో దళిత కాలనీ ప్రాథమిక పాఠశాలలో సావిత్రిభాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నంనాయుడు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళా చైతన్యానికి స్ఫూర్తి కలిగించి హక్కుల సాధనకు కృషి చేసారని అన్నారు. ఆమె బాటలో మహిళలు నడిచి హక్కుల సాధనకు పోరాడాలని ఆన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం పతివాడ త్రినాధరావు, దళిత ఉద్యోగ సంఘ నాయకులు బి.వి. రమణ, సామాజిక కార్యకర్త మామిడి అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

డెంకాడ, జనవరి3: మండలంలోని రఘుమండ జడ్పీ ఉన్నతపాఠశాలలో బుధవారం విజయనగరం జిల్లాశాఖ ఏపిటీఎఫ్ ఆధ్వర్యంలో భారతదేశం తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిభాయిపూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు డి.ఈశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ స్త్రీల విద్యాభివృద్ధికి విశేష కృషి చేశారన్నారు. అనంతరం మహిళా ఉపాధ్యాయునులను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం ఆర్. ఉమాదేవి, మహిళా ఉపాధ్యాయులు గీతాలక్ష్మి, జయలక్ష్మి, ప్రసాదమ్మ, ఎస్.పార్వతీ, రజనీ, సూర్యకాంతం, నిర్మలా, విద్యార్థులు పాల్గొన్నారు.

భోగాపురం, జనవరి 3: స్థానిక ఆదర్శపాఠశాలలో జాతీయమహిళా దినోత్సవం సందర్భంగా ప్రిన్సిపాల్ సిహెచ్‌సంధ్యను, మహిళా ఉపాధ్యాయులును బుధవారం ఘనంగా సన్మానించారు. ప్రిన్సిపాల్ సిహెచ్‌సంధ్య మాట్లాడుతూ సావిత్రీభాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం జరపడం గర్వకారణమని సంతోషం వ్యక్తం చేశారు.

సినిమాలు

నెల్లిమర్ల	
సాయిసుభద్ర :	ఎంసీఏ
శ్రీనివాస :	2 కంట్రీస్
పూసపాటిరేగ	
శ్రీసాయికృష్ణ :	ఒక్కక్షణం
భోగాపురం	
గోపాలకృష్ణ :	ఎంసీఏ

మహిళలు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి

డెంకాడ.జనవరి3: మహిళలు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగితే విజయాలు సొంతం చేసుకోవచ్చని సోస్ట్రీరియస్ వైస్ ప్రెసిడెంట్ సబితా అన్నారు. మండలంలో లెండి ఇంజినీరింగ్ కళాశాల ఫెమినావింగ్ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన మహిళా సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ సోషల్‌మీడియా దుర్వినియోగం వలన వచ్చే సమస్యలు విద్యార్థులు యుక్తవయస్సు ఆలోచన ధోరణి, సానుకూల మార్పు, క్రమశిక్షణ, వంటి విషయాలపై అవగాహన లోపంతో ఉన్నారని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ సబితను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్‌కు చెందిన కాళీబర్ టెక్నాలజీ వైస్ ప్రెసిడెంట్ ఎన్.అన్నపూర్ణ, వైస్ ప్రిన్సిపాల్ హరిబాబు, సెక్రటరీ కె.శివరామా, ఫెమినావింగ్ కోఆర్డినేటర్ డి.శైలజ, విద్యార్థులు పాల్గొన్నారు.


సబితను సన్మానిస్తున్న కళాశాల యాజమాన్యం



సమాజంలో రోజూ ఎన్నో సమస్యలు కనిపిస్తున్నా వాటిని ఎలా పరిష్కరించాలో తెలియడం లేదా? మీ ప్రాంత సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని అనుకుంటున్నారా? అయితే ఆ సమస్యను ఫొటో తీసి, అది ఏ ప్రాంతానిదో వివరిస్తూ 97016 48345 నెంబర్‌కు వాట్సాప్ ద్వారా పంపించండి. సమస్య తీవ్రతను బట్టి మీ పేరు, ఊరు వివరాలతో 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురిస్తాం.

జన్మభూమి పరిశీలకుడిని కలిసిన ఎంఈవో

శృంగవరపుకోట, జనవరి 3: ఎస్.కోట నియోజకవర్గ జన్మభూమి పరిశీలకుడు, స్కూల్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ డైరెక్టర్ వీఎస్ భార్గవ్‌ను బుధవారం ఎస్.కోటలో ఎంఈవో బి.అప్పారావు మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయన వెంట యూటీఎఫ్ నేతలు జీవీ రమణ, జీవీ సూర్యనారాయణ, సీఆర్‌పీ స్వామినాధన్ ఉన్నారు.


భార్గవ్‌తో ఎంఈవో అప్పారావు





జాకేరులో గర్భిణులకు సీమంతాలు చేస్తున్న దృశ్యం, ముసిరాంలో రుణాలను అందజేస్తున్న లలితకుమారి, సీతారాంపురంలో మాట్లాడుతున్న ఎస్.కోట మండల ప్రత్యేకాధికారి గణపతిరావు

ఉగాదికి అర్హులందరికీ పింఛన్లు

ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి

వేపాడ, జనవరి 3: : ఉగాది నాటికి అర్హులందరికీ పింఛన్ల మంజూరుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రణాళికలు సిద్ధం చేశారని ఎమ్మెల్యే లలితకుమారి తెలిపారు. బుధవారం ఆమె జాకేరు గ్రామంలో సర్పంచ్ బుద్ద చిన్నమ్మలు సారథ్యంలో నిర్వహించిన జన్మభూమిలో పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా జాకేరు గ్రామస్థులు రెండు చెక్‌డ్యామ్స్ మంజూరు చేయాలని కోరారు. వీటిని విశాఖ డెయిరీ నిధులతో నిర్మిస్తానని ఆమె హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీవో పట్నాయక్, ఉప సర్పంచ్ బుద్ద అప్పలనాయుడు పాల్గొన్నారు. తహసీల్దార్ డి.పెంటయ్య ఆధ్వర్యంలో సోంపురం, అరిగిపాలెం గ్రామాల్లో జన్మభూమి నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ దాసరి లక్ష్మి మండల స్థాయి అధికారులు, జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు జగన్నాథంనాయుడు తదితరులు పాల్గొన్నా రు. ఎమ్మెల్యే విద్యార్థులకు ఉపకార వేతనాలు, రుణ మాఫీ పత్రాలు, చంద్రన్నబీమా మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. అనంతరం సామూహిక సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు మురుపిండి గంగరాజు, దుల్ల మంగమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కొత్తవలస : ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చుతున్నారని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి అన్నారు. బుధవారం ఆమె ముసిరాం గ్రామంలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నా పింఛన్లు, రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నారన్నారు. అనంతరం ఎస్సీ లబ్ధిదారుల కు రుణాలనందజేశారు. సావిత్రిబాయి పూలే యంత్రి సందర్భంగా మహిళా ఉపాధ్యాయినిలను సన్మానించారు. విద్యార్థులు వేసిన విచిత్ర వేషధారణలు అలరించాయి. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు కోళ్ల రమణమ్మ, ఇన్‌చార్జి ఎంపీపీ పి.రాజన్న, టీడీపీ మండల అధ్యక్షుడు కోళ్ల వెంకటరమణ, ముసిరాం సర్పంచ్ చింతల రామయ్యమ్మ, మాజీ సర్పంచ్ చింతల అప్పారావు, అధికారులు పాల్గొన్నారు.

శృంగవరపుకోట రూరల్: సీతారాంపురంలో ఏర్పాటు చేసిన సబ్‌సెంటర్ వైద్య, ఆరోగ్య శాఖ నిర్లక్ష్యంతో ఎందుకు కొరగాకుండా పోయిందని, దీనిని కల్యాణమండపంగా మారిస్తే ప్రజలకైనా ఉపయోగపడుతుందని గ్రామస్థులు అధికారులను కోరారు. బుధవారం సీతారాంపురంలో తహసీల్దార్ అరుణకుమారి ఆధ్వర్యంలో జన్మభూమి నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థుడు మిడతాన త్రినాథ్ మాట్లాడుతూ అధికారులు అనుమతి ఇస్తే సబ్‌సెంటర్‌ను కల్యాణమండపంగా వాడుకుంటామన్నారు. ఎంపీపీ మాట్లాడుతూ సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలుచేస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదే అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సన్యాపప్పడు, ఎంపీటీసీ సభ్యురాలు డోకుల రాధ పాల్గొన్నారు. ముషిడిపల్లిలో నిర్వహించిన జన్మభూమిలో సర్పంచ్ ముత్యాల సన్యాసమ్మ, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు. శివరామరాజుపేటలో ఎంపీడీవో మన్మథరావు ఆధ్వర్యంలో నిర్వహించిన బుర్రకథ గ్రామీణులను ఆకట్టుకుంది. కార్యక్రమంలో సర్పంచ్ కాపుగంటి కుమారి, ఎస్.కోట పీఏసీఎస్ అధ్యక్షుడు రామకోటి, నాయకులు కాపుగంటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

లక్కవరపుకోట : ప్రతి మనిషికీ ఆరోగ్యం ఆనందమని జడ్పీటీసీ సభ్యుడు కరెడ్ల ఈశ్వరరావు అన్నారు. బుధవారం కళ్లెంపూడి, గొల్జాం, గంగుబూడి, శ్రీరాంపురం గ్రామాల్లో 5వవిడత జన్మభూమి నిర్వహించారు. ఈ సభల్లో పాల్గొన్న ఈశ్వరరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. ప్రతీ రైతుకు సరైన సమయంలో ఎరువులు, విత్తనాలు, సరఫరా చేశామన్నారు. కార్యక్రమంలో మండలం ప్రత్యేకాధికారి బి.సత్యనారాయణ, తహసీల్దార్ రాములమ్మ, ఎంపీడీవో రమణమ్మ, వివిధ శాఖల అధికారులు, పలు గ్రామాల సర్పంచ్‌లు పాల్గొన్నారు.

కొత్తవలస రూరల్: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి అన్నారు. బుధవారం ఆమె వియ్యంపేటలో ఎంపీడీవో నారాయణరావు అధ్యక్షతన నిర్వహించిన జన్మభూమి-మాఊరు గ్రామ సభలో మాట్లాడారు. ప్రతీ కుటుంబాలనికి సంక్షేమ ఫలాలను అందించేలా చంద్రబాబు అహర్నిశలు కృషిచేస్తున్నారన్నారు. అనంతరం వియ్యంపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న క్రీడా పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించారు. అప్పన్నపాలెం, నిమ్మలపాలెం గ్రామాల్లో తహసీల్ధార్ కోరాడ శ్రీనివాసరావు అధ్యక్షతన జన్మభూమి-మాఊరు సభలు జరిగాయి. కార్యక్రమాల్లో జడ్పీటీసీ సభ్యురాలు కోళ్ల రమణమ్మ, సర్పంచ్‌లు తిక్కాన మహలక్ష్మి, గొంప సత్యవతమ్మ, ఎంఈవో శ్రీదేవి, ఈవో పీఆర్‌డీ నీలం అప్పలనాయుడు, ఏఈ రవి, సీడీపీవో ఉషారాణి, టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు కోళ్ల శ్రీను, జిల్లా తెలుగురైతు అధ్యక్షుడు తిక్కాన చినదేముడు, తెలుగుయువత అధ్యక్షుడు బంగారు రమేష్, కనకల శివ తదితరులు పాల్గొన్నారు. జన్మభూమిలో భాగంగా బుధవారం అప్పన్నపాలెం, నిమ్మలపాలెం, వియ్యంపేట గ్రామాల్లో పీహెచ్‌సీ వైద్యాధికారులు ఎ.గార్గిదేవి, వెంకటేశ్వరరావు రోగులకు వైద్యసేవలందించారు.

7న 5కే రన్

లక్కవరపుకోట, జనవరి 3: జన్మభూమి మా ఊరులో భాగంగా ఈనెల 7న 5కే రన్ నిర్వహిస్తామని ఎంఈవో సీహెచ్ కూర్మారావు తెలిపారు. ఆసక్తి గల యువతీ, యువకులు ఈ 8498864605, 8297102640 నెంబర్లకు సంప్రదించాలని సూచించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ఉంటాయన్నారు. అభ్యర్థులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు.

సావిత్రీబాయికి ఘన నివాళి

కొత్తవలస, జనవరి 3: బలహీన వర్గాలకు విద్యను దగ్గర చేసిన ప్రథమ మహిళా ఉపాధ్యాయిని సావిత్రీబాయి పూలే అని బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి బోను కృష్ణ అన్నారు. బుధవారం సావిత్రీబాయి జయంతి సందర్భంగా కొత్తవలస జంక్షన్‌లో ఆమె చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సావిత్రినన బాయి ఆదర్శనీయురాలని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు బోను అచ్యుతరమణ, దాసు, పవన్‌కుమార్, రాయుడు గణేష్, సీహెచ్ శ్రీను, కడగల చినబాబు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బోను కృష్ణ



సమాజంలో రోజూ ఎన్నో సమస్యలు కనిపిస్తున్నా వాటిని ఎలా పరిష్కరించాలో తెలియడం లేదా? మీ ప్రాంత సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని అనుకుంటున్నారా? అయితే ఆ సమస్యను ఫొటో తీసి, అది ఏ ప్రాంతానిదో వివరిస్తూ 8328026470 నెంబర్‌కు వాట్సాప్ ద్వారా పంపించండి. సమస్య తీవ్రతను బట్టి మీ పేరు, ఊరు వివరాలతో 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురిస్తాం.

ఉత్సాహంగా గ్రామీణ ఆటల పోటీలు

శృంగవరపుకోట రూరల్, జనవరి 3 : ధర్మవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఐదో విడత జన్మభూమి కార్యక్రమంలో భాగంగా వివిధ క్రీడా పోటీలను బుధవారం నిర్వహించారు. పాఠశాల పీఈటీ పొట్నూరు శ్రీరాములు ఆధ్వర్యంలో చెస్, తొక్కుడు బిళ్ల వంటి గ్రామీణ ఆటలను విద్యార్థుతో ఆడించారు. గెలుపొందిన విద్యార్థులను సర్పంచ్ గొర్లె దేముడు, మండల విద్యాశాఖాధికారి అప్పారావు, హెచ్ఎం లక్ష్మి అభినందించారు. ఈ పోటీలు సందర్భంగా పాఠశాలలో క్రీడాసందడి నెలకొనడంతో పాటు తొక్కుడుబిళ్ల ఆటను గ్రామీణులు ఆసక్తిగా తిలకించారు.


ధర్మవరం పాఠశాలలో చెస్ ఆడుతున్న విద్యార్థులు

సంక్షిప్తం

ప్రభుత్వ పథకాలను వినియోగించుకోండి

కొత్తవలస, జనవరి 3: ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలని జన్మభూమి కో ఆర్డినేటర్ కోరాడ రమణ అన్నారు. బుధవారం ఆయన అర్దానపాలెంలో ప్రజారోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. మరుగుదొడ్లు నిర్మించుకుని ప్రభుత్వ ప్రోత్సాహకం పొందాలని సూచించారు.

విద్యార్థులకు శిక్షణ

కొత్తవలస, జనవరి 3: నరపాం లోని కోస్టల్ పాలిటెక్నిక్ కళాశాలలో ఐదో తేదీ వరకు ఆటోకాడ్, కటాయ్‌పై పాలిటెక్నిక్ మెకానికల్ విద్యార్థులకు ఏపీఎస్ఎస్‌డీసీ ఆధ్వర్యంలో శిక్షణ ఇస్తున్నామని ప్రిన్సిపాల్ వీఆర్‌కే నరసింహరాజు తెలిపారు. ఈ శిక్షణ సాంకేతిక రంగంలో ఉన్నతంగా రాణించడానికి విద్యార్థులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని చెప్పారు. శిక్షణకు రిసోర్స్‌పర్సన్లుగా ఏపీఎస్ఎస్‌డీసీ తరఫున కృష్ణ, తపన్‌కుమార్, ప్రియదర్శి, సుధీర్, సత్యపవన్ వ్యవహరిస్తున్నారు.

రైతుబజారు ధరలు

కూరగాయలు	కిలో (రూ)
టమోటా (దేశవాళీ)	11-00
వంకాయలు(తెల్లవి)	26-00
వంకాయలు(నల్లవి)	22-00
రవి వంకాయలు	30-00
బెండకాయలు	37-00
బీరకాయలు	42-00
కాకరకాయలు	26-00
దొండకాయలు	26-00
క్యాబేజీ	20-00
పొడుగుచిక్కుడు	26-00
బరబటీ	30-00
ఫ్రెంచ్‌బీన్స్	35-00
క్యారెట్	36/40-00
బీట్‌రూట్	32-00
ఉల్లిపాయలు	39-00
బంగాళదుంపలు	8-00
పచ్చిమిర్చి	30/38-00
అల్లం	35-00
వెల్లుల్లి	38-00
క్యాప్సికమ్	40-00
కీర దోశ	23-00
క్యాబేజీ పువ్వు	20-00
బీన్స్ పిక్కలు	64-00
ఆగాకర	65-00
పందిరి చిక్కుడు	28-00

సినిమాలు

శృంగవరపుకోట

శ్రీశ్రీనివాస------------------2 కంట్రీస్
శ్రీవెంకటేశ్వర------------------ఎంసీఏ

కొత్తవలస

శ్రీజయ--------------------ఒక్క క్షణం
శ్రీరాజా--------------------ఎంసీఏ
శ్రీలక్ష్మీనరసింహా----------------హలో

జామి

లక్ష్మీనరసింహా------------------జవాన్

విద్యార్థులకు పోటీలు

సాలూరు రూరల్ జనవరి 3: బాగువలస జడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం హెచ్ఎం ఈదిబిల్లి వెంకటనాయుడు ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆటలు, వ్యాసరచన పోటీలను నిర్వహించారు. జన్మభూమి కార్యక్రమం సందర్భంగా వారికి ఈ పోటీలను నిర్వహించారు. పోటీల్లో పలువురు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారికి జన్మభూమి ప్రాధాన్యతను ప్రధానోపాధ్యాయుడు వెంకటనాయుడు వివరించారు. కార్యక్రమంలో చిన్న, రాజమణి, ।నివాస్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక లోటున్నా సంక్షేమ ఫలాలు

- టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి భంజ్‌దేవ్
- గ్రామ సభలో పింఛన్లు, రేషన్ కార్డులు పంపిణీ







మాట్లాడుతున్న ఎంపీడీవో శ్రీనివాసరావు, మాట్లాడుతున్న స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మనోరమ, లబ్ధిదారులకు రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్న భంజ్‌దేవ్, చైర్‌పర్సన్

సాలూరు: రాష్ట్రంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులతో ఉన్నా ప్రజలకు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆర్‌పి భంజ్‌దేవ్ అన్నారు. బుధవారం పట్టణంలోని 4,5,6 వార్డులలో జన్మభూమి మా ఊరు కార్యక్రమాలను నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గొర్లె విజయకుమారి మాట్లాడుతూ టీడీపీ పాలనలో పట్టణాభివృద్ధి ఎంతో జరిగిందన్నారు. ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ వర్తింపజేసేందుకు కృషి చేస్తున్నామని మున్సిపల్ కమిషనర్ ఎంఎం నాయుడు అ న్నారు .అనంతరం చంద్రన్న కానుకలు, రేషన్‌కార్డులు పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో మున్సిపల్ అధికారులు డీఈ సుధాకర్, ఏఈ జాన్సన్, కౌన్సిలర్లు జర్జాపు వెంకటలక్ష్మి, మురళి, జన్మభూమి కమిటీ సభ్యులు గొర్లె మాధవరావు, నిమ్మాది చిట్టి పాల్గొన్నారు.

జన్మభూమిని వినియోగించుకోండి

మక్కువ, జనవరి 3: జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని ప్రజలు వినియోగించుకోవాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె.మనోరమ అన్నారు. బుధవారం మండలంలో వెంకటభైరిపురం గ్రామంలో సర్పంచ్ దాకేటి పరమహంస ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామ సభలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామస్థుల నుంచివినతులను స్వీకరించారు. గర్భిణులకు సీమంతాలు, స్టాల్స్, వైద్యశిబిరాన్ని పరిశీలించారు. అనంతరం ఉత్తమ పంచాయతీగా ఎంపికైనందుకు సర్పంచ్ దాకేటి పరమహంసను సత్కరించారు. ఎంపీడీవో జి.రామారావు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ కె.వి. రామారావు తెలిపారు. చప్పబుచ్చంపేటలో సర్పంచ్ చప్ప సూర్యనారాయణ ఆధ్వర్యంలో గ్రామసభ జరిగింది. మాజీ సర్పంచ్ తిరుపతిరావు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

పాచిపెంట, జనవరి 3: ఏజెన్సీ రహదారుల అభివృద్ధి చేయాలని గిరిజనులు కోరారు. విశ్వనాథపురం, మిర్తివలస గ్రా మాల్లో జన్మభూమి గ్రామ సభలు నిర్వహించారు. పూడి నుం చి మిదియాకంచూరు వరకు రోడ్డుకు నిధులు మంజూరు చేయాలని సర్పంచ్ సోముల లచ్చయ్య పలు గ్రామాల గిరిజనులు కోరారు. ఇళ్ల స్థలాలకు పట్టాలు మంజూరు చేయాలని విశ్వనాథపురానికి చెందిన 17 మంది లబ్ధిదారులు కోరారు. ఇంకుడుగుంతల బిల్లులు చెల్లించాలని ఫిర్యాదు చేశారు. ఈ గ్రామ సభలకు జన్మభూమి కమిటీని ఆహ్వానించలేదంటూ మిర్తివలసకు చెందిన పోలినాయుడు అధికారులను నిలదీశారు. సాలూరు ఏఎంసీ చైర్మన్ పిన్నింటి ఈశ్వరరావు, జన్మభూమి మండల కమిటీ సభ్యులు ముఖి సూర్యనారాయణ పాల్గొన్నినరు. రెగ్యులర్ కార్యదర్శిని నియమించాలని మిర్తివలస వాసులు కోరారు. గర్భిణులకు సామూహిక సీమంతాలను నిర్వహించారు. పౌష్టికాహార స్టాల్స్ ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి పీఎన్‌వీ లక్ష్మీనారాయణ, ఎంపీడీవో శ్రీనివాసరావు, మండల తహసీల్దార్ రవి, ఐటీడీఏ ఏపీడీ సావిత్రి, సీడీపీవో ఉమాభారతి, మండలస్థాయి అధికారులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.మండలంలోని మిర్తివలస గ్రామంలో బుధవారం నిర్వహించిన జన్మభూమిలో భాగంగా కబడ్డీ పోటీలు నిర్వహించారు. కొత్తవలస హైస్కూల్‌కు చెందిన మూడు టీంలకు గాను 21 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.



ఆగ్రహం వ్యక్తంచేస్తున్న మహిళలు

వేలిముద్రలు పడక అవస్థలు

వేలిముద్రలు పడక రేషన్, పింఛన్ సకాలంలో అందక ఇబ్బంది పడుతుఉన్నామంటూ వృద్ధులు, వికలాంగులు సాలూరు జన్మభూమి కార్యక్రమంలో గోడు వినిపించారు. అధికారులు ప్రతినెలా ఇదే విధంగా తిప్పుతున్నారని వృద్ధులు ఆవేదన వ్యక్తం చేశారు. రెండు, మూడు నెలలకోసారి పింఛన్ వస్తోందని మరికొంత మంది ఆవేదన వ్యక్తంచేశారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని భంజ్‌దేవ్ వృద్ధులకు సర్దిచెప్పారు.

పథకాలను దుర్వినియోగం చేయొద్దు

సాలూరు రూరల్ జనవరి 3: ప్రభుత్వ పథకాలను దుర్వినియోగం చేయొద్దని నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి ఆర్పీభంజ్‌దేవ్ పిలుపునిచ్చారు. బుధవారం జీగిరాంలో సర్పంచ్ బలగ రాజేశ్వరి అధ్యక్షతన జరిగిన గ్రామ సభలో ఆయన మాట్లాడారు. ఎస్సీఎస్టీలు పథకాలను తక్షణ ప్ర యోజనం కోసం ఇతరులకు కేటాయించవద్దన్నారు. ఐసీడీఎస్ సీడీపీవో కామాక్షి, సూపర్‌వైజర్ పార్వతి ఆధ్వర్యంలో సామూహిక సీమంతాలు నిర్వహించారు. తహసీల్దార్ పేడాడ జనార్దనరావు, చోడవరపు గోవిందరావు, రవివర్మ, ఆముదాల పరమేశు, ఆముజూరు శ్రీనివాసరావు, లక్ష్మణరావు, పాల్గొన్నారు. నెలిపర్తి, అన్నంరాజువలస, మరిపిల్లిల్లో జన్మభూమి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ ఈశ్వరమ్మ, ప్రత్యేకాధికారి ఎం. లక్ష్మునాయుడు, ఎంపీడీవో శివరామప్ప తదితరులు పాల్గొన్నారు.



మరిపిల్లిలో అన్నప్రాసన చేస్తున్న ఎంపీపీ ఈశ్వరమ్మ

జీగిరాంలో నిలదీత

జీగిరాంలో సభలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్, కిందకు తీగెలు కిందికి వేలాడుతున్న సమస్యలను వైసీపీ నేత పరమేశు ప్రస్తావించారు. రేషన్‌కార్డుల పంపిణీపై మహిళలు అడిగారు. ఆన్‌లైన్‌లో 45 కార్డులు చూపి కేవలం తొమ్మిది మందికే రేషన్ కార్డులు మంజూరుపై పలువురు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆర్పీభంజ్‌దేవ్ సర్దిచెప్పడంతో వారంతా శాంతించారు. రేషన్‌కార్డులు తదితర సమస్యలను ఈ నెల 5న బొబ్బిలి వస్తున్న సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లనున్నట్టు హామీనిచ్చారు.

ఏవోబీలో ముందే సంక్రాంతి!

సంప్రదాయ రీతిలో గిరిజనుల పూజలు



పశువులను అలంకరిస్తున్న దృశ్యం, పెద్దలు నైవేద్యం పెడుతున్న దృశ్యం

సాలూరు రూరల్: సంక్రాంతి పండుగను ఏవోబీలో ఉన్న పలు గిరిజన గ్రామాల్లో ముందుగానే జరుపుకున్నారు. బుధవారం గిరిజన సంప్రదాయం ప్రకారం వేకువనే ముహూర్తం చూసుకుని వేడుకను నిర్వహించారు. గొట్టిపాడు, రణసింగి,గంద్రగొయ్యి, సలపరబంద, సుల్లరిగాలిభద్రు, సింహాగెడ్డ తదితర గిరిశిఖర గ్రామాల్లో సంక్రాంతి పండుగ సందర్భంగా గతించిన పెద్దలకు పూజించడం రివాజు. వేకువ రెండు గంటలకు చిక్కుడు పిక్క,అడ్డపిక్కలతో గ్రామ పొలిమేరలో దేవతలకు పూజలు చేశారు. అనంతరం కోళ్లను మొక్కుబడులుగా చెల్లించారు. వివిధ వంటలను వండి పెద్దలకు దేవుని మూల మడపాలను ఉంచి పూజించారు. అనంతరం తమ పశువులకు పప్పు అన్నంను తినిపించారు.

పున్నమి తరువాత చేస్తాం

పుష్యమాస పున్నమి మరుసటి రోజు సంక్రాంతి చేయడం తమకు తరతరాలు నుంచి వస్తున్నది. ఆ ప్రకారమే సంక్రాంతిని జరుపుకున్నాం. పెద్దలను పూజించడమే పరమార్థం.

- డిప్పల చిన్నయ్య, గొట్టిపాడు

గ్రంథాలయం పరిశీలన

మక్కువ, జనవరి 3: స్థానిక శాఖా గ్రంథాలయాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వి.సూర్యనారాయణమూర్తి బుధవారం అకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా రికార్డులు తనిఖీ చేశారు. పాఠకుల హాజరు పట్టిని నిశితంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రంథాలయాల్లో సౌకర్యాలు మెరుపరిచి పాఠకులకు అసౌకర్యాలు లేకుండా చూడాలని సిబ్బందికి ఆదేశించారు. కార్యక్రమంలో లైబ్రేరియన్ లక్ష్మణరావు, అటెండర్ దామోదర్, పాల్గొన్నారు.

ఘనంగా మావుడి జన్మదిన వేడుకలు

మక్కువ, జనవరి 3: స్థానిక వైసీపీ నాయకులు మావుడి ప్రసాదరావు 54వ జన్మదిన వేడుకలను అభిమానులు బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నక్కలవీధిలో సుమారు 800 మందికి అన్నదానం నిర్వహించారు. సహపంక్తిలో ప్రసాదరావు పాల్గొన్నారు.

విద్యార్థులకు సామాజిక బాధ్యత నేర్పాలి

సాలూరు రూరల్ జనవరి 3: విద్యార్థులకు సామాజిక బాధ్యతను ఉపాధ్యాయులు నేర్పించాలని శివరాంపురం ఉపసర్పంచ్ కరిబుగత భాస్కరరావు కోరారు. బుధవారం ఓడీఎఫ్‌లో ప్రథమ బహుమతి సాధించిన ఏడో తరగతి విద్యార్థిని కిలపర్తి హేమలతకు సైకిల్‌ను సర్పంచ్ గండిపల్లి మరియదాస్ అందజేశారు. ఉపాధ్యాయులు ప్రసాద్, రామునాయుడు పీఏసీఎస్ అధ్యక్షుడు వసంతల ఈశ్వరరావు పాల్గొన్నారు.



విద్యార్థికి సైకిల్ అందిస్తున్న సర్పంచ్

సంక్షిప్తం

బాధితులకు సాయం



సాలూరు జనవరి 3: పట్టణంలోని దండిగాం రోడ్డులో జరిగిన అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలను స్థానిక వడ్డివీధి స్పార్థాన్ యువజన సంఘ సభ్యులు బుధవారం సాయమందించారు. ఇళ్లు, సామగి కాలిపోయి కట్టుబట్టలతో మిగిలిన సింహాద్రి గోవిందమ్మ, లక్కోజు లక్ష్మీకాంతంలకు రేషన్ సరుకులు, వంటపాత్రలు, ఆర్థిక సాయాన్ని అందించారు. ఇళ్ల నిర్మాణంలో సిమెంట్ రేకులు కొనుగోలు చేసి ఇస్తామని యువత ఆ కుటుంబాలకు హామీ ఇచ్చారు. మానవహక్కుల సంఘం సౌత్‌ఇండియా కోఆర్డినేటర్ కిలారి రవికుమార్, నాగరాజు, బాలాజీ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిభాయి పూలే జయంతి



సాలూరు రూరల్ జనవరి 3: దేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి పూలే జయంత్యువం బుధవారం శివరాంపురం ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. హెచ్ఎం గండి విజయకుమార్, ఏపీటీఎఫ్‌నేత మహమ్మద్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూలే గొప్పతనాన్ని వివరించారు. ఆమె స్ఫూర్తితో ప్రతి టీచర్ పని చేయాలన్నారు. మహిళా ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు.

పెట్టుబడి ధ్రువపత్రాల పంపిణీ



పాచిపెంట, జనవరి 3: ఎ విశ్వనాథపురం గ్రామంలో బుధవారం వడ్డీ లేని రుణాలు పెట్టుబడి నిధి ధ్రువపత్రాలను సాలూరు ఏఎంసీ చైర్మన్ పిన్నింటి ఈశ్వరరావు, ఐటీడీఏ ఏపీడీ ఎ.సావిత్రి అందజేశారు. గ్రామానికి రూ. 28.56 లక్షలు వడ్డీలేని రుణాలు, వడ్డీ రాయితీ పెట్టుబడి నిధిగా అందించినట్లు వెలుగు ఏపీఎం ఈదుబిల్లి జయకుమార్ తెలిపారు. 31 మందికి చంద్రన్న బీమా అందించారు. జన్మభూమి కమిటీ సభ్యులు మంచాల పారమ్మ, అధికారులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

వైభవంగా సీతారాముల కల్యాణం

విజయనగరం రూరల్, జనవరి 3:రామనారాయణం ఆలయ ప్రాంగణంలో బుధవారం సీతారాముల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. పది గంటలకు ఆలయ ప్రధాన అర్చకులు నాగవర్దన్ కుమార్, చాణక్య, అనిల్‌లు సీతారాముల ఉత్సవ విగ్రహాలకు కల్యాణం చేశారు. ఎన్‌సీఎస్ ట్రస్ట్ సభ్యులు నాగరత్నమ్మ, నారాయణం సీతారామయ్య, ఆలయ పరిపాలనాధికారి ఉమామహేశ్వరరావు, భక్తులు పాల్గొన్నారు.


తాళి చూపిస్తున్న అర్చకుడు

దశల వారీగా సమస్యల పరిష్కారం

- అభివృద్ధికి ప్రజల సహకారం అవసరం
- మున్సిపల్ చైర్మన్ రామకృష్ణ
- వార్డుల్లో చంద్రన్న కానుకల పంపిణీ



మంగళవీధి వార్డు సభలో మాట్లాడుతున్న చైర్మన్ రామకృష్ణ, రెండో వార్డులో కానుకలు పంపిణీ చేస్తున్న కౌన్సిలర్

విజయనగరం టౌన్, జనవరి 3:మున్సిపాలిటీలో సమస్యలను దశలవారీగా పరిష్కరించనున్నామని మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ అన్నారు. మున్సిపాలిటీలోని 3,4,12,13,23,24,33,34 వార్డుల్లో బుధవారం జన్మభూమి-మా ఊరు వార్డు సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళవీధిలోని వార్డు సభలో చైర్మన్ పాల్గొని మాట్లాడారు. పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతున్నదన్నారు. ఆరోగ్యం, ఆనందమే లక్ష్యంగా పలు కార్యక్రమాలు రూపొందించి, అమలు చేస్తున్నదని చెప్పారు. మార్చి 31 నాటికి అభివృద్ధి పనులు పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. అందరికీ ఇళ్లు పథకం కింద పట్టణంలో 3వేలు ఇళ్ల నిర్మాణం కానున్నాయని తెలిపారు. నిరుపేదలకు జీ ప్లస్ త్రీ కింద సారిపల్లి, సోనియానగర్‌లో ఇళ్లు కేటాయించామన్నారు. నదుల అనుసంధానం ద్వారా విజయనగరం మున్సిపాలిటీకి ప్రతిరోజూ 10 మిల్లీలీటర్ ఫర్ డే నీరు రానుందని చెప్పారు. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.24కోట్లు మంజూరు చేసిందని తెలిపారు. కార్యక్రమంలో టౌన్ ప్లానింగు అధికారి హరిదాసు, వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

చంద్రన్న కానుకల పంపిణీ

పట్టణంలోని రెండో వార్డులోని రేషన్ డిపోలో కార్డుదారులకు కౌన్సిలర్ పార్వతి చంద్రన్న సంక్రాంతి కానుకలు అందజేశారు. కార్యక్రమంలో రేషన్ డిపో డీలరు నాగేశ్వరరావు, టీడీపీ నాయకులు జి.శంకర్, కె.శ్రీనివాసరావు, తాతయ్యలు, స్థానికులు పాల్గొన్నారు.

సంక్షిప్తం


శిబిరంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్

జొన్నగుడ్డిలో ఎన్ఎస్ఎస్ సేవా శిబిరం

విజయనగరం టౌన్, జనవరి3: జొన్నగుడ్డి ఎరుకులపేటలో మహారాజా కళాశాల ఎన్ఎస్ఎస్ సేవా శిబిరం బుధవారం ప్రారంభమైంది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.నాగమణి మాట్లాడుతూ వారం రోజుల పాటు ఈ శిబిరం ఉంటుందన్నారు. ప్రభుత్వ పథకాలు, స్వచ్ఛభారత్, వయోజన విద్య, ఆరోగ్యం తదితర అంశాలపై ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ప్రజలకు అవగాహన కల్పిస్తారని చెప్పారు. తొలి రోజు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టరు పి.శాంతిప్రియ, ఉదయకుమారి, వార్డు కౌన్సిలరు కంతా మీనాకుమారి, అంగన్‌వాడీ కార్యకర్తలు వి.రాజేశ్వరి, వై.బుజ్జి పాల్గొన్నారు.


పూలమాల వేస్తున్న ప్రతినిధులు

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

విజయనగరం టౌన్, జనవరి 3: జిల్లా అభివృద్ధి వేదిక ఆధ్వర్యంలో అంబేద్కర్ భవనంలో సావిత్రిభాయి పూలే జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. తొలుత పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రోద్యమ సమయంలో సాయిత్రిబాయి పూలే పాఠశాలను ఏర్పాటు చేసి మహిళలకు బోధించారన్నారు. కార్యక్రమంలో వేదిక ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనాలు నడిపితే జైలుశిక్ష

విజయనగరం క్రైం, జనవరి3: మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడితే జైలుశిక్ష తప్పదని డీఎస్పీ ఎల్.రాజేశ్వరరావు హెచ్చరించారు. సోమ, మంగళవారాల్లో చేపట్టిన డ్రంకెన్‌డ్రైవ్ తనిఖీలో 29మంది వాహనచోదకులను బుధవారం ఎక్సైజ్‌కోర్టులో ప్రవేశపెట్టగా న్యాయమూర్తి ఇద్దరు వాహన చోదకులకు నెలరోజులు జైలుశిక్ష, 27మందికి రూ.2వేలు చొప్పున అపరాధ రుసుం విధించారని డీఎస్పీ చెప్పారు. ప్రమాదాలు నియంత్రించేందుకు తనిఖీలు చేపడుతున్నామన్నారు.

కుళాయి కనెక్షన్ల పనులు ప్రారంభం


సిబ్బందితో మాట్లాడుతున్న కౌన్సిలర్

విజయనగరం టౌన్, జనవరి 3:అమృత్ పథకం కింద మున్సిపాలిటీకి 15వేలు రూ.200 కుళాయి కనెక్షన్లు మంజూరయ్యాయి. గత ఏడాది డిసెంబరు31 నాటికి 1987 కనెక్షన్లకు దరఖాస్తులు రాగా వాటిని మున్సిపల్ అధికారులు ఆన్‌లైన్ చేశారు. ఈ కనెక్షన్లకు సంబంధించి పలు వార్డుల్లో తొలిదశ పనులు బుధవారం ప్రారంభమయ్యాయి. విజయనగరం, విశాఖపట్టణంలోని పలు ప్రాంతాల్లో వాటర్‌వర్క్స్ శాఖ నుంచి సిబ్బందిని ఇక్కడకు రప్పించి పనులు ప్రారంభించారు. జన్మభూమి కార్యక్రమం ప్రారంభం రోజున 20 వరకు కనెక్షన్ల తవ్వకాలు చేపట్టారు. సంక్రాంతి పండుగ వరకూ 500 వరకూ కనెక్షన్లు, అనంతరం మరో 1500 మందికి ఇచ్చేందుకు మున్సిపల్ అధికారులు నిర్ణయించారు. రెండో వార్డు పరిధిలోని బంగారమ్మపేట, హనుమాన్‌నగర్ తదితర ప్రాంతాల్లో బుధవారం కుళాయి కనెక్షన్ల పనులను కౌన్సిలరు పార్వతీ పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అమృత్ పథకం కింద మున్సిపాలిటీలో నిరుపేదలకు ఈ కనెక్షన్లు ఇస్తున్నదని చెప్పారు.

'అధికారులపై అనుచిత వ్యాఖ్యలు తగదు'

కలెక్టరేట్:జిల్లా పరిషత్ సమావేశంలో జిల్లా అధికారులపై అధికార పార్టీ నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైనది కాదని రాష్ట్ర రెవెన్యూ సంఘం సహాధ్యక్షుడు, పేడాడ జనార్ధనరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అధికార పార్టీ చెందిన నాయకులు ముఖ్యమంత్రి చంద్రబాబు మీద గౌవరం ఉంటే అధికారులుతో మంచిగా పని చేసుకోవాలి తప్పా స్థాయి దిగజారి మాట్లాడటం తగదన్నారు. జిల్లా అధికారులకు సంఘం సంఘీభావం తెలుపుతుందని తెలిపారు.

ఉపాధి కల్పనలో ప్రభుత్వం విఫలం

విజయనగరం రూరల్:నిరుద్యోగులకు ఉపాధి కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని నేషనల్ స్టూడెంట్ యూనియన్ ఆఫ్ ఇండియా కాంగ్రెస్ విద్యార్థి విభాగం జాతీయ కార్యవర్గ సభ్యురాలు బూస అనులేఖ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సభ్యత్వ నమోదు, రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించింది కాంగ్రెస్ పార్టీయేనని తెలిపారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం తధ్యమన్నారు. ఎన్నికల ముందు చంద్రబాబు ఎన్నో హామీలు ఇచ్చి అధికారం వచ్చిన తర్వాత విస్మరించారని చెప్పారు. రాహుల్‌గాంధీ పార్టీ పగ్గాలు చేపట్టిన తర్వాత యువత ఉత్సాహంతో పనిచేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు బుంగ భాను మూర్తి, తదితరులు పాల్గొన్నారు.


సభ్యత్వ నమోదు ఫారాలు అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకోండి

- వైసీపీ జిల్లా నాయకుడు విజయ్‌కుమార్
- పేదలకు దుస్తులు, నిత్యావసరాల పంపిణీ


వృద్ధురాలికి దుస్తులు పంపిణీ చేస్తున్న వైసీపీ నాయకుడు పిళ్లా, తదితరులు

దాసన్నపేట, జనవరి3: సామాజిక సేవ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ పాల్పంచుకోవాలని వైసీపీ జిల్లా నాయకుడు పిళ్లా విజయ్ కుమార్ అన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి ఐక్య వేదిక వ్యవస్థాపకుడు మద్దిల సోంబాబు ఆధ్వర్యంలో గురజాడ గ్రంథాలయం సమీపంలో ఉన్న గుడిసెల్లో నివసిస్తున్న పేదలకు బుధవారం దుస్తులు, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ పేదలు ఆనందంగా పండగ నిర్వహించాలన్న ఉద్దేశంతో దుస్తులు, నిత్యావసర దుస్తులు పంపిణీ చేశామని చెప్పారు. ప్రతి ఒక్కరూ తన సంపాదనలో కొంతభాగం పేదలకు పంచాలన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రొంగలి పోతన్న, ప్రతినిధులు రౌతు మోహన్ మురళి, ఎస్.చంద్రప్రసాద్, పి.చందు, పి.సాయికుమార్, లోకేష్, కిశోర్, నందిని, యామిని, తదితరులు పాల్గొన్నారు.

మందకృష్ణ మాదిగను తక్షణం విడుదల చేయండి

- మాదిగ ఉద్యోగుల సమాఖ్య జిల్లా అధ్యక్షుడు ఇజ్రాయిల్

విజయనగరం(ఆంధ్రజ్యోతి), జనవరి 3: ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం చేస్తున్న మందకృష్ణ మాదిగని తక్షణమే విడుదల చేయాలని మాదిగ ఉద్యోగుల సమాఖ్య జిల్లా అధ్యక్షుడు పెంకి ఇజ్రాయిల్, కార్యదర్శి ఎ. రమేష్‌లు డిమాండ్ చేశారు. బుధవారం కంటోన్మెంట్‌లోని సమాఖ్య కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ శాంతియుతంగా ఉద్యమం చేస్తున్న మందకృష్ణను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అరెస్టు చేయడం అన్యాయమన్నారు. వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని చెప్పి అరెస్టుకు పాల్పడడం దారుణమన్నారు. ప్రభుత్వం మొండి వైఖరిని విడనాడాలని అన్నారు. ఎస్సీ వర్గీకరణపై ఎప్పటి నుంచో మందకృష్ణ పోరాడుతూ కేంద్రం దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. తెలంగాణా ప్రభుత్వం ఇప్పటికైనా మందకృష్ణ మాదిగను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. లేని పక్షంలో తెలంగాణా, ఆంధ్రప్రదేశ్‌లో గల మాదిగలు తీవ్రంగా ప్రతిఘటించి, మాదిగల సత్తాను చూపుతామని హెచ్చరించారు.


మాట్లాడుతున్న సమాఖ్య నాయకులు

ఎంఆర్ షాపింగ్ మాల్‌ను సందర్శించిన మంత్రి

విజయనగరం టౌన్, జనవరి 3: పట్టణంలోని ఉల్లివీధిలోని ఎంఆర్ షాపింగ్ మాల్‌ని రాష్ట్ర మంత్రి సుజయ్ కృష్ణా రంగారావు మంగళవారం రాత్రి సందర్శించారు. ఆయనకు మున్సిపల్ చైర్మన్ రామకృష్ణ, ఇండస్ట్రీయల్ ఎస్టేట్ చైర్మన్ రామలింగస్వామి యాదవ్ స్వాగతం పలికారు. అనంతరం షాపు అధినేత రామలింగ స్వామితో మాట్లాడారు. కార్యక్రమంలో ముచ్చి రమణ, మన్యాల కృష్ణ పాల్గొన్నారు.


కేక్ కట్ చేస్తున్న మంత్రి సుజయ్

మార్గదర్శకురాలు... సావిత్రిబాయి పూలే

» గుంటూరు సుజాత విద్యా సంస్థల డైరెక్టర్ బి.ఎ.రావు
» ఘనంగా పూలే జయంతి వేడుకలు

దాసన్నపేట,జనవరి3: భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే మార్గదర్శకురాలని గుంటూరు సుజాత విద్యాసంస్థల డైరెక్టర్ బి.ఎ. రావు అన్నారు. బుధవారం కొత్తాగ్రహారంలోని గుంటూరు సుజాత విద్యాసంస్థలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులలర్పించారు. ఈసందర్భంగా బి.ఎ.రావు మాట్లాడుతూ స్వాతంత్రోద్యమ సమయంలో మహిళలు చదువుకోవాలని కోరుతూ పూలే పాఠశాలను ఏర్పాటు చేసి విద్యాబోధన చేశారన్నారు. పోలీసు శిక్షణా కళాశాల ఇన్‌స్పెక్టర్ మంగవేణి మాట్లాడుతూ బాల్య వివాహాలు అరికట్టడంతో పాటు వితంతు పునఃవివాహాలను ఆమె ప్రోత్సహించారన్నారు. సత్యశోధక సమాజ్ పేరిట సంస్థను ఏర్పాటు చేసి సేవలు అందించారని తెలిపారు. ఆమె జీవిత చరిత్రను ప్రతి ఒక్కరూ చదవాలని కోరారు. సంస్కృత అధ్యాపకురాలు గన్నవరపు వెంకటపద్మలత, బి.ఎ.రావు, మంగవేణిలు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలేకు నివాళి

భారతమొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయిపూలేను నేటి ఉపాధ్యాయులు స్ఫూర్తిగా తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘ జిల్లా అధ్యక్షుడు ముద్దాడ మధు అన్నారు. బుధవార సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను కలెక్టరేట్ సమీపంలో జ్యోతిరావుపూలే విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముద్దాడ మధు మాట్లాడుతూ సావిత్రిబాయిపూలే జయంతి రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వ పరంగా నిర్వహించాలన్నారు. వారి జీవిత చరిత్రలను పాఠ్యాంశాలుగా పొందు పర్చాలని కోరారు. ఆమె ఉపాధ్యాయులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈసందర్భంగా వివిధ మండ లాలకు చెందిన ఉపాధ్యాయినులను ఘనంగా సత్కరించారు. బొండపల్లి మండలం బోడసింగిపేటకు చెందిన టి.లీలా కుమారి, పి.లక్ష్మి కుమారి, విజయనగరం మండలానికి చెందిన ఉప్పాడ రేణుకాదేవి, పారపర్తి వరలక్ష్మి, పూసపాటిరేగ మండలానికి చెందిన కందిగొప్ప జ్యోతిలను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు ఎం.నాగభూషణం, గొట్టాపు చిన్నం నాయుడు, పొట్నూరు భాస్కరరావు, గొలగాన రమేష్, బి.వి.కె.ప్రసాద్, మజ్జి అప్పా రావు, చోడి ఆదినారాయణ, కోట్ల మూర్తి, రామేశ్వరపు రామారావు, ప్రొఫెసర్ రామకృష్ణ పీతలక కోదండరాం, సీహెచ్ ప్రసాద్, నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.



పూలే చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న దృశ్యం, ఉపాధ్యాయినులను సన్మానిస్తున్న సంఘ ప్రతినిధులు

సంక్షిప్తం


సామగ్రి పంపిణీ చేస్తున్న సర్పంచ్

చిన్నారులకు ప్లేట్ల పంపిణీ

బొద్దాం(వేపాడ), జనవరి3: బొద్దాం గ్రామంలోని 4 అంగన్‌వాడీ కేంద్రాల్లోని 40 మంది చిన్నారులకు గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉద్యోగి జేబీ అప్పారావు బుధవారం 40కంచాలు, గ్లాసులు, కూరకప్పులు అందజేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కేంద్ర కార్యకర్తలు పాల్గొన్నారు. సోంపురం సర్పంచ్ మురుపిండి గంగరాజు గ్రామంలోని మూడు అంగన్‌వాడీ కేంద్రాలకు కేంద్రానికి వంట సామాన్లు అంద జేశారు. సర్పంచ్ మాట్లాడుతూ కేంద్రాలను ప్రోత్సహిసేందుకు అందరూ ముందుకురావాలని కోరారు.

నేడు దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ

కొత్తవలస రూరల్, జనవరి 3: మంగళపాలెంలోని శ్రీగురుదేవా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గురువారం దివ్యాంగులకు కృత్రిమ అవయవాలను పంపిణీ చేయనున్నట్లు ట్రస్టు చైర్మన్ రాపర్తి జగదీష్‌బాబు బుధవారం ఓప్రకటనలో తెలిపారు. వీటిని శాంతా బయోటెక్ సీఈవో కె.ఎల్. వరప్రసాద్‌రెడ్డి అందజేస్తారని చెప్పారు.

చేనేతకు ప్రోత్సాహమివ్వండి

» ఎమ్మెల్యే మీసాల గీత

విజయనగరం టౌన్, జనవరి 3: తమిళనాడు ప్రభుత్వ రంగ సంస్థ కో-ఆప్టెక్స్ ఆధ్వర్యంలో సంక్రాంతి స్పెషల్ ఎక్స్‌పో పేరిట స్థానిక టీటీడీ కల్యాణ మండపంలో నిర్వహించిన ఎగ్జిబిషన్‌ను ఎమ్మెల్యే మీసాల గీత బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, చేనేత వస్త్రాలను ధరిస్తే ఆరోగ్యం బాగుంటుందన్నారు. అన్ని కాలాల్లోనూ చేనేత వస్త్రాలను ధరించేందుకు అనువుగా వుంటుందన్నారు. పలు ప్రాంతాల్లో చేనేత కార్మికుల ఉత్పత్తులను ఈ ఎగ్జిబిషన్‌లో ఉంచారన్నారు. ఈ ఎగ్జిబిషన్‌లో నాణ్యమైన వస్త్రాలతో పాటు, డిస్కౌంట్ రేట్లతో వస్త్రాలను కో-ఆప్టెక్స్ నిర్వాహకులు అమ్మకాలు చేపడుతున్నారని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం కో-ఆప్టెక్స్ ప్రతినిధి బి.రమణి, ప్రాంతీయ అధికారి అరుణ్, బ్రాంచ్ మేనేజరు కె.శ్రీనివాసరావు, విశ్రాంత మేనేజరు ఎస్ జోగినాయుడు, వార్డు కౌన్సిలరు చెన్నా రూపావాణి తదితరులు పాల్గొన్నారు.


షోరూంను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గీత, తదితరులు

సమాచారం

గ్యాస్ ఏజెన్సీ ఫోన్ నంబర్లు

సాయి ఏజెన్సీ	: 08922-234523
ఎన్‌సీఎస్‌ఏజెన్సీ	: 08922- 224177, 233578
ఎన్‌వీఆర్ ఏజెన్సీ	: 08922-225810
శ్రీనివాసా ఏజెన్సీ	: 08922-224301, 285288

ఆర్టీసీ

విచారణ కేంద్రం	08922 225333
ఫిర్యాదుల విభాగం	7382923726
అడ్వాన్స్ బుకింగ్	08922 234911

ఎమర్జన్సీ సర్వీసెస్

పోలీస్	100
ఫైర్	101
ఆపద సమయాల్లో	108
బాలల సంరక్షణ కోసం	1098
కేంద్రాసుపత్రి అంబులెన్స్	08922 272124
ఘోషాసుపత్రి అంబులెన్స్	8008553401



సమాజంలో రోజూ ఎన్నో సమస్యలు కనిపిస్తున్నా వాటిని ఎలా పరిష్కరించాలో తెలియడం లేదా? మీ ప్రాంత సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని అనుకుంటున్నారా? అయితే ఆ సమస్యను ఫొటో తీసి, అది ఏ ప్రాంతానిదో వివరిస్తూ 9985495666 నెంబర్ కు వాట్సాప్ ద్వారా పంపించండి. సమస్య తీవ్రతను బట్టి మీ పేరు, ఊరు వివరాలతో 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురిస్తాం.

● నీటి వృథా అరికట్టండి

పట్టణంలోని మయూరి కూడలిలో రోడ్డుపై గల మంచినీటి పైపులైన్ లీకవుడంతో నీరు వృథా అవుతోంది. పైపులైను మురుగుకాలువలో ఉండడంతో నీరు కలుషితమవుతోంది. అధికారులు స్పందించి పైపులైను సరిచేయాలి.

- సాయికృష్ణ, మయూరి కూడలి



యాదవులు అన్ని రంగాల్లోనూ ముందుండాలి

» మున్సిపల్ చైర్మన్ రామకృష్ణ » యాదవ సంఘ క్యాలెండర్ ఆవిష్కరణ

విజయనగరం టౌన్, జనవరి 3: జిల్లా యాదవ సంఘం, యాదవ సమాజం సంయుక్తంగా రూపొందించిన యాదవ సంఘ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం మంగళవారం రాత్రి స్థానిక కొత్తపేట, యాదవవీధి రాధాకృష్ణ యాదవ కల్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ రామకృష్ణ పాల్గొని మాట్లాడారు. ప్రతి ఏటా సంఘ క్యాలెండర్‌ను తీసుకురావడం హర్షణీయమన్నారు. ఈసందర్భంగా క్యాలెండర్ నిర్వాహకులను అభినందించారు. యాదవులంతా ఐకమత్యంగా ఉండాలన్నారు. విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో రాణించడం ద్వారా యాదవులు ఈ సమాజంలో ముందుకు దూసుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు మన్యాల కృష్ణ, ముచ్చి రామలింగస్వామి, పల్లా అప్పలస్వామి, సీర వెంకట చిన్నారావు, కొయ్యాన సన్యాసిరావు, ముద్దాడ మధు, బమ్మిడి అప్పలస్వామి, గార సత్యనారాయణ, సంఘ నాయకులు పాల్గొన్నారు.


క్యాలండర్ ఆవిష్కరిస్తున్న చైర్మన్, తదితరులు

ఆరోగ్యకరమైన సమాజమే ధ్యేయం

గొల్జాం(లక్కవరపుకోట), జనవరి3 : ఆరోగ్యకరమైన సమాజమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని నియోజకవర్గ నోడల్ ఆఫీసర్ (జన్మభూమి) వీఎస్ భార్గవ్ అన్నారు. బుధవారం ఆయన గొల్జాంలో నిర్వహించని జన్మభూమిలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టిందన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంతో ఆరోగ్యకరమైన గ్రామంగా తయారు చేయవచ్చన్నారు. పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులకు స్కాలర్ షిప్‌లను పంపిణీ చేశారు. స్కూల్‌లో డిజిటల్ తరగతులు గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాములమ్మ, ఎంఈవో కూర్మారావు పాల్గొన్నారు.

సినిమా గైడ్

విజయనగరం

ఆదిత్య	: ఎంసీఏ
శ్రీకృష్ణ	: జుమాంజో
న్యూపూర్ణ	: హలో
హిమగిరి	: ఒక్క క్షణం
సప్తగిరి	: 2 కంట్రీస్
లీలామహల్	: ఎంసీఏ
ఎన్‌సీఎస్	: ప్రాజెక్టు జడ్

ఎన్‌సీఎస్ ఐనాక్స్

స్ర్కీన్-1, స్ర్కీన్-2, స్ర్కీన్-3
2 కంట్రీస్, ఒక్క క్షణం, హలో, ఎంసీఏ, టైగర్ జిందాహై (హిందీ)

చందా కొరకు సంప్రదించవలిసిన ఫోన్ నెంబర్లు
9985411533(విజయనగరం), 7780613944(ఎస్.కోట)
ఆంధ్రజ్యోతి
ప్రకటనలు కొరకు సంప్రదించవలిసిన ఫోన్ నెంబర్లు
99854 11522
99854 79944
9985406982
83328 22845